اهدنا الصراط المستقيم

# శాంతిబాట

సంతోషమయ జీవనానికి మార్గదర్శి

సంపుటి 1 సంచిక 7 ఫిబ్రవరి 2010 రూ. 15/-



ప్రపంచపు తొలి సైంటిస్ట్ ఎవరు?

దావత్ యొక్క ముఖ్యోద్దేశ్యం

అద్భుత మిశ్రమం : తల్లి పాలు

ధార్మిక చదువు - ఉపాధి

ఖుర్'ఆన్ పదాల అర్థాలు ఉర్దూలో కూడా

ప్రపంచానికి పొంచి ఉన్న ప్రమాదం ?

అల్లాహ్ యొక్క లక్షణాలను తెలిపే పేర్లు ఖుర్'ఆన్‌లో 99 ఉన్నాయి

ఏమీలేని శూన్యం నుండి దేనినైనా సృష్టించినపుడు, ఆయన అల్-బదీ
తన సృష్టి నుండే మరొకదానిని సృష్టించినపుడు, ఆయన అల్-ఖాలిఖ్

بَدِيعُ السَّمٰوٰتِ وَ الْاَرْضِ

"ఆయనే శూన్యం నుండి భూమ్యాకాశాలను సృష్టించాడు"
"He created the heavens and the Earth from nothing"
(Qur'an 6:101)

సృష్టికర్త



**అల్-బదీ**
**The Originator**
**The Innovative Creator**

**అల్-ఖాలిఖ్**
**The Creator**

అల్లాహ్

هُوَ الَّذِی خَلَقَكُمْ مِّنْ تُرَابٍ ثُمَّ مِنْ نُّطْفَةٍ ثُمَّ مِنْ عَلَقَةٍ
ثُمَّ یُخْرِجُكُمْ طِفْلًا ثُمَّ لِتَبْلُغُوْٓا اَشُدَّكُمْ ثُمَّ لِتَكُوْنُوْا
شُیُوْخًا وَمِنْكُمْ مَّنْ یُّتَوَفّٰی مِنْ قَبْلُ وَلِتَبْلُغُوْٓا اَجَلًا مُّسَمًّی
وَّلَعَلَّكُمْ تَعْقِلُوْنَ

ఆయనే. మిమ్మల్ని మట్టితో సృష్టించాడు. తరువాత వీర్య బిందువుతో. ఆ తరువాత పిండం (రక్తపుముద్ద)తో. ఆ తరువాత మిమ్మల్ని శిశువు రూపంలో బయటకి తీస్తాడు. ఆ తరువాత మిమ్మల్ని యుక్త వయస్సులో బలం గలవారిగా చేస్తాడు. చివరకు మిమ్మల్ని ముసలివారిగా మార్చుతాడు. మీలో కొందరు దీనికి ముందే చనిపోతారు. మరియు మీరంతా మీ నియమిత కాలం వరకే నివసిస్తారు. బహుశా మీరు అర్థం చేసుకుంటారని (40:67)

It is He who created you from dust, then from a sperm-drop, then from a clinging clot; then He brings you out as a child; then [He develops you] that you reach your [time of] maturity, then [further] that you become elders. And among you is he who is taken in death before [that], so that you reach a specified term; and perhaps you will use reason. [Quran 40:67]

చెప్పు : " ఆయనే అల్లాహ్! ఒక్కడు. అల్లాహ్ ఎవరి అక్కరా లేనివాడు. ఆయనకు సంతానం లేదు మరియు ఆయన ఎవరి సంతానమూ కాడు. మరియు ఆయనతో పోల్చదగినది ఏదీ లేదు. (ఖుర్'ఆన్ 112:1-4)

సఫర్ - రబీ ఉల్ అవ్వల్ హి. 1431

# శాంతిబాట

మాసపత్రిక రూ. 15/-

సంపుటి 1 సంచిక 7 ఫిబ్రవరి 2010

2-8-31, కోటబజార్, సామర్లకోట 533 440

Phone:9347046090 Email:velugubaata@gmail.com

**1** **అరబీ భాషలో సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం:** ఖుర్'ఆన్ గ్రంథ అధ్యయనానికి ప్రోత్సాహం - 'బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్' ఆయత్‌కు వివరణ ...

**4** **ప్రపంచ శాంతిదూత 'ముహమ్మద్(స)' వారి బోధనలు, ఆచరణలు :** సమాజంలోని సమస్యలకు పరిష్కార మార్గం - ఈ నెల ప్రత్యేకం శాంతిని కోరేవారి వస్త్రధారణ మరియు అలంకరణ. బురఖా / హిజాబ్‌పై అపోహలు

**12** **ఖుర్'ఆన్ మరియు సైన్స్** : తొలి సైంటిస్ట్ - అబూ అలీ అల్-హసన్ ఇబ్నె అల్-హైతమ్

**14** **డార్విన్ సిద్ధాంతం – శాస్త్రీయ వాస్తవం కాదు :** అద్భుత మిశ్రమం - తల్లి పాలు

**16** **జ్ఞానం – అజ్ఞానం :** జ్ఞానులమనుకొనే వారి అజ్ఞానాన్ని బయటపెట్టడం. ఖుర్'ఆన్ వాక్యాల వక్రీకరణను ఖండించి, వివరించే ప్రయత్నం - క్రాంతికార్ విషపువ్రాతలపై చర్చ - మస్జిద్ మినార్లకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపిన స్విట్జర్లాండ్ రాజకీయ నాయకుడు ఇస్లాం స్వీకరణ ...

**19** **ధర్మసందేశ ప్రచారం** : ప్రస్తుతం సమాజంలో అనుసరిస్తున్న కొత్త పోకడల గురించి .... ఖుర్'ఆన్ మరియు సున్నత్ వెలుగులో సందేశాన్ని అందించే విధానాల పరిచయం ...

**23** **ఇంటర్‌నెట్‌లో ఇస్లాం కబుర్లు** : ఖుర్'ఆన్‌లో వచ్చిన ఒక ప్రత్యేక సంఖ్య గురించి ...

**27** **టెర్రరిజం :** టెర్రరిజానికి ఏ మతం పేరును అతికించకుండా, 'ఇస్లాం'నే అతికించి ముస్లిములనే టార్గెట్‌గా ఎందుకు పెట్టుకున్నారు? కనులు మూసుకున్న మీడియా యొక్క కనులు తెరిపించే ప్రయత్నం. అమెరికాపై ఇంతవరకూ జరిగిన దాడులపై విశ్లేషణ - C.I.A.మరియు హెడ్లీకి మధ్యనున్న సంబంధంపై ఫోకస్ - ప్రపంచానికి పొంచిఉన్న పెనుముప్పు అమెరికా - పరిశోధనాత్మక వ్యాసం

**33** **ఖుర్'ఆన్‌ను అర్థం చేసుకుంటూ చదువుదాం :** నెలకు 24 అరబీ పదాల చొప్పున 30 నెలలలో ఖుర్'ఆన్‌లోని 80 శాతం పదాలను నేర్పించాలని..

**34** **ముస్లిం యువత – ఆలోచించండి! :** చదువు - జీవనోపాధి

ఎడిటర్:

**ఎమ్‌డి. అతహరుల్లా**

**ఎడ్వయిజరీ బోర్డ్:**

డా॥ సలీమ్ పాషా

డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు

ఎమ్‌డి. అఫ్ఫాన్ ఉమ్రీ

**సహాయకులు:**

**వెలుగుబాట**

ఎడ్యుకేషనల్ సొసైటీ

మరియు

**ట్రూవిజన్**

ఎడ్యుకేషనల్ సొసైటీ

సభ్యులు

**Printed by**
Md. Athaharullah

**Published by**
Md. Athaharullah

**Owned by**
Velugubaata Educational Society
(R.No. 569/2008), Samalkot-533440

and

**Printed at**
'*Akash Industries*',G-14, Industrial Estate, Samalkot - 533440

and

**Published at**
2-8-31, Kota Bazar,
Samalkot - 533440,

**Editor:** Md. Athaharullah

Phone : 9347046090,
Email: velugubaata@gmail.com
RNI Regd. No. APTEL/2009/29650

ఈ పత్రికలో ప్రచురించిన వ్యాసాల గురించిగాని, లేదా ఇతర వివరాలకుగాని సంప్రదించండి

**డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు,** *M.Sc.,Ph.D.*
**Cell : 9491103017**

**సంవత్సర చందా:**

**రూ. 180/-**

*For online payments, Please contact Dr. N. Srinivasa Rao (Cell: 9491103017)*

M.O. చేయవలసిన చిరునామా:

**వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ**
2-8-31, కోట బజార్,
సామర్లకోట-533440

మీ పూర్తి ఎడ్రస్‌ను, ఫోన్ నెంబర్లతో సహా **M.O.** ఫారమ్‌పై వ్రాయండి.
లేదా
క్రింది నెంబర్‌కు మీ వివరాలను **SMS** చేయండి.
**Cell : 9491103017**

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ (అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో)

# భావప్రకటనా స్వేచ్ఛ

భావ ప్రకటనా స్వేచ్ఛ మాత్రమే కాకుండా, ధర్మ సంబంధమైన విషయాలలో ఏదైనా తప్పు దొర్లితే వెంటనే నిలదీసే స్వేచ్ఛ ఇస్లాంలో ఉంది. సామాన్య ముస్లిమ్ స్త్రీ కూడా ప్రత్యక్షంగా దేశ పాలకుడినే నిలదీయగలిగారు. అంతటి మహోన్నతమైన ధర్మం - ఇస్లాం.

ఇస్లాంలో బలవంతం లేదు.

ఇక్కడ భావప్రకటనా స్వేచ్ఛ అంటే, తనకు ఏది తోస్తే దానినే విచక్షణ లేకుండా బహిరంగంగా చెప్పడం కాదు. అలాగే ఎవరో చెప్పిన అధర్మపు మాటలను నమ్మేసి దానిపై తన భావాన్ని ప్రకటించడం కూడా సరి కాదు. తాను చెప్పే విషయాన్ని ప్రామాణికమైన వాటి ద్వారా అధ్యయనం చేసి, ఆ తరువాత దానిని విశ్లేషించి చెప్పుకునే స్వేచ్ఛ మాత్రమే ఉంది. అది బహిరంగంగా చెప్పేటప్పుడు, దాని యొక్క ప్రభావం సమాజంపై ఉంటుందని తెలిసినప్పుడు, చాలా శ్రద్ధ తీసుకోవలసి ఉంది. సమాజంలో అందరితో కలిసి జీవనం సాగించే వారందరూ బాధ్యతగల పౌరులుగా ప్రవర్తించాలి. ***EVERY RIGHT COMES WITH A RESPONSIBILITY.***

ఒకవేళ అలా ప్రకటించిన ఆ విషయం సరియైనది కాకపోతే, ఆ విషయంపై జ్ఞానం కలవారు వెంటనే స్పందించి, ప్రమాణాలతో సహా వివరణ ఇవ్వవలసి ఉంటుంది. అందుకనే బాధ్యతగల పౌరులు, అలాంటి విషయాలను ముందుగానే, సంబంధిత జ్ఞానులతో చర్చించి, వారు చెప్పిన విషయాలను కూడా అందివ్వడం ఒకప్పుడు జరిగేది. స్వేచ్ఛ ఉంది కదా అని ఆ స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తే, ఆ చర్యవలన సమాజానికి నష్టం కలుగుతుంది. ఆ నష్టం ఏ స్థాయిలో జరుగుతుందో ఒకొక్కసారి మన ఊహకే అందదు. ఎవడైనా దురుద్దేశ్యంతో ఓ కుటుంబం మీదనున్న పగతో ఆ ఇంటికి మాత్రమే నిప్పుపెట్టాలని నిప్పు రగిలిస్తే, ఆ మంటకు గాలి తోడైతే ఆ ఇంటితో పాటు ఆ ఇంటికి సమీపంలో నున్న ఇళ్లు కూడా తగలబడతాయి. పాల్పడిన చర్యకు తగిన ఫలితమే ఉంటుందని అన్ని సమయాల్లోనూ చెప్పలేం. ఒకొక్కసారి చిన్న తప్పిదానికి ఘోరనష్టాన్ని చవిచూడవలసి వస్తుంది.

ఎన్నో భిన్న సంస్కృతులతో కూడిన మన సమాజంలో ఇటువంటి తప్పిదాలు జరగడానికి అవకాశం లేకుండా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి.

క్రిందటి సంచికలో ఇస్లాంపై క్రాంతికార్ కక్కిన విద్వేషం గురించి కొన్ని విషయాలను చర్చించడం జరిగింది. వయస్సులో పెద్దవాడైనా సరే, అధ్యయనం చేసి వ్రాయాలనే కనీస జ్ఞానం లేకుండా విద్వేషంతో ఓ పుస్తకాన్ని ఆయన ప్రచురించారు. దానిని చదివి, ఆవేదనకు గురియైన ఓ సోదరి మాకు ఆ పుస్తకాన్ని ఇవ్వడం జరిగింది. ఆ పుస్తకం చదివిన వారెవరికైనా అతను చెడు సంకల్పంతోనే పుస్తకం వ్రాశాడని సులభంగా తెలుస్తుంది. అయితే క్రిందటి సంచిక, టెక్నికల్ ప్రోబ్లమ్స్ వలన ప్రెస్‌లో ఎక్కువ రోజులు ఉండిపోవడంతో, సంచిక విడుదల కాకముందే, ఈ క్రాంతికార్ వ్రాసిన మరో పుస్తకంపై ఖమ్మంలోని ముస్లిమ్ సోదరులు పోలీసువారికి శాంతియుతంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ న్యూస్ ఐటమ్‌ని TV5 స్క్రోలింగ్స్‌లో, ది హిందూ అనే ఇంగ్లీష్ న్యూస్ పేపర్‌లో, కొద్ది ఆలస్యంగా 'వార్త' పేపర్‌లో ప్రచురించారు. **ఇస్లామీయ పద్ధతిలో శాంతియుతంగా**, తమ నిరసనను తెలియజేస్తూ, **పోలీసు డిపార్ట్‌మెంట్‌వారికి ఫిర్యాదు** చేసిన ఖమ్మం ముస్లిమ్ సోదరులను శాంతిబాట టీమ్ హృదయపూర్వకంగా అభినందిస్తుంది.

ముస్లిమ్ స్త్రీలు ధరించే బురఖాపై తస్లీమా నస్రీన్ వ్రాసిన ఓ ఆర్టికల్‌ను కన్నడంలోకి అనువదించి, అక్కడి పత్రికలో ప్రచురించడం, ఆ సందర్భంగా ఘర్షణ జరగడం, 144 సెక్షన్ పెట్టడం జరిగింది. ఇది చాలా విచారకరమైన విషయం. శాంతియుతంగా మన ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేసుకునే అవకాశం మనదేశంలో ఉంది. సంఘ విద్రోహ శక్తులు అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటాయి. మనం శాంతియుతంగా చేస్తున్నా సరే, విద్రోహ శక్తులు చేసే విధ్వంసానికి మనల్ని బాధ్యులుగా చేస్తారు. అందుకని ఇలాంటి నిరసనలు తెలియజేసేటప్పుడు మనం చాలా అప్రమత్తంగా ఉండాలి. ర్యాలీలు కాకుండా ప్రతీ జమియత్ నుండి ఒకరిద్దరు, సంబంధిత పోలీసు అధికారికి ఫిర్యాదు చేస్తే బావుంటుందని మా అభిప్రాయం.

తస్లీమా నస్రీన్ గురించి పత్రికలవారికి తెలియదా? పత్రికలు సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికా? పత్రికలు సమాజానికి మేలు చేయాలిగాని, హాని చేయకూడదు. తస్లీమా నస్రీన్ అటువంటి ఆర్టికల్‌ని తాను వ్రాయలేదని, ఆ తరువాతి రోజే ప్రకటించడం జరిగింది. ఇదే నిజమైతే ఎడిటర్ చెడు సంకల్పంతోనే ఆ ఆర్టికల్‌ని ప్రచురించారని తెలుస్తుంది.

కొద్దిమంది వ్యక్తులపై నున్న ద్వేషంతో, వారిపైనే కాకుండా మొత్తం ఇస్లామ్‌పైనే ద్వేషాన్ని కక్కే తస్లీమా నస్రీన్‌కి ఈ దేశంలో ఆశ్రయమివ్వడం జరిగింది. కాని అటువంటి ద్వేష భావాలు లేకుండా, ఎమ్.ఎఫ్. హుస్సేన్ వేసిన బొమ్మలకు గానూ, అతను ఈ దేశాన్ని వదిలి మరో దేశాన్ని ఆశ్రయించవలసి వచ్చింది. నగ్నత్వాన్ని ఇస్లాం ఖండిస్తుంది. అందువలనే ఇస్లామ్‌ను ఆచరించే స్త్రీ తన శరీరాన్ని కప్పుకోవడమే కాకుండా, తన శరీర ఆకారాన్ని తెలియని విధంగా దుస్తులు ధరిస్తుంది. ఎటువంటి జీవుల చిత్రాలనైనా గీయడాన్ని ఇస్లాం ఖండిస్తుంది. అటువంటిది స్త్రీ యొక్క నగ్నచిత్రాన్ని గీయడాన్ని ఇస్లాంను అనుసరించే ఏ ముస్లిమ్ కూడా చేయలేడు. అందువల్లనే ముస్లిమ్ చిత్రకారులు కాలిగ్రఫీని అభివృద్ధి చేసి, తమ టాలెంట్‌ను అందులో చూపిస్తారు.

జాతి మరియు మత వివక్షను చూపించే పాశ్చాత్య మీడియాను గుడ్డిగా అనుసరించకుండా, మనదేశ క్షేమం కోసం మంచి భావాలతో కూడిన విషయాలను ప్రచురిస్తే బావుంటుందని మీడియావారికి శాంతిబాట టీమ్ సవినయంగా తెలియజేసుకుంటుంది. వెహికిల్ నడపడానికి గవర్నమెంట్ మనకు లైసెన్స్ ఇచ్చింది కదా అని, నడిపే స్వేచ్ఛ ఉంది కదా అని ఎటువంటి నియంత్రణ లేకుండా విచ్చలవిడిగా నడిపితే, అది మనకు మాత్రమే ప్రమాదం కాకుండా, నియంత్రణతో నడిపే ఇతరులకు కూడా ప్రమాదం కలుగజేస్తుంది. స్వేచ్ఛ అంటే ఏమిటో ముందుగా తెలుసుకుని మసలాలి.

ప్రామాణిక ఆధారం లేకుండా ఏ వ్యక్తిపైనైనా విమర్శ చేస్తే, అతను కోర్టుకెళ్లి పరువు నష్టం దావా వేస్తాడు. మరి భావప్రకటనా స్వేచ్ఛతో ఇస్లామ్‌పై తప్పుడు వ్రాతలు వ్రాసేవారిపై, ఇస్లామ్‌ని ప్రాణంగా భావిస్తూ శాంతియుతంగా పరువుగా బ్రతికేవారు కోర్టుకి వెళ్లే సమయం ఆసన్నమైంది.

**ఆలోచించాలి! బాధ్యతతో వ్యవహరించాలి! ముహమ్మద్(స) ఆచరించి చూపిన శాంతియుత మార్గంలో మన సమస్యలను పరిష్కరించుకుందాం!**

**- శాంతిబాట టీమ్**



# అరబీ భాషలో సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

7

## ఖుర్'ఆన్ తఫ్సీర్

*(గత సంచిక తరువాయి)*

విశ్వసించినవారికి ఈ విధంగా ఇహలోకంలో అల్లాహ్ తన కరుణను చూపిస్తారు. అయితే ఇహలోకంలో విశ్వాసి అనుభవించిన కరుణ కంటే, అతి గొప్ప కరుణను తన శాశ్వత నివాసమైన పరలోకంలో పొందడం జరుగుతుంది. ముహమ్మద్(స)వారి బోధనలను బట్టి అల్లాహుతాలా తన కరుణను 100 భాగాలుగా చేసి, అందులోని ఒక భాగాన్నే ఈ లోకంపై అవతరింప జేశారు. కాబట్టి ఈ లోకంలోని మొత్తం తల్లులు అందరూ తమ బిడ్డలపై చూపే కరుణతో సహా, మనం ఈ లోకంలో గమనించే కరుణ అంతాకూడా అల్లాహ్ కరుణలోని కేవలం ఆ ఒక్క భాగానికి చెందినది మాత్రమే!

**ఇక మిగిలిన 99 భాగాల కరుణను అల్లాహుతాలా ఎవరికోసం ఉంచారు?**

ఈ మిగిలిన 99 భాగాల కరుణను అల్లాహుతాలా ప్రత్యేకంగా పరలోకంలో శాశ్వత నివాసముండే విశ్వాసుల కొరకు అట్టిపెట్టారు.

కాబట్టి అల్లాహుతాలా మొత్తం సృష్టిపై వెదజల్లిన కరుణ, ఆయన చూపే మొత్తం కరుణలోని ఓ చిన్న భాగం మాత్రమే. అంటే కేవలం ఒక్క శాతం కరుణను మొత్తం సృష్టి (సకల జీవరాశులు, ప్రకృతి, ఈ విశ్వంలో ఉండే ప్రతీదాని) కొరకు అయితే, అత్యధిక భాగమైన 99 శాతం కరుణను పరలోకంలో విశ్వాసుల కొరకు అల్లాహ్ ఉంచారు. దీనినిబట్టి పరలోకంలో విశ్వాసులపై కురిసే అల్లాహ్ కరుణ గురించి ఊహించలేము. అది **మన ఊహకందని విషయం.**

ఈ కరుణ గురించి ఆలోచిస్తుంటేనే, సత్కార్యాలు చేసే విశ్వాసులకు పరలోక జీవితం ఎంత అద్భుతంగానూ, ఆహ్లాదకరంగానూ ఉంటుందో! అంత గొప్ప బహుమతిని వారు పొందగలుగుతారంటే, **అల్లాహ్ వారిని ఎంతగా ప్రేమించి ఉండాలి!**

ఈమాన్ (విశ్వాసం) యొక్క నిజమైన విలువ మరియు ఈ విశ్వాసుల సంఘంలో ఓ సభ్యుని నిజమైన విలువ ఎటువంటిదో పై విషయం స్పష్టం చేసింది.

**"ఓ అల్లాహ్! నీ ప్రేమను పొంది, నీ యొక్క 99 శాతం కరుణను పొందే అదృష్టవంతులలో మమ్మల్ని కూడా చేర్చు"** *(ఆమీన్)*

చూశారా! **"బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్"** ఆయత్‌లో ఎంత అర్థం ఉందో!

ఈ 'బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్'ను పలికే ప్రతీసారి, అల్లాహుతాలా మొత్తం సృష్టిపై ఇహలోకంలో చూపించే 1 శాతం కరుణను, పరలోకంలో విశ్వాసులపై చూపించే 99 శాతం కరుణను మనకు జ్ఞాపకం చేస్తూనే ఉంటాయి.

ఆ విధంగా ఈ ఆయత్‌ను పలికిన ప్రతీసారి అల్లాహ్‌ను విశ్వసించిన విశ్వాసుల హృదయాలు పరవశించి పోతాయి. ఆనందంతో వారి హృదయాలు నిండిపోతాయి. ఆ సందర్భంలో విశ్వాసుల సంతోషాన్ని వర్ణించ సాధ్యం కాదు.

ఈ ఆయత్‌లోని **'అర్రహ్మాన్'**, **'అర్రహీమ్'** పదాలను 'అనంత కరుణామయుడు', 'అపార కృపాశీలుడు' అని లేదా 'అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత'' అని లేదా ''అనంత కరుణా మయుడు, పరమ కృపాశీలుడు'' అని, ఇంగ్లీష్‌లో 'The most merciful, the most beneficent' మొదలైన విధంగా అనువదించారు. అనువాదకులు ఎన్ని రకాలుగా అనువదించినా, ఆ ఆయత్‌లోని రెండు పదాలు కరుణ గురించే చెబుతున్నాయి. వాటి మూలం మాత్రం ఒక్కటే.

అల్లాహ్ కరుణను తెలిపే ఈ రెండు పదాలలో (అర్రహ్మాన్, అర్రహీమ్ లో) ఉన్న ఓ స్పష్టమైన తేడాను ఓ సగటు ముస్లిమ్ సాధారణంగా గమనించ లేకపోవచ్చు.

ఈ రెండు పదాలు కరుణ గురించే తెలిపినా, అర్రహ్మాన్ చూపే కరుణ - సృష్టిలోని సకల జీవరాశులకు, అర్రహీమ్ - చూపే కరుణ కేవలం విశ్వాసుల కొరకేనని సగటు ముస్లిమ్‌కి ఇప్పుడు స్పష్టమయింది అని భావిస్తున్నాము.

ఈ విధంగా విశ్వాసులకు పరలోక శుభవార్తను - **"బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్"** పలికిన ప్రతీసారి గుర్తు చేస్తూ ఉంటుంది.

**గ్యారంటీ?!**

కేవలం ముస్లిమ్ కుటుంబంలో పుట్టడం వలన, ముస్లిమ్ పేరును కలిగి ఉండడం వలన, స్వర్గం గ్యారంటీ అని అనుకోకూడదు. కేవలం

విశ్వసించినంత మాత్రాన సరిపోదు. విశ్వసించినదాని ప్రకారంగా ఆచరణ లేకపోయినా, తిన్నగా స్వర్గానికి వెళ్ళగలిగే గ్యారంటీ ఉందని పొరబడవద్దు.

ఓ గోడమీద **'లా ఇలాహ ఇల్లల్లాహ్, ముహమ్మదుర్ రసూలుల్లాహ్'** అని వ్రాస్తే, ఆ దారిన పోయేవారు ఆ వాక్యాన్ని కేవలం చదివినంత మాత్రానగాని లేదా కేవలం వారి నోటితో పలికినంత మాత్రాన, అది విశ్వాసం అవుతుందా?

**'లేడు ఆరాధ్యుడు అల్లాహ్ తప్ప'** అని పలికారు సరే, అయితే ఆ 'అల్లాహ్' ఎవరు? ఆయన లక్షణాలేమిటి? ఆ 'అల్లాహ్' గురించి తెలుసుకోవడానికి ఇంకా ఏ ఏ విషయాలున్నాయి? మొదలైనవి తెలుసుకోవాలి కదా! 'అల్లాహ్' గురించి ఎలా తెలుసుకోవాలి?

ఆ ఇబ్బంది మనకు కలగకుండా అల్లాహుతాలా ఖుర్‌ఆన్ గ్రంథాన్ని మనకందించారు. ఈ గ్రంథాన్ని అర్థం చేసుకుంటే 'అల్లాహ్' అంటే ఏమిటో తెలుస్తుంది. అల్లాహ్ గురించి తెలుసుకోకుండా అల్లాహ్‌పై విశ్వాసం ఉంది అని చెప్పడం ఎంతవరకూ సమంజసం?

ఇక కలిమాలో రెండవ భాగమైన **'ముహమ్మదుర్ రసూలుల్లాహ్'** అని విశ్వసించడం అంటే, ముహమ్మద్(స)వారు అల్లాహ్ యొక్క సందేశహరులని, ఆయన(స) ఇచ్చే ప్రతీ సందేశమూ, ఆయన స్వంతం కాకుండా, అల్లాహ్ యొక్క సందేశమేనని విశ్వసించాలి.

ఈ విధంగా విశ్వసించకపోతే అది విశ్వాసం అవుతుందా? **అది కేవలం నోటితో పలికే ఓ వచనమే అవుతుంది**. ఆలోచించండి!

కాబట్టి అల్లాహ్ యొక్క కరుణను పొందగలిగే గ్యారంటీ నిజమైన విశ్వాసులకే ఉంది. ఆ కరుణను పొందగలిగే అవకాశాన్ని క్రింది ఆయత్ సూచిస్తుంది.

**"మరియు మీరు కరుణింపబడటానికి అల్లాహ్‌కు మరియు సందేశహరునికి విధేయులై ఉండండి"** (ఖుర్‌ఆన్ 3:132)

అంటే అల్లాహ్ యొక్క ఆదేశాలను మన శక్తిమేరకు ఆచరిస్తే, అల్లాహ్ యొక్క కరుణను పొందే గ్యారంటీ లభించవచ్చు.

ఆయనకు అవిధేయత చూపుతూ, ఆయన కరుణను పొందగలమనే నమ్మకాన్ని ఎలా కలిగి ఉండగలం? ఆయన మనకోసం ఖుర్‌ఆన్ గ్రంథం ద్వారా ఆదేశాలను పంపితే, తెలుసుకోకుండా లేక వాటిని తెలుసుకుని ఉల్లంఘించి ఆయన కరుణను పొందగలమని అనుకోగలమా?

మనం గుర్తు పెట్టుకోవలసింది ఏమిటంటే, అల్లాహ్ మనం జీవించడానికి ఓ చట్టాన్ని పంపారని, దానిని ముస్లిములుగా మనం విశ్వసించాలని. తిరస్కరించడానికో లేక నిర్లక్ష్యం చేయడానికో ఈ చట్టాన్ని అల్లాహ్ పంపలేదు. ఒకవేళ అలా చేయాలనే ఎవరైనా నిర్ణయించు కుంటే, అల్లాహుతాలా వైపు వారు నిర్లక్ష్యంగానూ పొగరుగానూ ప్రవర్తించినట్లు కాదా?

**అల్లాహుతాలా పరలోకంలో ధర్మనిష్ఠగల విశ్వాసుల కొరకు ఉంచిన ఆ కరుణ ఏమిటి?**

పరలోకంలో విశ్వాసుల కొరకు ఉంచిన కరుణలో, మరోభాగం ఏమిటంటే వారిని **సమాధి శిక్షనుండి రక్షించడం.** పాపాత్ములకు సమాధిలో సయితం శిక్ష ఉంటుందని మనకు తెలిసిన విషయమే.

ఈ శిక్షనుండి విశ్వాసులను అల్లాహ్ కరుణ రక్షిస్తుంది. అంతేకాకుండా భయం నుండి, ఆతృత నుండి, తీర్పుదినపు భయాలనుండి కూడా ఈ కరుణే విశ్వాసులను రక్షిస్తుంది. తీర్పుదినంనాడు ఈ ప్రపంచం అంతా నాశనమైపోతుందని మనకు తెలుసు. అల్లాహ్ యొక్క కరుణ లభించనివారు, భయంతో ఉద్రేకానికి లోనయ్యి తమ చుట్టూ ఉన్న ప్రపంచం నాశనమైపోతుండగా చూస్తారు. వారి హృదయాలు భయాందోళనలతో తల్లడిల్లిపోతాయి. ఆ రోజు అల్లాహ్ యొక్క కరుణకై అర్థించడం జరుగుతుంది.

ఆ కరుణ - నరకాగ్ని నుండి రక్షిస్తుంది. నరకాగ్నిని ఓ క్షణం కూడా సహించలేము. అలాంటి భయాన్ని కలిగించే ప్రదేశానికి దూరంగా వుంచేది అల్లాహ్ యొక్క అనంతమైన మరియు తరిగిపోని కరుణే! ప్రస్తుతం ఈ క్షణంలో ఎవరి జీవితం ఎంత ఘోరపరిస్థితిలో ఉన్నా సరే, వాస్తవానికి వారి పరిస్థితి అంత భయానకంగా లేదు అంటే అది కేవలం అల్లాహ్ కరుణ వలననే. అందుకొరకు ఆయనకు నిరంతరం మనం కృతజ్ఞత చెప్పుకుంటూనే ఉండాలి.

అల్లాహ్ కరుణ వలన ప్రశాంత స్వర్గంలో ప్రవేశించే మరియు స్వర్గభోగాన్ని అనుభవించే అనుమతి లభిస్తుంది. స్వర్గవనంలో పొంద బోయే సుఖాలను వర్ణించడానికి అవి మన ఊహకందని అద్భుతమైన విషయాలు. అల్లాహ్ మానవులను సృష్టించింది ఇహలోకంలో ఓ పరీక్ష కొరకు. ఆ పరీక్షలో ఉత్తీర్ణులైతే, ఫలితం ఊహించనంత గొప్పగా ఉంటుంది.

ఒక్కసారి ఈ కరుణను పొంది స్వర్గాన్ని పొందితే, మరెన్నడూ ఆయనకు కోపాన్ని తెప్పించే పరిస్థితి మనకు కలుగదు. అల్లాహ్‌ను మెప్పించి, ఆయన కరుణను పొందడం కంటే గొప్ప విషయం ఇంకేమి ఉంటుంది?

అర్రహ్మాన్ (అనంత కరుణామయుడు), అర్రహీమ్ (అపార కృపాశీలుడు) అయిన అల్లాహ్ యొక్క కరుణ ఇహలోకంలో ఎలా ఉంటుందో, పరలోకంలో ఎలా ఉంటుందో తెలుసుకున్నాం. అల్లాహ్ మనపై కరుణ చూపాలంటే, మనం మన తోటివారిపై కరుణ చూపాలి. వారితో సౌమ్యంగా మాట్లాడాలి. వారికి కష్టాల్లో సహాయం చేయాలి. వారితో మంచిగా మెలగాలి. అన్నిటికంటే ముఖ్యంగా వారిపై చూపే కరుణ ఏమిటంటే, వారిని అల్లాహ్ మార్గం వైపు పిలవడం - తద్వారా వారు కూడా అల్లాహ్ కరుణను పొందుతారని.

ఈ విధంగా ఖుర్‌ఆన్ గ్రంథంలోని మొదటి సూరహ్‌లోని మొదటి ఆయత్ (వాక్యం)లో ''మనం చేసే ప్రతీ పనిని ఆయన పేరుతో ప్రారంభించాలని'' అల్లాహ్ మనకు పిలుపునిస్తున్నారు.

ఆ విధంగా చేయడంలో మనం పొందే ప్రయోజనాలలోని 5 ప్రయోజనాలు క్రిందటి సంచికలో వివరించాము. అలాగే ఆయన కరుణ గురించి, ఆ కరుణ పొందడం గురించి తొలి ఆయత్ తెలియజేస్తుంది.

ఖుర్'ఆన్ గ్రంథాన్ని మనకు అందించి, అల్లాహ్ మనందరిని భాగ్య వంతుల్ని చేశారు. అందులోని ప్రతీ వాక్యం మనం నివశిస్తున్న ఈ అంధకార ప్రపంచంలో ఓ వెలుగే! "ఓ అల్లాహ్! ఖుర్'ఆన్ యొక్క ప్రాముఖ్యతను తెలుసుకునే అవకాశాన్ని మాకు ఇవ్వు (ఆమీన్)

ముహమ్మద్(స)వారు జీవించి ఉన్నప్పటి పరిస్థితులు వేరు. ఇప్పటి పరిస్థితులు వేరు. ఆయన(స) లేకపోవడం వల్లనే మన స్థాయి దిగజారి పోయిందని చెప్పలేము. ఎందుకంటే ఆయన(స) వెళ్ళేటప్పుడు, మన కొరకు రెండింటిని విడిచి వెళ్ళారు. అవి ఖుర్'ఆన్ గ్రంథం మరియు ముహమ్మద్(స)వారి సాంప్రదాయం. ఈ రెండింటిని మనం గట్టిగా పట్టుకుంటే, ఆయన(స) ప్రతీ క్షణం మనతోనే ఉన్నట్లు అనిపిస్తుంది.

ఆయన(స) చేసిన విధంగా వుజూ చేస్తూ, ఆయన(స) చేసిన విధంగా నమాజ్ చేస్తూ, ఆయన(స) బోధించిన విధంగా సౌమ్యంగా మాట్లాడుతూ, ప్రతీ పనిని ఆయన(స) చెప్పినట్లు చేస్తూ ఉంటే, ఆయన(స) మన హృదయాల్లో మనతో పాటు ఉన్నట్లు తెలుస్తుంది.

ఓ అల్లాహ్! ముస్లిమ్ లందరూ తిరిగి ఖుర్'ఆన్ గ్రంథం ఆదేశించిన ప్రకారం జీవిస్తూ, మీ అనుగ్రహం పొందేలా చేయండి. ప్రవక్త(స)వారి సాంప్రదాయం ప్రకారం ప్రజలను మీ మార్గం వైపు పిలిచే భాగ్యాన్ని మాకు కలుగజేయండి (ఆమీన్).

**ఖుర్'ఆన్ గ్రంథంలోని తొలి ఆయత్‌కి సంబంధించి తఫ్సీర్ పూర్తయింది.**

***(తఫ్సీర్ యొక్క మరికొంత భాగం వచ్చే సంచికలో ...)***

## ఖుర్'ఆన్‌పై దుష్ప్రచారం - 2

క్రిందటి సంచికలో, ఖుర్'ఆన్ వాక్యాలను వక్రీకరించే వ్యక్తి కొరకు 'పిట్టలదొర' అనే పదాన్ని ఉపయోగించాము. సర్వలోకాల సృష్టికర్తయైన అల్లాహ్ సర్వమానవాళి కొరకు పంపిన ఖుర్'ఆన్ గ్రంథాన్ని వక్రీకరించే వానిని ఇలాంటి మాములు పదంతో సంబోధించడంపై కొందరు సోదరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటివానికి సరిపోయే నీచమైన పదాలను ప్రచురించలేము. అతని పేరు వ్రాయడానికి మాకేమీ అభ్యంతరం లేదు. కాని ఆ వ్యక్తి వెనుక రాష్ట్ర వ్యాప్తంగా ఓ పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తుంది. వారందరూ కూడా ఇలాంటి పిట్టలదొరలే.

ఇస్లామ్‌పై కనీస జ్ఞానం లేని వీరంతా, ఇస్లామీయ జ్ఞానులుగా ప్రచారం చేసుకుంటున్నారు కాబట్టి వీరిని 'పిట్టలదొరలు' అని చెప్పడం జరిగింది. వీరు అల్లాహ్ పేరు లేకుండా చేయడానికి కొందరి ప్రోద్భలంతో పనిచేస్తున్నారు. ఈ విషయంలో వారు అతి తెలివిని ఉపయోగించి అమాయక ముస్లిములను ఎలా మాయ చేస్తున్నారో అర్థం కావడానికి ఓ చిన్న ఉదాహరణను క్రింద ఇస్తున్నాము.

క్రింద ఇచ్చిన ఖుర్'ఆన్ వాక్యాన్ని గమనించండి :

**"... ఒకవేళ నీవు వారితో, 'ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించి, సూర్యచంద్రులను ఉపయుక్తంగా చేసింది ఎవరు?' అని అడిగితే, వారు తప్పక : "అల్లాహ్" అని అంటారు. అయినా వారు ఎందుకు మోసగింప బడుతున్నారు? ..."** (ఖుర్'ఆన్ 29:61)

అమాయక ముస్లిమ్‌లకు పై వాక్యాన్ని చదివి వినిపిస్తారు. ఆ తరువాత ఇలా చెబుతారు:

**"భూమ్యాకాశాలను సృష్టించింది ఎవరు?" అని ప్రశ్నిస్తే**
**తప్పక "అల్లాహ్" అంటారని**
**ఖుర్'ఆన్ గ్రంథం చెబుతుంది కదా!**
**మీరు బయటకి వెళ్ళి ఎవరినైనా తెలుగువారిని అడిగి చూడండి,**
**వారేమంటారు?**
**"దేవుడు" అని కదా అంటారు.**
**"అల్లాహ్" అని వారు అనలేదు కదా!**

పై విధంగా చెప్పడంలో ఈ పిట్టలదొర మరియు వాడి నెట్‌వర్క్ ఏజెంట్ల యొక్క సంకల్పం ఏమిటంటే,

(1) "అల్లాహ్" అని చెప్పకుండా తెలుగువారు "దేవుడు" అని అన్నారు కనుక, ఖుర్'ఆన్ వాక్యంపై అమాయక ముస్లిమ్‌లకు అనుమానం కలిగే విధంగా హావభావాలతో చెప్పడం

(2) "అల్లాహ్" అనే ఏకైక ఆరాధ్యుని పేరుకు బదులుగా "దేవుడు" అనే పదాన్ని వారికి అలవాటు చేస్తూ 'అల్లాహ్' అనే పదాన్ని అమాయక ముస్లిమ్‌లు స్మరించకుండా చేస్తూ, వారి మానసిక ప్రశాంతతను దూరం చేయడం.

అయితే ఇలాంటి మోసగాళ్ళు అనేకమంది వస్తారని అల్లాహ్‌కి తెలుసు కనుక, ఇలాంటి వారి కుటిల ప్రయత్నాలను తిప్పి కొట్టడానికి, ఖుర్'ఆన్ గ్రంథంలో మరికొన్ని వాక్యాల నుంచారు. *సూరహ్ సబా లోని 24వ ఆయత్‌ను చూడండి :*

<u>వారిని ఇలా అడుగు</u> : **"మీకు ఆకాశాల నుండి మరియు భూమినుండి జీవనోపాధిని సమకూర్చేవాడెవడు?**
<u>వారికి తెలుపు</u> : **"అల్లాహ్!"** (ఖుర్'ఆన్ 34:24)

పై వాక్యాలను (29:61; 34:24)బట్టి స్పష్టమయ్యేది ఏమిటంటే,

1. మొదటి వాక్యంలో ప్రశ్న అడగమని అల్లాహుతాలా చెప్పారు. ఆ ప్రశ్నకు విన్నవారు ఏం సమాధానం చెబుతారో కూడా చెప్పారు.
2. రెండవ వాక్యంలో ప్రశ్న అడగమన్నారు, దానికి జవాబును కూడా అల్లాహ్‌యే చెప్పి, ప్రవక్త(స)వారిని చెప్పమన్నారు.

**'భూమ్యాకాశాలను సృష్టించింది ఎవరు?'** అని ఆ రోజుల్లో విగ్రహా రాధకులైన అరబ్బుల నడిగినా, **'అల్లాహ్'** అనే సమాధానం చెప్పారు. హెబ్రూ, అరమాయిక్ భాషలు మాట్లాడే గ్రంథ ప్రజలు కూడా **"అల్లాహ్"** అనే చెబుతారు. వారందరికీ సృష్టికర్త పేరు **"అల్లాహ్"** అని స్పష్టంగా తెలుసు. క్రిందటి సంచికలో సెమిటిక్ భాషలలో సృష్టికర్త పేరు అల్లాహ్‌యేనని వివరంగా చెప్పాము.

'అల్లాహ్' పేరు గురించి **తెలియని వారికి** మనం ఇదే ప్రశ్నను వేసినప్పుడు, ఆ ప్రశ్నకు "అల్లాహ్" అనే సమాధానాన్ని కూడా మనమే చెప్పవలసి ఉంది. ఈ విషయాన్ని పైన చెప్పిన 34:24 వాక్యం తెలియజేస్తుంది.

కాబట్టి ఖుర్'ఆన్ గ్రంథంపై ఇటువంటి సందేహాలను మీలో కలిగించాలని ఎవరైనా ప్రయత్నిస్తే, కలవర పడకండి. ఖుర్'ఆన్ గ్రంథాన్ని తీసుకుని మరలా ఒకసారి మొదటి నుండి చివరి వరకూ చదవండి. మీ

***(మిగతా భాగం కొరకు 11వ పేజీ చూడండి)***

ప్రారంభ సంచికలో సుందర సమాజ స్థాపనలో 'విద్య' యొక్క ప్రాముఖ్యతను ముహమ్మద్(స) బోధనల ద్వారా వివరించడం జరిగింది. ఆ బోధనలను అర్థం చేసుకుని, ముస్లిములు తొలి యూనివర్శిటీ స్థాపకులుగా, ఆధునిక సైన్స్‌కి వ్యవస్థాపక శాస్త్రవేత్తలుగా ఉన్నతస్థితికి చేరుకున్నారు. ఆ పూర్వ వైభవం మరలా రావాలంటే హదీసు జ్ఞానమెంత అవసరమో తెలియజేయడం జరిగింది. తరువాయి రెండు సంచికలకు ఎన్నుకున్న విషయం 'వడ్డీ'. సమాజాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో 'విద్య'కు ఎంత ప్రాముఖ్యత ఉందో, సమాజాన్ని సర్వనాశనం చేయగల సామర్థ్యం అంతకంటే ఎక్కువగా 'వడ్డీ'కి ఉంది. సులభంగా ఆచరణకు సాధ్యమయ్యే చిన్న పనులద్వారా గొప్ప ఫలితాన్ని సాధించగలమనే శుభవార్తను మరియు కష్టం ద్వారా కూడా అల్లాహ్ యొక్క కరుణ లభిస్తుందన్న విషయాన్ని తెలియజేసే బోధనను గత రెండు సంచికలలో అందించాము.

**గత 2 నెలలుగా మన దేశంలోనే కాకుండా, యూరప్ దేశాలలో ముస్లిమ్ మహిళ ధరించే బురఖాపై చర్చలు జరుగుతున్నాయి. యూరప్‌లోని ఒక దేశంలో ఇప్పటికే బురఖాను నిషేధించారు. మిగతా యూరప్ దేశాలు ఆ దిశలోనే ఆలోచిస్తున్నాయి.**

**అందుకని ఈ సంచికలో బురఖా/హిజాబ్‌పై ప్రత్యేక వ్యాసాన్ని అందిస్తున్నాము.**

7

# శాంతిని కోరేవారి వస్త్రధారణ మరియు అలంకరణ

ఈ ప్రపంచంలో మానవులకు మిగతా జీవాలకు మధ్యగల తేడాను చూపించే మొట్టమొదటి ముఖ్య విషయం - "శరీరాలను కప్పుకోవడమే". మనుష్యులకీ, జంతువులకీ, ఇతర జీవరాశులకీ మధ్య స్పష్టమైన చాలా తేడాలున్నప్పటికీ, తమ మర్మాంగాలను కప్పుకోవడ మనేది మనుష్యులలోనే కన్పిస్తుంది.

ఎటువంటి బట్టలు వేసుకోవాలి? అవి మన శరీరాన్ని ఎంతమేర కప్పాలి? మొదలైన విషయాలు చిన్నతనంలో మనకు మన తల్లిదండ్రులు నేర్పితే, పెరిగి పెద్ద అయిన తరువాత మనకు ఇష్టమైన విధంగా బట్టలు ధరిస్తుంటాము.

అన్ని దేశాలలో, అన్ని సంస్కృతులలో ఈ ధరించే విధానం ఒకేలా ఉండదు. అటువంటప్పుడు మనం ఏ విధానం పాటించాలి? నిస్సందేహంగా మనందరినీ సృష్టించిన 'అల్లాహ్' ఎలా ఆదేశించారో, ఆ విధంగా ధరించడం వలన మనకు గౌరవాన్ని, మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తుంది.

అల్లాహ్ ఎలా ఉండాలని ఆదేశించారో ముందుగా ఖుర్'ఆన్ వాక్యాల ద్వారానూ, ఆ తరువాత ఆ ఆదేశాలను అనుసరించి ఆచరించి చూపిన ముహమ్మద్(స) వారి బోధనల ద్వారాను తెలుసుకుందాం!

ఈ భూమిపై అడుగిడిన తొలి మానవుడు - ఆదమ్(అ). **'ఓ ఆదమ్ సంతానమా!'** అని క్రింది వాక్యాలలో అల్లాహ్ సంబోధిస్తున్నారు. అంటే మొత్తం మానవజాతిని ఉద్దేశించి ఆయన చెబుతున్నారని తెలుసుకోవాలి.

**"ఓ ఆదమ్ సంతానమా!** వాస్తవానికి మేము మీ కొరకు వస్త్రాలను కల్పించాము. అవి మీ మర్మాంగాలను కప్పుతాయి. మరియు మీకు అలంకారమిస్తాయి. మరియు దైవభీతియే అన్నింటికంటే శ్రేష్ఠమైన వస్త్రం. ఇవి అల్లాహ్ వచనాలలో కొన్ని, బహుశా గుణపాఠం నేర్చుకుంటారేమోనని" **(ఖుర్'ఆన్ 7:26)**

**"ఓ ఆదమ్ సంతానమా!** షైతాన్ మీ తల్లిదండ్రుల నుండి (స్వర్గ) వస్త్రాలను తొలగించి, వారి మర్మాంగాలను వారికి కనబడేటట్లు చేసి, వారిని స్వర్గం నుండి వెడల గొట్టినట్లు మిమ్మల్ని కూడా ఆపద (ఫిత్న)కు గురిచేయకూడదు. నిశ్చయంగా వాడు మరియు వాని సంతతి వారు మిమ్మల్ని కనిపెట్టుకొని ఉన్నారు. కాని, మీరు వారిని చూడలేరు. నిశ్చయంగా షైతానులను, విశ్వసించని వారికి స్నేహితులుగా చేశాము **(ఖుర్'ఆన్ 7:27)**

**"ఓ ఆదమ్ సంతానమా** ప్రతి మస్‌జిద్‌లో మీ వస్త్రాలంకరణ పట్ల శ్రద్ధ వహించండి" **(దివ్య ఖుర్'ఆన్ 7:31)**

**ఇలా అను : "అల్లాహ్ తన దాసుల కొరకు సృష్టించిన వస్త్రాలంకరణను మరియు మంచి జీవనోపాధిని నిషేధించే వాడెవడు? ..." (ఖుర్'ఆన్ 7:32)**

పైన చెప్పిన 4 ఖుర్'ఆన్ వాక్యాలలోని మొదటి వాక్యం ద్వారా వస్త్రాలతో మర్మాంగాలను కప్పుకోవాలి. అంటే ఓ మగవాడు కేవలం ఓ నిక్కర్ ధరించి, తన మర్మాంగాలను కప్పుకున్నాను అని సరిపెట్టు కోవచ్చేమో! కాని అది కరెక్ట్ కాదు.

మర్మాంగాలు అంటే కేవలం 'జననేంద్రియాలు' మాత్రమే కాదు, రహస్యంగా ఉంచవలసిన శరీరభాగాలు. ఈ భాగాలను వస్త్రాలతో కప్పుకోవాలి. వస్త్రంతో కప్పుకోవలసిన ఆ శరీర భాగాన్ని 'ఔరహ్' అంటారు. స్త్రీకి మరియు పురుషునికి ఈ 'ఔరహ్' వేర్వేరుగా ఉంటుంది.

పురుషునికి సంబంధించి 'ఔరహ్', బొడ్డు నుండి మోకాలి వరకూ ఉంటుంది. కనుక ఆ భాగాలను బహిర్గతం చేయకూడదు.

స్త్రీ ఇంటిలో కాకుండా, **బయటికి వచ్చినప్పుడు** ఆమె యొక్క 'ఔరహ్' ఆమె యొక్క మొత్తం శరీరం. ఆమె చేతులు, పాదాలు ముఖం తప్ప. **కేవలం ఔరహ్ భాగాన్ని మాత్రమే బట్టలతో కప్పితే సరిపోతుందా?** ఈ ఔరహ్ భాగాన్నే కాకుండా మిగిలిన భాగాన్ని కూడా కప్పుకుంటారు.

ఉదాహరణకు మగవానికి బొడ్డు నుండి మోకాలి వరకూ ఔరహ్ కాబట్టి, ఆ భాగం ఇతరులకు బహిర్గతం కాకూడదు. అయితే పురుషుడు కేవలం ఆ భాగాన్నే కాకుండా, మెడనుండి మోకాలి క్రింది వరకూ బట్టలు ధరిస్తాడు. అదే విధంగా బురఖా మాత్రమే కాకుండా ముఖం కనిపించకుండా **నిఖాబ్**ని కూడా కొందరు ముస్లిమ్ స్త్రీలు ధరిస్తున్నారు.

ముస్లిమ్ స్త్రీలు ఇంటిలో కూడా బురఖాలోనే ఉంటారని, ఇతర మతధర్మాల వారు బహుశా బావించవచ్చేమో! స్త్రీ తన ఇంటిలో మామూలు వస్త్రధారణలోనే ఉంటుంది. స్త్రీలకు **అలంకరణ** నిషేధం కాదని క్రింది ఖుర్ఆన్ వాక్యం తెలియజేస్తుంది.

> "... విశ్వసించిన స్త్రీలతో కూడా వారి చూపులను క్రిందికి పెట్టుకోమని మరియు వారి మర్మాంగాలను కాపాడుకోమని చెప్పు. మరియు వారి అలంకరణను ప్రదర్శించవద్దని చెప్పు - ప్రదర్శన మయ్యేది తప్ప. వారిని, **తమ తలమీది దుప్పటిని రొమ్ముల వరకు కప్పుకోమని చెప్పు.** వారు తమ అలంకారాన్ని తమ భర్తలకు, తమ తండ్రులకు, తమ భర్త తండ్రులకు, తమ కుమారులకు, తమ భర్తల కుమారులకు, తమ సోదరులకు, తమ సోదరుల కుమారులకు, తమ సోదరీమణుల కుమారులకు, తమ (తోటి) స్త్రీలకు, తమ బానిస స్త్రీలకు, లేక కామ ఇచ్ఛలేని మగసేవకులకు, లేక స్త్రీల గుప్త అంగాలను గురించి తెలియని బాలురకు తప్ప, ఇతరుల ముందు ప్రదర్శించ కూడదని మరియు కనబడకుండా ఉన్న తమ అలంకారం తెలియబడేటట్లుగా, వారు తమ పాదాలను నేలపై కొడుతూ నడవకూడదని చెప్పు. మరియు ఓ విశ్వాసులారా! మీరందరూ కలిసి అల్లాహ్‌ను క్షమాపణకై వేడుకుంటే, మీరు సాఫల్యం పొందవచ్చు!" (ఖుర్ఆన్ 24:31)

**స్త్రీ అలంకరించు కోవచ్చు అని పై వాక్యాల ద్వారా అల్లాహుతాలా తెలియజేస్తున్నారు. అయితే ఆ అలంకరణ ఎక్కడ ప్రదర్శించ కూడదో, ఎక్కడ ప్రదర్శించవచ్చో కూడా స్పష్టంగా తెలియజేయబడింది.**

చూపులు క్రిందికి దించుకోమని స్త్రీలకు మాత్రమే ఆదేశించారా? ఎంతమాత్రం కాదు. పై ఖుర్ఆన్ వాక్యానికి ముందరి వాక్యంలో పురుషుల నుద్దేశించి కూడా ఇటువంటి ఆదేశమే ఇవ్వబడింది.

> **"విశ్వసించిన పురుషులతో, వారి చూపులను క్రిందికి పెట్టుకోమని మరియు వారి మర్మాంగాలను కాపాడుకోమని చెప్పు. ఇది వారికి ఎంతో శ్రేష్ఠమైనది. నిశ్చయంగా అల్లాహ్, వారి చేష్టలను బాగా ఎరుగును."** (ఖుర్ఆన్ 24:30)

ఈ ఆదేశాన్ని మొదట పురుషులకి, తరువాత స్త్రీలకి ఇవ్వబడింది.

మర్మాంగాలను కాపాడుకోవడంలోనూ, తమ చూపులను క్రిందికి దించుకోవడంలోనూ స్త్రీ పురుషులిద్దరికీ ఒకే రకమైన ఆదేశాలివ్వబడ్డాయి. బయట ఉన్నప్పుడు స్త్రీ అదనంగా హిజాబ్ ధరించాలి.

ఇంక అలంకరణ విషయానికొస్తే **బంగారం, పట్టువస్త్రాలు** ధరించడానికి కేవలం **స్త్రీలకు మాత్రమే** అనుమతి ఉంది. పురుషులకు అవి నిషేధించ బడ్డాయి.

భార్యాభర్తలిద్దరూ ఇంటిలో ఏకాంతంగా, వారిద్దరు మాత్రమే ఉన్నప్పుడు ఒకరి ఔరహ్ ఒకరికి కనిపించవచ్చు. అయితే ఈ విషయం భార్యాభర్తల పరస్పర ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. అయితే విశ్వాసులు కొన్ని ముఖ్య అవసరాల్లో తప్ప, ఏకాంతంలో కూడా శరీరంపై బట్టలు లేకుండా ఉండరు.

## ముస్లిమ్ మహిళలందరూ బురఖా/హిజాబ్ ఎందుకు ధరించడం లేదు?

మన రాష్ట్రంలో ఎంతోమంది ముస్లిమ్ మహిళలు హిజాబ్/బురఖా లేకుండానే కనిపిస్తుంటారు. వారికి ఖుర్ఆన్‌లో ఉన్న పై వాక్యం గురించి తెలియదా? హిజాబ్ ధరించిన స్త్రీలను చూసినప్పుడైనా సరే, తామెందుకు అలా హిజాబ్ ధరించడం లేదు? అని ఆలోచించాలి కదా!

బురఖా ధరించని మహిళలు నిస్సందేహంగా ఒక పని మాత్రం చేస్తారు. అదేమిటంటే హలాల్ చెయ్యని మాంసాన్ని తినరు. అల్లాహ్ యొక్క ఈ ఆదేశాన్ని వీరంతా పాటిస్తారు. ఇది అభినందించ దగిన విషయమే! హలాల్ చెయ్యని మాంసం తినడానికి వారు భయపడతారు. రోజా నమాజ్ చేయనివారు, నమాజ్ ఎలా చేయాలో తెలియనివారు కూడా హలాల్ చేసిన మాంసాన్నే తింటారు. మరి హిజాబ్ యొక్క ఆదేశాన్ని వీరు ఎందుకు పాటించడం లేదు?

**తలను రొమ్ము వరకూ వస్త్రంతో కప్పుకోవడం కూడా అల్లాహ్ యొక్క ఆదేశమేనని వారికి తెలియజేస్తే కొందరైనా ధరిస్తారేమో!**

పైన చెప్పిన రెండు ఆయత్‌లు సూరహ్ నూర్‌లోనివి. ఈ సూరహ్ ప్రారంభంలో 'అల్లాహ్' ఇలా చెబుతున్నారు : **"ఇది ఒక సూరహ్! మేము దీనిని అవతరింప జేశాము మరియు మేము దీనిని విధిగా చేశాము మరియు బహుశా మీరు జ్ఞాపకముంచుకుంటారని, మేము ఇందులో స్పష్టమైన సూచనలు అవతరింపజేశాము"** (ఖుర్ఆన్ 24:1)

అల్లాహ్ తప్పనిసరి చేశారు. స్పష్టంగా ఉన్న ఈ సూచనలను జ్ఞాపకం ఉంచుకోవాలి.

ఇంతవరకూ 'బురఖా' లేదా 'హిజాబ్' ధరించని సోదరీమణులు ఓసారి ఆలోచించండి. సమాజంలో మీ కొరకు ఓ గౌరవం కోసమే హిజాబ్. అంతేగాని సిగ్గుపడేలా చేయడానికి మాత్రం కాదు. తనను విశ్వసించిన

వారికి సమాజంలో గౌరవాన్ని కలిగించడం కొరకు అల్లాహ్ కరుణతో ఈ ఆదేశాన్నిచ్చారని తెలుసుకోండి.

ఈ వాక్యాలు అవతరించినప్పుడు మదీనాలో ఏం జరిగిందో తెలియజేయవలసి ఉంది. మక్కా నుండి మదీనాకు వలస వెళ్లిన వారిని ముహాజరీన్ (వలస వచ్చినవారు) మరియు మదీనావాసులని అన్సారులు (సహాయకులు) అని అంటారని చాలామందికి తెలిసిన విషయమే.

బుఖారీ హదీస్‌లో ఆయిషా(రజి) వారి ఉల్లేఖనం ఉంది.

"ముహాజిర్ స్త్రీలపై అల్లాహ్ కరుణ కలుగు గాక. అల్లాహ్ సందేశాన్ని పంపినప్పుడు, వారు కప్పుకున్న దుప్పట్లను చింపి, వాటితో వారి తలలను మరియు ముఖాలను కప్పుకున్నారు.'' మరో ఉల్లేఖనంలో "వారు దుప్పట్లను తీసుకుని అంచుల దగ్గర చింపి తలలను, ముఖాలను కప్పుకున్నారు''.

**సఫియా బిన్తె షైబహ్ (రజి) చెప్పారు :**

"మేము ఆయిషా(రజి)తో ఉన్నప్పుడు ఖురైషీ మహిళల మరియు వారి సుగుణాల గురించి చెప్పుకున్నాం. ఆయిషా(రజి) అన్నారు : 'ఖురైషీ మహిళలు మంచివారు. కాని అల్లాహ్ సాక్షి! అన్సార్ మహిళల కంటే అల్లాహ్ యొక్క గ్రంథాన్ని ఎక్కువ నిష్ఠగా మరియు ఉత్తమంగా అంటిపెట్టుకున్న మహిళలను నేనెప్పుడూ చూడలేదు. సూరహ్ నూర్ "**.... తమ తల మీది దుప్పటిని రొమ్ముల వరకూ కప్పుకోమని చెప్పు ...**'' అవతరించినప్పుడు , వారి పురుషులు తమ మహిళలకు అల్లాహ్ అవతరింప జేసిన పదాలను వినిపించారు. ప్రతీ పురుషుడు తన భార్యకు, తన కూతురుకి, తన సోదరికి మరియు తన బంధువులలోని స్త్రీలకు వినిపించాడు. అల్లాహ్ ఏదైతే అవతరింప జేశాడో, దానిపై నుండే విశ్వాసంతో వారిలోని ప్రతీ స్త్రీ లేచి తన దుప్పటిని తీసుకుని తలపై నుండి చుట్టుకుంది. (దుప్పట్లు దళసరిగా ఉన్న కారణంగా) వారి తలలపై కాకులు ఉన్నాయా అనే విధంగా దుప్పట్లను చుట్టుకుని రసూలుల్లాహ్ వారి వెనుక వారు కనిపించారు.

**(ఫత్‌హుల్-బారీ 8/489, కితాబుత్తఫ్సీర్)**

అలాంటి మహిళలు చూపిన విధేయతను నేడు కూడా చూస్తున్నాము.

కొన్ని సంవత్సరాల క్రితం డెమాస్కస్ యూనివర్శిటీలో చదువుతున్న ఓ ముస్లిమ్ యువతి హిజాబ్‌ను ధరించి ఉండగా చూచి, ఓ విలేఖరి ఇలా ప్రశ్నించడం జరిగింది : **'ఇంత మండు వేసవిలో చాలా వేడిగా లేదా?'** అని. ఆ ప్రశ్నకు స్పందించి ఆ సోదరి ఇలా జవాబిచ్చారు :

## "భగభగమండే నరకాగ్ని దీనికంటే ఎక్కువ వేడిగా ఉంటుంది"

(ఖుర్‌ఆన్ 9:81)

అయితే హిజాబ్ వేసవి వేడినుండి కూడా ఎలా కాపాడుతుందో ఉదాహరణలతో సహా ఈ వ్యాసంలోనే వివరించబడింది. ఇలాంటి మహిళలే ఉత్తమమైన ముస్లిమ్ ఇండ్లను, సుగుణాలతో నిండిన మంచి తరాన్ని (generation) సమాజానికి అందిస్తారు.

**హిజాబ్‌పై పాశ్చాత్య సమాజం చూపించే వ్యతిరేకత :**

నేటి ఆధునిక సమాజాల పట్టుదల ఏమిటంటే మహిళలు తమ శరీరాలను పూర్తిగా కప్పుకోకుండా, దాదాపు నగ్నంగానూ మరియు అనైతికంగానూ జీవించాలి. పాశ్చాత్య దేశాలలోనే కాకుండా ముస్లిమ్ దేశాలలో కూడా హిజాబ్‌ను వ్యతిరేకించే వారున్నారు.

గౌరవప్రదంగా ఉండే ముస్లిమ్ మహిళ యొక్క వస్త్రధారణకు వ్యతిరేకంగా ముస్లిమ్ దేశాలైన టర్కీ, ఆఫ్ఘనిస్తాన్, ఈజిప్టు మొదలైన దేశాలలో ఆ డ్రెస్‌కోడ్‌ను మార్చడానికి ఎంతోమంది ప్రయత్నించారు.

హిజాబ్ నుండి మరియు ముస్లిమ్ మహిళ కలిగి ఉండే మాన మర్యాదల నుండి ఆమెను బయటకు లాగాలని, మగవాళ్ళతో స్త్రీలు స్వేచ్ఛగా కలిసిపోయి తిరగాలని, స్త్రీలు తన శరీర భాగాలను బహిర్గతం చేసినా ఫర్వాలేదని ఎంతోమంది చెప్పారు.

కాని ఆ విధంగా ఎవరైతే ప్రచారం చేసారో, వారే ఆ తరువాతి కాలంలో తమ అభిప్రాయాలను మార్చుకున్నారు.

చాలాకాలం పాటు 'హిజాబ్'పై మరియు హిజాబ్‌ను ధరించినవారిపై వ్యతిరేకంగా పనిచేసిన సోదరి - డా. నవాల్ అస్స'దావి. హిజాబ్‌ను తీసివేయమని చాలా తీవ్రంగా మహిళలకు పిలుపునిచ్చిన ఈ సోదరి ఆ తరువాత పాశ్చాత్య దేశాలలోని అశ్లీలతను, అసహ్యం పుట్టించే మహిళల నగ్నత్వాన్ని ఖండిస్తూ వెలిబుచ్చిన అభిప్రాయం :

"***లండన్ వీధుల్లో... అమ్మకపు వస్తువుల వలే తమ శరీరాలను బహిర్గతం చేస్తూ దాదాపు నగ్నంగా ఉండే మహిళలను నేను చూశాను. బట్టలు అనేవి మనచుట్టూ ఉన్న వాతావరణం నుండి మనల్ని రక్షించడానికే గాని, రెచ్చగొట్టే సందేశాన్ని ఇవ్వడానికి కాదు. స్త్రీ తనను తాను వ్యాపార వస్తువుగా కాకుండా, తనను ఓ మనిషిగా చూసుకుంటే, తనకు నగ్నత్వాన్ని ప్రదర్శించవలసిన అవసరమే రాదని తెలుసుకుంటుంది***''.

ఆ తరువాత కొంత కాలానికి, సోదరి నవాల్ అస్స'దావి గారికి స్పష్టంగా అర్థమైనది ఏమిటంటే,

## ముసుగు తీయవలసింది శరీరంపై నుండి కాదని, మనస్సుపై నున్న ముసుగును తొలగించాలని

ముఖ్యంగా చదువుకున్న స్త్రీ, పురుషులు తమ మనస్సులపై నున్న ముసుగులు తొలగించాలని.

తమ శరీరాలను కప్పుకోకుండా, మనస్సులను మాత్రమే కప్పుకునే చదువుకున్న స్త్రీల కంటే, చదువుకోకపోయినా సరే హిజాబ్‌ను ధరించి, వివేకమూ, విశాల హృదయాన్ని కలిగిన ముస్లిమ్ మహిళ ఎన్నో రెట్లు విలువ కలిగి ఉంటుందని సోదరి అభిప్రాయ పడ్డారు.

ఆమె ఇంకా ఇలా అంటున్నారు : "**రాజకీయ, సామాజిక మరియు సాంస్కృతిక విద్యలేని** ఎంతోమంది మహిళా ప్రొఫెసర్లను, డాక్టర్లను, ఇంజినీర్లను నేను చూశాను''.

## సమాజంలో మార్పు :

సమాజంలో ఒకప్పుడు బట్టలు లేకుండా బహిరంగ ప్రదేశాలలో కనిపించేది ఎవరంటే మానసిక ఆరోగ్యం దెబ్బతిని రోడ్లపై తిరిగే పిచ్చివాళ్ళు మాత్రమే. **బట్టలు లేకుండా తిరగడాన్ని 'అనాగరికం' అని చెప్పే స్థాయి నుండి నేడు దానినే 'నాగరికం' అనే స్థాయికి సమాజం దిగజారిపోయింది.**

ఒకప్పుడు నిరుపేదలు చాలీచాలని బట్టలతో, చిరుగులున్న బట్టలను ధరించవలసి వచ్చేది. బీదరికం వలన వారు అలా ఉండేవారు. నేడు అటువంటి చాలీచాలని బట్టలు, చిరుగులున్న బట్టలను ధనికులైన మహిళలు ధరించి 'ఆధునిక మహిళ'లమని చెప్పుకుంటున్నారు.

బట్టలు వేసుకుంటే 'ఖైదీ', బట్టలు విప్పితే 'స్వేచ్ఛా జీవి' అనేది నేటి నిర్వచనం. ఈ మార్పు స్త్రీ వస్త్రధారణలోనే వచ్చింది. కాలాన్ని బట్టి కొన్నింటికి అర్థాలు మారవచ్చేమోగాని, ఇస్లాం స్పష్టంగా చూపిన సభ్యతా సంస్కారాలలో అల్‌హమ్‌దులిల్లాహ్ మార్పు రాలేదు.

నేటి సమాజంలో స్వేచ్ఛ కేవలం స్త్రీకి మాత్రమేనా? పురుషుడికి స్వేచ్ఛ అవసరం లేదా? ఎందుకు అతనిని మర్చిపోయారు? పురుషుడు ఫుల్ సూట్‌లోనే ఉంటాడు. మంచు పర్వతాలపై సినిమా షూటింగ్ జరిపినా సరే, అంత తీవ్ర చలిలో కూడా స్త్రీకి మాత్రం (బట్టల లోపల వేసుకునే) లోదుస్తులను, పురుషునికి మాత్రం పూర్తిగా బట్టలను ధరింపజేయడం వెనుక రహస్యమేమిటి? ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే!

'స్త్రీ'ని వంటింటి కుందేలుగా చేసేశారని, ఇంటికే పరిమితం చేసి ఖైదీగా మార్చేసారని చెబుతూ, 'స్త్రీ'ని బజారులో అర్ధనగ్నంగా, వ్యాపార ప్రకటనలకు వాడుకునే ఆకర్షణీయమైన వస్తువుగా చేసి, స్త్రీ బంధాలను తెంచివేశామని, ఆమెకు స్వేచ్ఛ నిచ్చామని చెబుతున్నారు.

**నిజానికి వారు తెంచి వేసింది స్త్రీ సంకెళ్ళను కాదు. ఆనందంగా గడపవలసిన సంసార బంధాలను తెంచివేస్తున్నారు. సంతోషంగా బ్రతకవలసిన సంసారాల్లో చిచ్చుపెడుతున్నారు.**

మనం వేసుకునే బట్టలు మనకుండే సభ్యతా సంస్కారాలను తెలియజేస్తాయి. మనకు గౌరవాన్ని కలిగిస్తాయి. ప్రతీ కాలంలోనూ అప్పట్లో వారు ఏ బట్టలు అయితే వేసుకున్నారో అవే ఉత్తమమని అనుకుంటారు. కాలంతో పాటు వీటిలో ఎన్నో మార్పులు వచ్చాయి.

## బురఖా ధరించడం అవమానమా?

యూరప్‌లో, ప్రత్యేకంగా ఫ్రాన్స్ వంటి దేశాలలో బురఖా ధరించడం స్త్రీకి అవమానమని ప్రచారం చేస్తున్నారు. యూరప్‌లోని దేశాలు తమవి ప్రజాస్వామ్య దేశాలు అని చెప్పుకుంటాయి. అంతేకాకుండా, తమవి సెక్యులర్ దేశాలుగా కూడా చెప్పుకుంటాయి. అంటే ఎవరైనా తమ కిష్టమైన మత ధర్మాన్ని అక్కడ స్వేచ్ఛగా ఆచరించవచ్చు. ఎటువంటి నిర్బంధమూ ఉండదు.

- సగం సగం బట్టలు వేసుకోవడానికి అక్కడి స్త్రీలకి స్వేచ్ఛ ఉంది.
- కొన్ని యూరప్ దేశాలలో కొన్ని సందర్భాలలో బట్టలు లేకుండా స్త్రీలు దిగంబరంగా ఉన్నా కూడా అక్కడ ఎటువంటి అభ్యంతరం ఉండదు.

తమ సమాజాన్ని మోడరన్ (నాగరిక) సమాజంగా చెప్పుకుంటారు. చాలీచాలని బట్టలతో తిరగడానికి స్వేచ్ఛ ఉన్న దేశంలో, **పూర్తిగా బట్టలు ధరించడానికి స్వేచ్ఛ లేదా?**

పిచ్చుక గూళ్ళు వంటి హెయిర్ స్టైల్స్, రకరకాల hat/cap లు పెట్టుకోవడానికి అక్కడి స్త్రీలకు స్వేచ్ఛనిచ్చినప్పుడు హిజాబ్ ధరించడానికి మాత్రం స్వేచ్ఛ ఇవ్వకూడదని ప్రతిన బూనడం భావ్యమా?

మరి ఇవి ప్రజాస్వామ్య దేశాలు మరియు సెక్యులర్ దేశాలు ఎలా అవుతాయి?

స్త్రీ తన అందాన్ని మరియు తన శరీరాన్ని తన భర్తకే స్వంతం చేయాలని నిర్ణయించుకోవడం అవమానకరమా?

**ఓ విశ్లేషణ :** ఇటువంటి మాటలు మాట్లాడే వ్యక్తులను మరియు వారి కేరక్టర్ ఎటువంటిదో చూస్తే, బురఖాపై వారు చేసే దుష్ప్రచారం ఎందుకోసమో అర్థమవుతుంది.

ఉదాహరణకు ఫ్రాన్స్ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ గురించి మాట్లాడు కుందాం. మార్చి నెల 11, 12, 25 తేదీలలో 'సాక్షి' దినపత్రికలో వచ్చిన 3 న్యూస్ ఐటమ్స్ ఆధారంగా క్రింది విషయాలు తెలియజేస్తున్నాము.

"**శరీరాన్ని పూర్తిగా కప్పేసే బురఖా మహిళలకు అవమానం. దీనిని నిషేధించడానికి పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెడతాం**" అని మార్చి 24న ఫ్రాన్స్ అధ్యక్షుడు విలేఖరులకు చెప్పారు.

బురఖా ధరించిన స్త్రీలు - అవి తమకు అవమానకరంగా ఉన్నాయని ఎవరైనా అతనికి ఎప్పుడైనా కంప్లెయింట్ చేశారా? లేదు కదా!

వారు ఎటువంటి అవమానాన్ని ఫీలవ్వడం లేదు. ముస్లిమ్ మహిళలను చూసి సగం సగం బట్టలు ధరించిన ఇతర స్త్రీలు అవమానంతో తలదించుకుని ఉంటారు. ఇంతకు పూర్వం కూడా ఫ్రాన్స్‌లో లక్షలాది మంది ముస్లిమ్ మహిళలు బురఖా నిషేధంపై వారి నిరసనను తెలియజేశారు.

బురఖా / హిజాబ్ వారికి అసౌకర్యమైనది, అవమాన కరమైనది అయితే నిరసనలు ఎందుకు తెలియజేస్తారు? ఏ స్త్రీ అయినా సరే తన భర్తతో కాకుండా పరాయి పురుషునితో ప్రేమ వ్యవహారాలు జరిపితే, అటువంటి స్త్రీ పురుషులకు సమాజంలో అవమానం కలుగుతుంది.

ఫ్రాన్స్ అధ్యక్షుడు మరియు అతని భార్య కార్లా బ్రూనీ ఒకరినొకరు మోసం చేసుకుంటున్నారని, సర్కోజీ తన కేబినెట్‌లోని మరో మహిళా మంత్రితో ప్రేమ వ్యవహారాలు సాగిస్తుండగా, కార్లా బ్రూనీ తన కంటే ఆరేళ్ళ చిన్నవాడైన పాప్ స్టార్ బెంజమిన్ బయోలేతో ప్రేమ వ్యవహారాలు నడిపిస్తుందని, భార్యపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఈ విషయంలో కోపంతో ఉన్నట్లు 'ది సన్' దినపత్రిక వెల్లడించింది. థాయ్‌లాండ్‌లో ప్రియుడితో ఉన్న తన భార్యను వెనక్కి రప్పించేందుకు ప్రత్యేక విమానాన్ని కూడా

ఆయన పంపించారట. మార్చి నెల 11న ప్రచురించిన ఫోటోలో, సర్కోజీ ఫుల్ సూట్‌లో టై కట్టుకుని ఉంటే, అతని భార్య మాత్రం మరో విధంగా డ్రెస్ చేసుకున్నారు.

**ఇప్పుడు చెప్పండి. అవమానం ఎవరికి?**

పరాయివాళ్ళతో అక్రమ సంబంధాలను కొనసాగిస్తున్న ఫ్రాన్స్ అధ్యక్షుడికి, అతని భార్యకి అవమానమా? (లేక)

శరీరాన్ని పూర్తిగా కప్పుకుని తన భర్తతో ప్రేమగా కాపురం చేసుకునే ముస్లిమ్ మహిళకి అవమానమా?

'స్కై న్యూస్' ఛానల్ వారు ఫ్రాన్స్ అధ్యక్షుడి భార్య 'కార్లా బ్రూనీ'ని ఇంటర్వ్యూ చేశారు. సర్కోజీతో అయినా వివాహబంధం శాశ్వతంగా ఉంటుందా అని అడిగితే, సమాధానంగా 'మా బంధం శాశ్వతంగా ఉండాలనే కోరుకుంటున్నా. అయితే ఎన్నాళ్ళు నిలిచి ఉంటుందో చెప్పలేను' అని బదులిచ్చారట.

మంచిగా బ్రతికేవానిని చూసినప్పుడు చెడు పనులు చేసేవాడికి, తన పరిస్థితి ఏమిటో అర్ధమౌతుంది. అవమానంగా అనిపిస్తుంది. ఆ ఫీలింగ్ కలిగాక, ఆ చెడ్డవాడు క్రింది రెండింటిలో ఓ పని చేస్తాడు.

1. తనను సంస్కరించుకుని మంచిగా మారతాడు (లేదా)
2. మంచివాడిని కూడా తనలాగే చెడ్డపనులు చేసేవిధంగా, అతనిని మార్చడానికి ప్రయత్నం చేస్తాడు.

**పైన చెప్పిన రెండవ పనినే ఫ్రాన్స్ అధ్యక్షుడు చేస్తున్నాడు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టి నిషేధించవలసింది 'బురఖా'ను కాదు. అక్రమ సంబంధాలను నిషేధించాలి. తనను మరో మహిళా మంత్రి ఏ విధంగా అయితే ఆకర్షించి, అక్రమ సంబంధాన్ని ఏర్పరచడానికి పురికొల్పిందో, అటువంటివి ఫ్రాన్స్‌లో జరుగకుండా నిషేధించాలి. అంటే ముస్లిమ్‌ల వస్త్రధారణను ఫ్రాన్స్‌లో అలవాటు చేయాలి.**

**బురఖా వలన శాంతి భద్రతలకు ప్రమాదమా?**

బురఖా వలన లోపల వ్యక్తి ఎవరో తెలియకపోవడం వలన ప్రమాదమని చెబుతున్నారు. మరి హెల్మెట్ పెట్టుకుంటే, లోపలి ముఖం తెలియదు కదా! హెల్మెట్‌ని నిషేధిస్తారా? హెల్మెట్ లేకపోతే పోలీసులకు ఫైన్ కట్టవలసి వస్తుందని చాలామంది హెల్మెట్ ధరిస్తున్నారు. రక్షణ కొరకు హెల్మెట్‌ని తప్పనిసరి చేసినట్లే, మహిళలకు చాలా విషయాలలో రక్షణ కొరకు బురఖా తప్పనిసరి అని ఎందుకు ఆలోచించరు?

ఈ రోజుల్లో కారులో వెళుతున్న వారెవరో మనకి తెలియదు. కారు అద్దాలకు ఫిల్మ్ కోటింగ్ ఉండటం వలన లోపలి వారు బయటవారికి కనపడరు. ఇది ప్రమాదం కాదా?

కొంతకాలం క్రితం తల్లిదండ్రులు పిల్లలతో సినిమాలు చూడటానికి ఇబ్బందికరంగా ఉంటే, నేడు భర్త, తన భార్యతో కలిసి చూడటానికి కూడా ఇబ్బంది కలిగించే విధంగా హీరోయిన్ల చేత వారి శరీరాలను విపరీతంగా ఎక్స్‌పోజ్ చేయిస్తున్నారు. అవి చూసి కూడా సభ్య సమాజం నిద్దురపోతున్నట్లు నటిస్తుంది. కేవలం తాము ఉన్నామని చెప్పడానికి అప్పుడప్పుడు నిరసనలు, ధర్నాలు చేసే మహిళా సంఘాలవారికి ఇటువంటివి అస్సలు కనిపించవు.

ఇటువంటివి పట్టించుకోనప్పుడు, ప్రపంచంలోనే అతి మర్యాద పూర్వకమైన విధంగా ముస్లిమ్ మహిళ బురఖా ధరిస్తే, ఎందుకు విమర్శలు చేస్తున్నారో, ఒకసారి స్వయంగా వారు ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిది.

సభ్యతగల ఏ భర్త అయినా సరే, తన భార్య శరీరం నిండుగా బట్టలు ధరించాలనుకుంటాడు. సభ్యతగల ఏ తల్లి అయినా సరే, తన కూతురు కుర్రవాళ్ళను రెచ్చగొట్టే విధంగా డ్రెస్ వేసుకోవడాన్ని సహించదు.

**బురఖా / హిజాబ్ వలన ఉపయోగాలు**

- స్త్రీకి డిగ్నిటీని కలుగజేస్తుంది.
- ఇతర స్త్రీలను చూసినప్పుడు, అల్లాహ్ ఆదేశాన్ని పాటిస్తున్నాననే సంతోషం తనలో కలుగుతుంది.
- మగవారి చెడుచూపుల నుండి రక్షణ కలుగుతుంది.
- శరీరానికి రక్షణ నిస్తుంది.

**"... మీరు వేడి నుండి కాపాడుకోవడానికి వస్త్రాలను మరియు యుద్ధం నుండి కాపాడుకోవడానికి కవచాలను ఇచ్చాడు. మీరు ఆయన (అల్లాహ్)కు విధేయులై ఉండాలని, ఈ విధంగా ఆయన మీపై తన అనుగ్రహాలను పూర్తి చేస్తున్నాడు"** (ఖుర్ఆన్ 16:81)

చలి ప్రాంతాలలో నివశించే స్త్రీలు, పురుషులు అందరూ శరీరాన్ని కప్పుకుంటారు. ఎడారివంటి వేడి ప్రాంతాలలో కూడా దుమ్ము ధూళి నుండి, ఎండ నుండి రక్షించుకోవడానికి బయట తిరిగే పురుషులు, స్త్రీలు కూడా శరీరాన్ని బట్టలతో కప్పుకుంటారు.

మన రాష్ట్రంలో ఈ మార్చి, ఏప్రిల్, మే నెలల్లో జాగ్రత్తగా గమనించండి. ఈ వేసవికాలంలో ఇతర ధర్మాలకు చెందిన ఎందరో యువతులు కూడా తమ ముఖాన్ని పూర్తిగా కప్పుకుంటున్నారు. నిఖాబ్ కంటే ఎక్కువగా. స్కూటర్లపై ప్రయాణిస్తున్న వీరు చేతులకు మోచేతి వరకూ గ్లౌవ్జులను తొడుక్కుంటున్నారు. తమ చర్మాన్ని వేడి నుండి కాపాడుకోవడానికి.

దినపత్రికలలో ఈ వేషధారణలో ఉండి స్కూటర్లు నడుపుతున్న అమ్మాయిల ఫొటోలను తరచుగా చూపిస్తున్నారు. ఈ వేషధారణను ప్రోత్సహిస్తున్నారు. చేతులకు తొడిగే వివిధ రకాల గ్లౌవ్జుల గురించి, వాటి ఖరీదుల గురించిన వివరాలు తెలియజేస్తున్నారు.

**మరి ఇవే దినపత్రికలు ముస్లిమ్ మహిళలు తమ శరీరాన్ని కప్పుకుంటే ఎందుకు విమర్శిస్తున్నాయి?**

మిగతా స్త్రీల వలే కేవలం చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడానికే కాకుండా, ఆత్మ సౌందర్యాన్ని కూడా కాపాడుకోవడానికి, పురుషులను రెచ్చగొట్టకుండా, వారు సన్మార్గం తప్పిపోని విధంగా ముస్లిమ్ మహిళ బురఖా ధరిస్తుంది. **మానమర్యాదలను కాపాడే ముసుగును కాదు. మీ హృదయాలపైన ఉన్న మత దురభిమానపు ముసుగును తీసేయండి.**

## స్త్రీలు బట్టల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

అబూహురైరా(రజి) ఉల్లేఖనం :

**"అల్లాహ్ యొక్క సందేశహరులు(స) స్త్రీలు వేసుకునే బట్టలను ధరించే పురుషులను మరియు పురుషుల బట్టలను ధరించే స్త్రీలను శపించారు"**

**(అబూదావూద్, సహీహ్ హదీస్ 4098, 28వ అధ్యాయం-స్త్రీల వస్త్రధారణ, సం. 4)**

حَدَّثَنا زُهَيْرُ بنُ حَرْبٍ : حَدَّثَنا أبُو عَامِرٍ عن سُلَيْمَانَ بـنِ بِلَالٍ، عن سُهَيْلٍ، عن أبِيهِ، عن أَبي هُرَيْرَةَ قال : لَعَنَ رَسُولُ اللهِ ﷺ الـرَّجُـلَ يَـلْبَـسُ لِبْسَةَ الْمَـرْأةِ، وَالمَرْأةَ تَلْبَسُ لِبْسَةَ الرَّجُلِ.

---

దిహ్యా బిన్ ఖలీఫా అల్ కల్బీ ఉల్లేఖనం :

"కొన్ని ఖబాతీ (పలుచని ఈజిప్టు నేత బట్టల) ముక్కలు అల్లాహ్ సందేశహరుల(స) దగ్గరకు తీసుకురాబడ్డాయి మరియు ఆయన(స) నాకు ఒక ముక్కనిచ్చి చెప్పారు : **'దీనిని రెండుగా కత్తిరించు మరియు వాటిలో ఒకదానితో కమీస్ తయారుచేసుకో మరియు మరొకటి నీ భార్యకివ్వు దానితో ఆమె కప్పుకోవడానికి'.** అతను తిరిగి వెళ్తున్నప్పుడు ఆయన(స) చెప్పారు : **'దాని (ఆ వస్త్రం)లో నుండి కనిపించకుండా ఉండేందుకు, దాని క్రింద మరో వస్త్రాన్ని ఉంచమని నీ భార్యకు చెప్పు"**

**(అబూదావూద్, హసన్ హదీస్ 4116, 36వ అధ్యాయం-స్త్రీలు అల్-ఖబాతీ ధరించడానికి సంబంధించి, సంపుటి 4)**

حـدَّثـنـا أَحْـمَدُ بنُ عَمْرِو بنِ السَّرْحِ وَأَحْمَدُ بنُ سَعِيدٍ الْهَـمْـدَانِـيُّ قـالَا : حَدَّثَنا ابنُ وَهْبٍ : حَدَّثَنا ابنُ لَهِيعَةَ عن مُوسَى بنِ جُبَيْرٍ أَنَّ عُبَيْدَ اللهِ بنَ عَبَّاسٍ حَدَّثَه عن خَـالِـدِ بـنِ يَـزِيـدَ بـنِ مُـعَـاوِيَةَ، عن دِحْيَةَ بنِ خَلِيفَةَ الـكَلْبِيِّ أَنَّهُ قالَ : أُتِيَ رَسُولُ اللهِ ﷺ بِـقَبَاطِيَّ فَأَعْطَانِي مِنْهَا قُبْطِيَّةً فقَالَ : (( اضدَعْهَا صِدْعَيْنِ فَاقْطَعْ أَحَدَهُمَا قَمِيصًا وَأَعْطِ الآخَرَ امْرَأَتَکَ تَخْتَمِرُ بِهِ))، فَلَمَّا أَدْبَرَ قَـالَ : ((وَأْمُـرِ امْـرَأَتَکَ أَنْ تَـجْـعَلَ تَحْتَـهُ ثَوْبًـا لَا يَصِفُهَا)).

---

అబూహురైరా(రజి) ఉల్లేఖనం :

"అల్లాహ్ సందేశహరులు(స) చెప్పారు : **'నరకంలో రెండు రకాల మనుష్యులు ఉంటారు. వారిని నేను చూడలేదు. పశువుల తోకల వంటి కొరడాలతో ప్రజలను కొట్టే పురుషులు మరియు బట్టలు వేసుకున్నా సరే నగ్నంగా ఉండే స్త్రీలు - 'ముమిలాత్ మా'ఇలాత్ (వలలో వేసుకోవడానికి ఆకర్షించే తీరులో నడవడం లేదా సన్మార్గం నుండి మరలిపోవడం మరియు ఇతరులను మార్గభ్రష్టత్వం వైపు తీసుకెళ్ళడం) ఒంటె మూపురం వంటి ఒకవైపు ఒరిగిన తలలతో (ఉంటారు). వారు స్వర్గంలో ప్రవేశించలేరు, దాని పరిమళాన్ని వాసన కూడా చూడలేరు మరియు ఫలానా ఫలానా దూరం నుండి (చేరే) దాని పరిమళాన్ని కూడా గుర్తించలేరు."** **(ముస్లిమ్ సహీహ్ హదీస్ 5582, సంపుటి 5, 37వ పుస్తకం: వస్త్రధారణ మరియు అలంకరణ సంబంధించి, 34వ అధ్యాయం)**

حَـدَّثَنِي زُهَيْرُ ابْنُ حَرْبٍ : حَدَّثَنَا جَرِيرٌ عَنْ سُهَيْلِ بْنِ أَبِـي صَـالِحٍ، عَنْ أَبِيهِ، عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ : قَالَ رَسُولُ اللهِ ﷺ : ((صِنْفَانِ مِنْ أَهْلِ النَّارِ لَمْ أَرَهُمَا، قَوْمٌ مَعَهُمْ سِيَـاطٌ كَـأَذْنَـابِ الْبَـقَـرِ يَـضْـرِبُونَ بِهَا النَّاسَ، وَنِسَاءٌ كَـاسِيَـاتٌ عَـارِيَـاتٌ، مُـمِيلَاتٌ مَـائِلَاتٌ، رُءُوسُهُنَّ كَـأَسْـنِمَةِ الْبُـخْـتِ الْـمَـائِلَةِ، لَا يَدْخُلْنَ الْجَنَّةَ ، وَلَا يَـجِـدْنَ رِيـحَهَا، وَإِنَّ رِيحَهَا لَتُوجَدُ مِنْ مَسِيرَةِ كَذَا وَ كَذَا)) [انظر : ٨١٩٤].

---

**పై బోధనలను బట్టి స్పష్టంగా అర్థమయ్యేది ఏమిటంటే -**

పురుషులు వేసుకునే బట్టలను స్త్రీలు ధరించకూడదు.

బట్టలు వేసుకున్నప్పటికీ కూడా, నగ్నం (న్యూడ్)గానే ఉన్న భావనను కలిగించే బట్టలను ధరించకూడదు.

బట్టలు వేసుకున్నా సరే నగ్నంగా అంటే -

శరీరానికి అతుక్కుపోయినట్లు ఉండే బిగుతు (టైట్) దుస్తులను ధరించి, తన శరీర ఆకారాన్ని బహిరంగ పరచడం.

లోపలి శరీరం కనిపించే విధంగా పలుచని దుస్తులు/ ట్రాన్స్‌పరెంట్ (పారదర్శక) దుస్తులను ధరించడం.

పాశ్చాత్య దేశాల ప్రభావం వలన, ఈ తరం అమ్మాయిలు, వయస్సుతో నిమిత్తం లేకుండా, టైట్ జీన్ ప్యాంట్లు, షర్ట్‌లు, టీషర్ట్‌లను ధరిస్తున్నారు. ఇటువంటి వస్త్రధారణను ముహమ్మద్(స) నిషేధించారు.

వదులు (లూజు)గా ఉండేవి, కాస్త దళసరి బట్టలను వేసుకోవడం వలన, మహిళలకు కూడా సౌకర్యంగా ఉంటుంది. అటువంటి బట్టలు గౌరవాన్ని పొందేలా చేయడమే కాకుండా, పరాయి మగవాళ్ళలో సెక్స్ భావనను రేకెత్తించకుండా ఉంటాయి.

## హదీస్‌లపై అపోహలు 4

**విశ్వాసుల మాతృమూర్తి ఆయిషా(రజి)వారు కాపురానికి వెళ్ళే సమయానికి ఆమె వయస్సు 9 సంవత్సరాలని సహీహ్ బుఖారీ హదీస్ వలన తెలుస్తుంది. కాని ఓ సోదరుడు ఆ వయస్సును 18 అని నిరూపించడం కోసం 24 ఆధారాలను చూపించారు. ఈయన హాఫిజ్ మరియు ఆలిమ్ అని అతని పుస్తకాన్ని బట్టి తెలుస్తుంది. ముహమ్మద్(స) వారిపై బురద చల్లుతున్నారని, వారి నోటిని మూయాలనే సంకల్పంతో, వివేకంతో సమాధానం చెప్పడానికి బదులు, ఈ ఆలిమ్‌గారు ఆవేశానికి లోనయ్యారు. ఆవేశం ఆలోచనను చంపేస్తుంది కదా!**

**ఒక అపనిందను తొలగించాలనే ప్రయత్నంలో ఈ విద్వాంసుడు హదీస్ గ్రంథాలపై బురద చల్లడానికి ప్రయత్నించాడనే విషయాన్ని గమనించలేదు. ఈయన ఉర్దూలో వ్రాసిన పుస్తకాన్ని అనువదించి, తెలుగులో ప్రచురించారు. ఇప్పటికే వేల కాపీలు అమ్ముడయ్యాయి. ఈ పుస్తకం చదివిన వారు హదీస్ గ్రంథాలపై అనుమానపడే అవకాశముంది. అందుకని పత్రికాముఖంగా ఆ పుస్తకంపై సద్విమర్శ చేయవలసి వచ్చింది. ఆయన ఆధారాలుగా చూపినవి కేవలం అతని అనుమానాలేనని ఆ పుస్తకాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశాక తెలిసింది.**

**అతడు చూపిన 6 ఆధారాలను క్రిందటి సంచికలో వివరించడం జరిగింది. 7వ ఆధారాన్ని ఈ సంచికలో వివరిస్తామని చెప్పడం జరిగింది.**

---

### ఆధారం - 7:

**పుస్తక రచయిత వ్రాసిన మాటలు యధాతథంగా :**

ఇది హుష్షామ్ ఉల్లేఖనాలపై చర్చ. ఇక ఇమామ్ బుఖారీ కితాబు త్తఫ్సీర్‌లోని మరో హదీసు వైపు రండి. ఆయన మాటలలోనే వినండి. మక్కాలో ఈ ఆయత్ అవతరింపజేయ బడినప్పుడు ఉమ్ముల్ మోమినీన్ సెలవిచ్చారు:

"అప్పుడు నేను బాలికను, ఆటలాడుతూ తిరిగేదాన్ని" ఇది ఖమర్ సూరాలోని ఆయత్. ఈ సూరా చంద్రుడు చీలిన సందర్భంలో అవతరించ బడింది. హిజ్రత్‌కు ఐదేళ్ళ పూర్వం ఈ సంఘటన జరిగింది. వివరణ వ్రాసేవారు ఇలా వివరించారు. ఈ సూరా ప్రవక్త పదవీకాలపు 4వ సంవత్సరంలో అవతరించబడింది. అప్పటికి ఉమ్ముల్ మోమినీన్ ఆయిషా(రజి) ఆడుతూ తిరుగాడే బాలిక.

మా దృష్టిలో ఈ ఉల్లేఖనం హుష్షామ్ ఉల్లేఖనానికి బొత్తిగా విరుద్ధమయినది. కారణం, హుష్షామ్ ఉల్లేఖనం ప్రకారం, ఉమ్ముల్ మోమినీన్ ప్రవక్త పదవీ కాలపు 5వ ఏట జన్మించారని అంగీకరించాల్సి ఉంటుంది. మన ఉలమాలు అందరూ దీనినే విశ్వసిస్తారు. కాని బుఖారీ ఉల్లేఖనం, ఉమ్ముల్ మోమినీన్ తన పుట్టుకకు ముందే ఈ ఆయత్‌ను కంఠస్థం చేస్తున్నారు, తన పుట్టుకకు పూర్వమే మక్కాలో ఆడుతూ తిరిగారు అని రుజువు చేస్తోంది (ఫియాలుల్ అజబ్). ఈ స్థానానికి చేరుకున్న ప్రతి మనిషీ రెండు తీర్పులలో ఒక తీర్పు చేయక తప్పదు.

1) హుష్షామ్ ఉల్లేఖనం సక్రమం. ఈ ఉల్లేఖనం సరైనది కాదు.

2) ఈ ఉల్లేఖనం నిజం. హుష్షామ్ ఉల్లేఖనం తప్పు.

ఉలమాలు మొదటి తీర్పును అంగీకరించారు. మేము రెండవ దాన్ని అవలంబించాము. మేము గనక హదీసును తిరస్కరించేవారం అయితే మాషా అల్లాహ్ మనమందరం ఒకే గమ్యపు బాటసారులం. బుఖారీ హదీసును తిరస్కరించే వారమయితే మాషా అల్లాహ్ మన ఉలమాలు మనకన్నా ఎంతమాత్రం వెనుక బడలేదు. పైగా ఈ ఆలోచనా వైఖరిని మేము వారి నుండే పొందాము.

ఉమ్ముల్ మోమినీన్ ప్రవక్త పదవీ కాలపు 4వ ఏట బాలికలతో ఆడుకునే వయస్సు గలవారే అని రుజువుచేస్తోంది. ఇది ఖుర్'ఆన్ ఆయత్ అని ఆమెకు తెలుసునన్న విషయం జ్ఞాపకం పెట్టుకున్నారు. అప్పటి నుండీ అది ఆమె మస్తిష్కంలో భద్రంగా కూడా ఉంది.

ఒకవేళ మనం ప్రవక్త పదవీ కాలపు 4వ సంవత్సరం ఆమె వయస్సు ఆరేళ్ళు అని ఒప్పుకుంటే, ఉమ్ముల్ మోమినీన్ ప్రవక్త పదవికి కనీసం రెండేళ్ళు ముందే జన్మించారన్న విషయం దానికదే రుజువు అవుతోంది. ఈ లెక్క ప్రకారం ఆమె వయస్సు పదిహేడేళ్ళు. కాబట్టి తన ఉల్లేఖనాన్ని అంగీకరించి, రెండవదాన్ని తిరస్కరించడమే తీర్మానించడానికి మార్గం. మేము చేసిన తప్పల్లా మేము కితాబుత్తఫ్సీర్‌లోని ఉల్లేఖనాన్ని స్వీకరించడమే. మేము సహీహ్ బుఖారీని దాటి పోలేదు. మేము హదీసును తిరస్కరిస్తున్నాం అని అనే వాళ్ళు మూర్ఖులు. వాస్తవానికి హదీసు తిరస్కారానికి పాల్పడ్డవాళ్ళు వారే.

---

**పుస్తక రచయిత పైన చెప్పిన ఆధారంపై మా విశ్లేషణను క్రింద అందిస్తున్నాము.**

రచయిత హదీస్‌లోని చిన్న భాగాన్ని మాత్రమే ఇచ్చారుగాని, పూర్తి వివరాలు ఇవ్వలేదు. పాఠకులకు ముందుగా ఆ వివరాలు తెలియాలి.

కితాబుత్ తఫ్సీర్ అనేది సహీహ్ బుఖారీ హదీస్ గ్రంథంలో 65వ పుస్తకం. సూరహ్ అల్-ఖమర్ గురించి చెప్పిన తఫ్సీర్‌యొక్క 6వ అధ్యాయంలో ఈ హదీస్ ఉంది. హదీస్ నెం. 4876, 6వ సంపుటి. ఈ హదీస్‌ను పూర్తిగా ఇక్కడ అందిస్తున్నాము.

> యూసుఫ్ బిన్ మహాక్ ఉల్లేఖనం : **విశ్వాసుల మాతృమూర్తి ఆయిషా(రజి)వారి ఇంటిలో ఉన్నాను. ఆమె చెప్పారు, ఈ ఆయత్:** *"అంతేకాదు! అంతిమ ఘడియయే, వారి వాగ్దాన సమయం మరియు ఆ ఘడియ ఎంతో దారుణమైనది మరియు ఎంతో తీవ్రమైనదీను (చేదైనదీను) - ఖుర్'ఆన్54:46"* **ముహమ్మద్(స) వారిపై మక్కాలో అవతరించబడింది, అప్పుడు నేను ఆడుకునే చిన్న బాలికను.**

పై హదీస్‌లో చెప్పబడిన ఆయత్, సూరహ్ అల్-ఖమర్ లోనిదేగాని, అది 46వ ఆయత్ అని గుర్తించాలి. చంద్రుడు రెండుగా చీలిన సంఘటన-ఈ సూరహ్ యొక్క మొదటి ఆయత్‌కు సంబంధించినది.

ఖుర్'ఆన్ గ్రంథంలోని ప్రతీ సూరహ్ ప్రస్తుతం ఖుర్'ఆన్‌లో ఉన్న వరుస ప్రకారం అవతరించబడలేదు. మొట్టమొదట **సూరహ్ అల్-అలఖ్** లోని మొదటి **5 వాక్యాలు** ప్రవక్త(స)వారిపై అవతరించబడ్డాయి.

రెండవసారి సందేశంలో **68వ సూరహ్**లోని మొదటి **4 ఆయత్‌లు** అవతరించబడ్డాయి. మూడవసారి సందేశంలో **73వ సూరహ్**లోని మొదటి **5 ఆయత్**లను, 4వ సందేశంలో **74వ సూరహ్**లోని మొదటి **30 ఆయత్‌లు** ముహమ్మద్(స)వారిపై అవతరించబడ్డాయి.

కాబట్టి ఒక సూరహ్ పూర్తిగా అవతరించిన తరువాతనే, మరో సూరహ్ మొదలైంది అని అనుకోవడం సరికాదు. ఆ తరువాతి కాలంలో పైన చెప్పిన సూరహ్‌లు పూర్తి కావడం, ఏఏ సూరహ్‌లలో ఏఏ ఆయత్‌లు

ఉండాలి, వాటి వరుస (ఆర్డర్) ఏమిటనేది, అల్లాహుతాలా ఆదేశంతో ముహమ్మద్(స)వారు ఆయన(స)యొక్క చివరికాలంలో నిర్ణయించారు.

కాబట్టి ఆయిషా(రజి)గారు చెప్పిన 46వ ఆయత్ ఎప్పుడు అవతరించిందో ముందుగా తెలియాలి. చంద్రుడు రెండుగా చీలిన సంఘటనతో ఈ హదీస్‌ను కలిపి రచయిత ఎలా చెప్పగలిగారు?

ఈ ఆయత్ చంద్రుడు చీలిన సందర్భంలో అవతరించ బడినది కాదు కదా! చంద్రుని ఖండనకు సంబంధించినది - 1వ ఆయత్.

ఈ ఆధారంలో ఇంకా దోషాలున్నప్పటికీ, వాటి గురించి ప్రస్తుతం చర్చించవలసిన అవసరం లేదు.

ముందుగా అల్-ఖమర్ సూరహ్‌లోని 46వ ఆయత్ ఎప్పుడు అవతరించిందో స్పష్టంగా చెప్పగలగాలి. అది తెలియకుండా మిగతా విషయాలపై విమర్శ చేయవలసిన అవసరం లేదు.

ఈ ఆయత్ చంద్రుని ఖండన సమయం లోనిది అని రచయిత ఊహించుకుని, దీనిని గొప్ప ఆధారంగా చూపారుగాని, **ఇది కేవలం అతని అనుమానమే!**

హాఫిజ్, ఆలిమ్ కోర్సులు పూర్తి చేస్తే సరిపోదు. ప్రామాణిక గ్రంథాలను విమర్శించడానికి చేయవలసిన అధ్యయనం చాలా ఉంది. అనుమానాలకు, ఊహలకు ఇస్లాంలో చోటులేదు. **ఇస్లాం సత్యమైనది మరియు ప్రామాణికమైనది.**

విశ్వాసుల మాతృమూర్తి ఆయిషా(రజి)వారు 9 సం॥ల వయస్సులో కాపురానికి వెళ్ళడాన్ని, వివేకంతో చాలా చక్కగా వివరించవచ్చు. (మా ద్వారా త్వరలో విడుదల కాబోయే ***'ముహమ్మద్(స) వారిపై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న దుష్ప్రచారం'***లో ఈ విషయాన్ని వివరించాము)

పూర్తి సాక్ష్యాధారాలను అందించకుండానే, ఆధారం అని చెప్పడం హాఫిజ్ మరియు ఆలిమ్ అయిన రచయితకు తగని పని. ఇలాంటి విషయాలను ప్రచురించే ముందు అనువాదకులుగాని, ప్రచురణకర్తలు గాని, నిజ నిర్ధారణ చేసుకుని ప్రచురిస్తే బావుంటుంది. లేకపోతే అల్లాహ్‌కి సమాధానం చెప్పుకోవాలి.

**(రచయిత యొక్క మరో ఆధారాన్ని, దాని ఖండనను వచ్చే సంచికలో ఇన్షాఅల్లాహ్ అందిస్తాము)**

---

***(3వ పేజీ తరువాయి భాగం)***

సందేహం తొలగిపోతుంది. అప్పటికీ మీ సందేహం అలాగే ఉంటే, ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ఎక్కువుగా చదివే వారిని అడిగి తెలుసుకోండి. **ముఖ్యంగా గమనించ వలసింది ఏమిటంటే, అల్లాహ్ పేరును అనువాదంలో తీసివేసి, ఆ పేరుకు బదులు కేవలం 'దేవుడు' అని ఉన్న తెలుగు అనువాదాలను ప్రక్కన పెట్టండి.** మాకున్న సమాచారం ప్రకారం అలాంటి అనువాదం తెలుగులో కేవలం ఒక్కటే ఉంది. ఖుర్‌ఆన్ గ్రంథం 24వ సూరహ్‌లోని 84 నుండి 89 వాక్యాల వరకూ ఒకసారి చదివి ఆలోచించండి.

క్రిందటి సంచికలో ఓ పాంప్లెట్ గురించి మేము చేసిన విశ్లేషణని చదివారు కదా! కొన్ని రోజుల క్రితం తెలంగాణ నుండి ఓ సోదరుడు ఒక సమావేశానికి సంబంధించిన పాంప్లెట్‌ని స్కాన్ చేసి మాకు ఇ-మెయిల్ చేశారు. ఆ సమావేశాన్ని నిర్వహించినది కూడా ఓ ముస్లిమ్ ఆర్గనైజేషనే.

ఆ పాంప్లెట్‌లో ఇచ్చిన వివరాలను బట్టి, ఆ సమావేశంలో కూడా మూడు మతధర్మాల గురించి ముగ్గురు వక్తలు మాట్లాడుతారట. ఆ పాంప్లెట్‌లో మూడు మతధర్మాల వాక్యాలను ప్రచురించారు. **అవి :**

1. మీ దేవుడు ఒక్కడే ఆ కరుణామయుడు ఆ కృపాకరుడు తప్ప మరొక దేవుడు లేడు. (దివ్య ఖుర్‌ఆన్ 2:162)
2. ఏకో హిరుద్రోన ద్వితియాయ తస్థు ఒక్కడే దేవుడు రెండవ వాడు లేడు. (శ్వేతశ్వేతరోపనిషత్తు 2:3)
3. నేను యెహోవాను. మరీ ఏ దేవుడు లేడు. నేను తప్ప ఏ దేవుడు లేడు. (బైబిల్ యెషయా - 45:5)

పై విధంగా పాంప్లెట్‌ని ప్రచురించడం సున్నత్ అవునా? కాదా? అనే విషయాన్ని కాస్సేపు పక్కన పెట్టండి.

మూడు మతధర్మాల గురించి చెప్పేటప్పుడు, ఆ చెప్పేవారికి మూడు మతాలు సమానమే నన్న భావన ఉంటే, అది వారి విశ్వాసం. అలా విశ్వసించే ప్రాథమిక హక్కు వారికి ఉంది. ఆ విషయంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

కాని క్రైస్తవుల గ్రంథం నుండి వాక్యాన్నిచ్చినప్పుడు 'యెహోవా' పేరును చెప్పారు. ఆయన తప్ప ఏ దేవుడు లేడు అని చెప్పారు. ముస్లిముల గ్రంథం నుండి వాక్యాన్ని ఇచ్చినప్పుడు 'అల్లాహ్' పేరును ఎందుకు చెప్పలేదు? ఖుర్‌ఆన్ గ్రంథంలో 'అల్లాహ్' పదాన్ని కలిగిన వాక్యాలు ఎన్నో ఉన్నాయి. **'ఆయనే అల్లాహ్, ఆయన తప్ప ఏ ఆరాధ్యుడు లేడు'** అనే అర్థాన్నిచ్చే వాక్యాలెన్నో ఉన్నాయి ఖుర్‌ఆన్ గ్రంథంలో. సమావేశాన్ని నిర్వహించేవారు, తమ ఆర్గనైజేషన్‌ని 'ముస్లిమ్' ఆర్గనైజేషన్ అని చెప్పుకోవడానికి వారికి 'సిగ్గు' మరియు 'భయం' లేనప్పుడు 'అల్లాహ్' పేరు చెప్పుకోవడానికి ఎందుకు సిగ్గ పడుతున్నారు? (లేదా) భయపడుతున్నారు?

**పాఠకులారా ఓ సారి ఆలోచించండి!**

ఈ విధంగానే మూడు ధర్మాల వాక్యాలతో తూర్పుగోదావరి జిల్లాలోని 'పిట్టలదొర' ముస్లిమ్ ముసుగులో ఓ పుస్తకాన్ని వ్రాస్తే, శాంతిబాట అతనిని నిలదీసింది. **"మేమేనా ఇలా చేస్తున్నాం? చాలామంది చేస్తున్నారు"** అంటూ సమాధానం చెప్పాడు. ఆ మాటను నిజం చేయడం కొరకు ఈ పిట్టలదొర యొక్క ఏజెంట్లు అన్ని ముస్లిమ్ సంస్థల లోకి ప్రవేశించారు. ముస్లిమ్‌లారా! ఇప్పటికైనా జాగ్రత్త పడండి! మీ మధ్యలో అటువంటి వారు లేకుండా చూసుకోండి. **వారికి దూరంగా ఉండండి.**

(పై పాంప్లెట్‌లో ఉండవలసిన ఖుర్‌ఆన్ వాక్యం నిజానికి 2:162 కాదు, అది 2:163, రిఫరెన్స్‌ను తప్పుగా ఇచ్చారు.)

**"... మానవులలో - జ్ఞానం లేనిదే మరియు మార్గదర్శకత్వం లేనిదే మరియు ప్రకాశవంతమైన గ్రంథం లేనిదే - అల్లాహ్‌ను గురించి వాదు లాడేవాడు ఉన్నాడు. (అలాంటివాడు) గర్వంతో మెడను తిప్పు కుంటాడు. ఇతరులను అల్లాహ్ మార్గం నుండి తప్పింపజూస్తాడు. వానికి ఈ లోకంలో అవమాన ముంటుంది. మరియు పునరుత్థాన దినమున అతనికి మేము దహించే అగ్ని శిక్షను రుచి చూపుతాము" (ఖుర్‌ఆన్ 22: 8,9)**

# తొలి సైంటిస్ట్ - అబూ అల్-హసన్ ఇబ్నె అల్-హైతమ్
## (965 - 1040 CE)

సిద్ధాంతాలతో మనుగడ సాగిస్తున్న సైన్స్‌కు ప్రయోగాలను జత చేసిన శాస్త్రవేత్త - ఇబ్నె అల్-హైతమ్. ఇప్పటికి ఓ వెయ్యి సంవత్సరాల క్రితం ఇబ్నె అల్-హైతమ్ సూక్ష్మాతి సూక్ష్మమైన విషయాలపై ఎన్నో ప్రయోగాలు చేశారు. 'దృష్టి' (vision) గురించి సైంటిఫిక్‌గా వివరించిన తొలి వ్యక్తి ఈయన.

ఫిజిసిస్ట్, ఖగోళశాస్త్రజ్ఞుడు, డాక్టర్ మరియు గణితశాస్త్రజ్ఞుడైన ఇబ్నె అల్-హైతమ్ ఇరాఖ్‌లోని బస్రాలో జన్మించారు. **ఇబ్నె అల్-హైతమ్** యూరప్ దేశీయులకి '**Alhazen**' (అల్ హేజన్)గానే తెలుసు.

ఈయన పేరులో ఉన్న **'అల్-హసన్'**ని అల్‌హేజన్‌గా లాటిన్ భాషలోకి అనువదించడంతో ఈ గొప్ప శాస్త్రవేత్త పేరు అల్‌హేజన్‌గా యూరప్‌కి పరిచయం అయింది. ఈయన ఇరాఖ్‌లోని బస్రా నుండి వచ్చారు గనుక, ఈయనను కొన్నిసార్లు అల్-బస్రీ అని కూడా పిలిచారు.

ఈయన చేసిన పరిశోధనల గురించి, ఇన్షాఅల్లాహ్, వచ్చే సంచికలో ఎక్కువ వివరాలను అందిస్తాం. ఫౌండేషన్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ, యు.కె. వారు ప్రపంచంలో ముస్లిమ్ హెరిటేజ్ గురించి చాలా పుస్తకాలను ప్రచురించారు. వాటిలో అల్-హైతమ్ గురించి క్లుప్తంగా వివరించిన వాటిలోనుండి కొన్ని విషయాలను తీసుకున్నాము.

మనం కళ్ళు మూసుకుంటే మనం ఎవరినీ చూడలేం కదా, అప్పుడు మనల్ని కూడా ఎవరూ చూడలేరా? 'దృష్టి' (vision)కి సంబంధించి మరియు కాంతి విజ్ఞానశాస్త్రాని (optics)కి సంబంధించి గ్రీకులలో రెండు ప్రధాన సిద్ధాంతాలుండేవి.

అందులో మొదటిది ఏమిటంటే, మనం ఏదైనా వస్తువును చూస్తున్నామంటే, మన కళ్ళ నుండి కిరణాలు ఆ వస్తువును చేరతాయని.

ఇక రెండవ ఐడియా ఏమిటంటే మనం ఏదైనా వస్తువును చూస్తున్నామంటే, ఏదో ఒకటి మన కంటిలో ప్రవేశిస్తుంది, అదే వస్తువును కనిపించేలా చేస్తుంది. ఈ రెండవ ఐడియా సరియైనదే.

కాని అరిస్టాటిల్, గేలెన్ మరియు వారి శిష్యులు ఈ మోడల్‌ని విశ్వసించినా, వారి సిద్ధాంతాలు స్పెక్యులేషన్‌పై ఆధారపడ్డాయేగాని, వాటిని సమర్థించే ప్రయోగాలు వారు చేయలేదు.

అల్-హైతమ్ తొలి వైద్య పరిశోధకుడుగా చెప్పవచ్చు. కాంతి కళ్ళ నుండి రాదని, కాంతి కళ్ళను చేరుతుందని నిరూపించి, గ్రీకు సిద్ధాంతాన్ని తప్పు అని నిరూపించడం జరిగింది. ఇబ్నె అల్-హైతమ్ ప్రకారం 'రెటీనా' దృశ్యకేంద్రంగా ఉంటుందని, రెటీనాను చేరిన దృశ్యాలు మెదడుకు ఆప్టికల్ నరం ద్వారా పంపబడతాయని, ఆ విధంగా రెండు కళ్ళ నుండి అందిన వాటితో దృశ్యాన్ని మెదడు ఏర్పరస్తుంది. ప్రక్క పేజీలో ఇచ్చిన డ్రాయింగ్స్‌ను చూడండి.

బస్రాలో పుట్టినప్పటికీ, నైలు నది వరద ప్రభావాన్ని తగ్గించే విషయంలో ఈజిప్టు పరిపాలకుని ఆహ్వానం మేరకు ఆయన ఈజిప్టు వెళ్ళారు. ఫిజిక్స్ (భౌతికశాస్త్ర) నియమాలకు గణితశాస్త్ర అప్రోచ్‌ని జతచేసిన తొలి వ్యక్తి ఇబ్నె అల్-హైతమ్.

కాంతి విజ్ఞానశాస్త్రాన్ని (optics ని)అర్థం చేసుకోవాలంటే, భౌతికశాస్త్ర మరియు గణితశాస్త్ర అధ్యయనం తప్పనిసరి.

ఇబ్నె అల్-హైతమ్ 'ఇస్లామ్' గురించి బాగా అధ్యయనం చేసిన వ్యక్తి. 'ఇస్లామ్'పై పరిపూర్ణ విశ్వాసం గల ముస్లిమ్. ఈయన బస్రాకి 'మంత్రి'గా కూడా పనిచేశారు. యువకుడిగా నున్నప్పుడు సున్నీ, షియాల వాదనలపై కూడా అధ్యయనం చేశారు.

**ఈ శాస్త్రవేత్త గురించి, ఈయన చేసిన గొప్ప పరిశోధనల గురించి వచ్చేసంచికలో వివరంగా, ఇన్షా అల్లాహ్, అందిస్తాము.**


ఆయనపై గ్రీకువేత్తల ప్రభావం లేదా అని అడగవచ్చు. గత చరిత్రలో జరిగిన తప్పిదాలు, మరలా జరగకుండా ఉండాలంటే గత చరిత్రను అధ్యయనం చేయాలి. అలాగే సైన్స్‌లో కొత్త విషయాలు కనుగొన్న ఏ వ్యక్తి అయినా సరే, అంతవరకూ సైన్స్‌లో జరిగిన అభివృద్ధిని అధ్యయనం చేస్తాడు. వాటిలోని తప్పులను, ఒప్పులను నిరూపించాలి. అదే ఇబ్నె అల్-హైతమ్ చేశారు. **ఇబ్నె అల్-హైతమ్, శాస్త్రవేత్తలపై ఎటువంటి ప్రభావం వేశారో జార్జ్ సార్టన్ ఇలా వర్ణించి చెబుతున్నారు :**

**"He, Ibn al-Haitham, was the greatest Muslim Physicist and student of optics of all times. Whether it be in England or far away Persia, all drank from the same fountain. He exerted a great influence on European thought from Bacon to Keplar"**

***- George Sarton (1927)***

[Introduction to the **History of Science**. Three Volumes, The Carnegie Institution, Washington]

**ఇబ్నె అల్-హైతమ్ గొప్ప ముస్లిమ్ ఫిజిసిస్ట్ మరియు ఎప్పటికీ కాంతి విజ్ఞానశాస్త్ర విద్యార్థి. ఇంగ్లాండ్‌లో కానివ్వండి లేదా సుదూర పర్షియా కానివ్వండి, అందరూ త్రాగింది అదే నీటిధార నుండి. బేకన్ నుండి కెప్లర్ వరకూ యూరోపియన్ల ఆలోచనల్లపై అతడు గొప్ప ప్రభావాన్నే వేశాడు.**



'ముస్లిమ్ హెరిటేజ్' వారికి కృతజ్ఞతలతో

ఇబ్నె అల్-హైతమ్ ప్రయోగాల ఫలితం - **కెమెరా**

అరబీ భాషలో **ఖమరహ్**

**قَمَرَة**

(Cabin, Closed Space, Private room)

---

**క్రిందటి శతాబ్దంలో తయారైన వివిధ కెమెరా మోడల్స్**




చరిత్రలో తొలి కెమెరా 'పిన్ హోల్ కెమెరా (కెమెరా అబ్స్కురా)'ను తయారు చేసినవారు ఇబ్నె అల్-హైతమ్.

ఇబ్నె అల్-హైతమ్ ప్రయోగాలు చేస్తున్నప్పుడు తరచుగా వాడిన పదం **'అల్-బైత్ అల్-ముత్లిమ్'**. దీనినే లాటిన్ భాషలో **Camera Oscura** గా అనువదించారు. దీని అర్థం చీకటి, ఏకాంత లేదా మూసి ఉంచిన గది.

ఒకరోజు ఇబ్నె హైతమ్ తన గదిలో ఉన్నప్పుడు కిటికీ తలుపులోని చిన్న రంధ్రం గుండా కాంతికిరణం వచ్చి ఎదురుగా ఉన్న గోడపై పడింది. అది గ్రహణ సమయంలో అర్ధచంద్రుని ఆకారంలో కనిపించే సూర్యబింబంలా ఉంది.

తరువాత ఈయన చేసిన ప్రయోగాల ద్వారా కాంతి సరళరేఖలో ప్రయాణిస్తుందని, ఏదైనా వస్తువుపై పడి, ఆ కాంతి ఒక సూక్ష్మమైన గుండ్రటి రంధ్రంగుండా వెళితే, అది వెలజల్లబడకుండా పోయి, ఎదురుగా సమాంతరంగా ఉండే తెల్లని ఉపరితలంపై తలక్రిందులుగా బొమ్మ పడుతుంది. ఈ రంధ్రం ఎంత చిన్నదైతే ప్రతిబింబం అంత స్పష్టంగా కన్పిస్తుంది.


2


3

**❷ 10వ శతాబ్దంలో ఇబ్నె అల్-హైతమ్ వ్రాసిన BOOK OF OPTICS నుండి**

ఏదైనా ఓ వస్తువుపై కాంతిని ప్రసరింప జేసినపుడు కాంతివంతమైన ఆ వస్తువునుండి కాంతి దాని వ్యతిరేక దిశలో అన్నివైపులా ప్రసరిస్తుంది. కాబట్టి కనిపించే వస్తువుకు ఎదురుగా మన కన్ను ఉంటే, ఆ వస్తువు ఏదైనా కాంతి ద్వారా, కాంతివంతమైతే ఆ వస్తువునుండి కాంతి కంటి ఉపరితలంపైకి వస్తుంది.

❸ 'శాంతిబాట' 2,3 సంచికలలో కన్ను గురించి తెలియజేశాము. మన కంటి రెటీనాపై చూసే దృశ్యం తలక్రిందులుగా పడుతుందని, ఆ తలక్రిందులుగా పడిన దృశ్యం, ఆప్టిక్ నరం ద్వారా మెదడుకు చేరి, అక్కడ ఆ దృశ్యం మరలా తిరగబడి మామూలుగా కనిపిస్తుంది. ఈ బొమ్మలో ఉన్నది కంటి యొక్క అనాటమీ - 13వ శతాబ్దంలో కమాలుద్దీన్ ఫారసీ చూపిన కంటి యొక్క అనాటమీ. ఈయన ఇబ్నె అల్-హైతమ్ ఐడియాపై ఆధారపడి పరిశోధనలు చేశారు.

### మనిషి కోతినుండి పరిణామం చెందాడనే

# డార్విన్ సిద్ధాంతం - శాస్త్రీయ వాస్తవం కాదు.

## అద్భుత మిశ్రమం - తల్లి పాలు

"మరియు (అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు) : **'మేము మానవునకు తన తల్లిదండ్రుల యెడల మంచితనంతో మెలగటం విధిగా జేశాము. అతని తల్లి అతనిని బలహీనతపై బలహీనతను సహిస్తూ (తన గర్భంలో) భరిస్తుంది. మరియు ఆ బిడ్డ చనుపాలు మాన్పించే గడువు రెండు సంవత్సరాలు. నీవు నాకు మరియు నీ తల్లిదండ్రులకు కృతజ్ఞుడవై ఉండు. నా వైపునకే నీవు మరలి రావలసి ఉన్నది" (ఖుర్'ఆన్ 31:14)**

పసిపాపకు పోషక అవసరాలను తీర్చడానికి మరియు అవకాశమున్న ఇన్‌ఫెక్షన్ల నుండి రక్షించడానికి తల్లిపాలు అనే పోల్చలేని మిశ్రమ పదార్థాన్ని అల్లాహ్ సృష్టించారు. తల్లిపాలలోని పోషక పదార్థాల సమతుల్యం సరియైన స్థాయిలో ఉంటుంది. పసిపాపకు సరిపోయే రూపంలో ఈ పాలు ఉంటాయి.

అంతేకాకుండా నరాల వ్యవస్థ అభివృద్ధి మరియు మెదడు కణాల పెరుగుదల త్వరితం కావడానికి ఉపయోగపడే పోషకాలతో తల్లిపాలు నిండి ఉంటాయి. పసిపిల్లల కొరకు నేటి టెక్నాలజీ ద్వారా తయారుచేసే కృత్రిమ ఆహారం - తల్లిపాల వంటి అద్భుత ఆహారాన్ని భర్తీ చేయలేదు.

తల్లిపాల వలన కలిగే లాభాల జాబితాలో ప్రతీరోజూ కొత్త విషయాలు చేరుతూనే ఉన్నాయి. ప్రత్యేకంగా ఉదరకోశ (రెస్పిరేటరీ) మరియు జీర్ణ వ్యవస్థలకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్ల నుండి పసిపాపలను తల్లిపాలు రక్షిస్తాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

ఇది ఎలా అంటే, తల్లిపాలలోని యాంటీబాడీస్ ప్రత్యక్షంగా ఇన్‌ఫెక్షన్లతో పోరాడతాయి.

ఇన్‌ఫెక్షన్లని ఎదుర్కొనే తల్లిపాలలోని ఇతర లక్షణాలు మేలు చేసే బాక్టీరియా (నార్మల్ ఫ్లోరా) ఉండటానికి అనువైన వాతావరణాన్ని ఏర్పరుస్తాయి. ఆ విధంగా హానికలిగించే పరాన్న జీవులు, వైరస్‌లు, బాక్టీరియాలకు అడ్డుగా నిలుస్తాయి. అంతేకాకుండా నిరూపితమైన మరో విషయం ఏమిటంటే, తల్లి పాలలోని అంశాలు అంటురోగ వ్యాధులకు వ్యతిరేకంగా ఇమ్యూన్ సిస్టమ్‌ని ఏర్పరచడమే కాకుండా దానిని సవ్యంగా పనిచేసేలా చేస్తాయి.

తల్లిపాలు ప్రత్యేకంగా తయారు చేయబడ్డాయి కనుక, పసిపిల్లలకు ఇది చాలా సులభంగా జీర్ణమయ్యే ఆహారం. తల్లి పాలలో పోషక విలువలు మెండుగా ఉండటమే కాకుండా, బేబీ యొక్క అతి సున్నితమైన జీర్ణవ్యవస్థచే అవి సులభంగా జీర్ణం కాబడతాయి. ఆ విధంగా వాటిని జీర్ణం చేసుకోవడానికి బేబీకి తక్కువ శక్తి సరిపోవడం వలన, మిగిలిన శక్తి శరీరం యొక్క ఇతర విధులు, పెరుగుదల, అవయవాల అభివృద్ధి కొరకు ఉపయోగపడుతుంది.

కొంతమంది పిల్లలు నెలలు నిండకుండానే పుడతారు. అలాంటి పిల్లలను ప్రసవించిన తల్లుల పాలలో ఆ పిల్లల అవసరానికి సరిపోయేలా ఎక్కువ మోతాదులో కొవ్వు, ప్రొటీన్, సోడియం, క్లోరైడ్ మరియు ఐరన్ ఉంటాయి.

ఇలాంటి పిల్లలలో 'కళ్ళు'కు సంబంధించిన విధులు చాలా బాగా అభివృద్ధి చెందేది తల్లిపాల వల్లనేనని తెలుసుకున్నారు. అంతేకాకుండా అటువంటి పిల్లలు ఇంటెలిజెన్స్ పరీక్షలలో బాగా రాణించారు.

తల్లి పాల వలన ఇంకా చాలా ఉపయోగాలున్నాయి.

పుట్టిన బిడ్డ అభివృద్ధికి సంబంధించిన వాటిలో అతి ముఖ్యమైనది తల్లి పాలు. ఇది వాస్తవం. ఎందుకంటే ఇందులో ఒమేగా-3 ఆయిల్ ఆల్ఫా లైనోలీక్ యాసిడ్స్ ఉంటాయి. ఇది మెదడుకు మరియు రెటీనాకు చాలా ముఖ్యమైన మిశ్రమపదార్థమే కాకుండా, కొత్తగా పుట్టిన పిల్లల దృష్ట్యా దీనికి చాలా గొప్ప ప్రాముఖ్యత ఉంది. ఒమేగా-3కి సహజమైన మరియు పరిపూర్ణమైన స్టోర్ తల్లిపాలు.

అంతేకాకుండా తల్లి పాలవలన దీర్ఘ కాలిక ప్రయోజనాలున్నాయని, అవి ఏమిటంటే బ్లడ్ ప్రెషర్‌పై మంచి ప్రభావాన్ని కలిగి ఉండి, గుండెపోటు సమస్యను తగ్గిస్తుందని బ్రిస్టల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు తెలియజేశారు. తల్లి పాలకు ఈ రక్షణ స్వభావం దానిలో ఉండే పోషక పదార్థాల నుండే పుడుతుందని కూడా శాస్త్రవేత్తలు తెలియజేశారు.

మెడికల్ జర్నల్ 'సర్క్యులేషన్'లో ప్రచురించిన పరిశోధనా ఫలితాలను బట్టి తల్లి పాల వలన పెరిగే బిడ్డలో గుండె సంబంధిత వ్యాధులు రావడం తక్కువని తెలుస్తుంది.

తల్లిపాలలో పోలీ అనుసాట్యురేటెడ్ ఫేటీ యాసిడ్ల పొడవాటి చైన్ ఉండటం వలన, అది ఆర్టెరీస్ గట్టి పడకుండా నిరోధిస్తుంది. తల్లిపాల ద్వారా పోషించబడే పిల్లలకు సోడియం తక్కువ అందుతుంది. ఈ సోడియంకు బ్లడ్ ప్రెషర్‌తో సంబంధముంది.

మరియు దీని ఫలితంగా బరువు అధికంగా పెరగకుండా, గుండెకు ఉపయోగకారిగా ఉంటాయి తల్లిపాలు.

అమెరికాలోని Cincinnati చిన్న పిల్లల హాస్పిటల్ మెడికల్ సెంటర్ టీమ్‌కి నాయకత్వం వహించిన డా. లిసా మార్టిన్, adiponectin అనే ప్రొటీన్ హార్మోన్ అధిక మోతాదులో తల్లిపాలలో ఉన్నట్లు కనుగొన్నారు. రక్తంలో అధిక మోతాదులో adiponectin ఉంటే హార్ట్ ఎటాక్ సమస్య తగ్గుతుంది.

హార్ట్ ఎటాక్‌కు ఎక్కువగా కారణమయ్యే స్థూలకాయం కలవారిలో adiponectin తక్కువ స్థాయిలో ఉంటుంది.

ఈ హార్మోన్ వలన స్థూలకాయ సమస్య తల్లిపాలతో పెరిగిన పిల్లలలో తక్కువగా ఉంటుందని తెలుసుకున్నారు. లెప్టిన్ అనే మరో హార్మోన్‌ను కూడా తల్లి పాలలో కనుగొన్నారు. ఇది fat metabolism లో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

శరీరంలో కొవ్వు ఉందని మెదడు సంకేతమిచ్చేది లెప్టిన్ అని నమ్ముతారు. డా. మార్టిన్ ప్రకటనను బట్టి, పసిప్రాయంలో తల్లిపాల నుండి గ్రహించబడిన ఈ హార్మోన్‌లు స్థూలకాయం, టైప్ 2 డయాబెటిస్ మరియు ఇన్సులిన్ నిరోధకశక్తి మరియు కరోనరీ ఆర్టెరీ మొదలైన వ్యాధుల సమస్యలను తగ్గిస్తాయి.

**తాజా ఆహారం గురించి వాస్తవాలు**

తల్లిపాలకు సంబంధించిన నిజాలు పైన చెప్పినవాటితో పూర్తయి పోలేదు. బిడ్డ పెరుగుతున్నప్పుడు, ఆ పెరిగే దశలను బట్టి, ఆ దశలకు సరిపోయే ఆహారం అవసరమౌతుంది. దానికి తగ్గట్టుగా పాలలోని పోషక పదార్థాలు ఈ ప్రత్యేక అవసరాలకు సరిపోయే విధంగా మారుతూ ఉండాలి. ఆ విధంగానే బిడ్డ ఎదుగుదలను బట్టి తల్లి పాలలో ఉండే పదార్థాలు మారుతూ ఉంటాయి.

తల్లిపాలు అన్ని సమయాలలో సరియైన ఉష్ణోగ్రత (వేడి)లో లభ్యమౌతాయి. మెదడు అభివృద్ధిలో ఇది కీలక పాత్ర వహిస్తుంది. ఎలా అంటే పాలు తనలో కలిగి ఉండే సుగర్ మరియు కొవ్వు (fat) వలన. దీనితో పాటు, కాల్షియం వంటి మూలకాలు బిడ్డ ఎముకల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహిస్తాయి.

'పాలు' అని పిలువబడుతున్నప్పటికీ, ఈ అద్భుత మిశ్రమ పదార్థంలో ఎక్కువ శాతం నీరే ఉంటుంది. ఇది చాలా ముఖ్యమైన అంశం. ఎందుకంటే ఆహారంతోపాటు, పసిపిల్లలకి నీటి రూపంలో ద్రవం కూడా కావాలి. తల్లిపాల కంటే పరిశుభ్రమైన నీరుగాని ఆహారపదార్థాలు గాని తయారుకాలేదు. తల్లి పాలలోని 90శాతం నీరు పరిశుభ్రమైన వాతావరణంలో బిడ్డ అవసరాన్ని తీరుస్తుంది.

**కొలోస్ట్రమ్**

కొలోస్ట్రమ్ అనేది బిడ్డకు జన్మనిచ్చాక ప్రారంభంలో తల్లి స్తన్యాల నుండి వచ్చే ద్రవం. సాధారణ తల్లి పాలకంటే, దీనిలో అధికంగా ప్రొటీన్లు, A - విటమిన్, సోడియమ్ క్లోరైడ్ మరియు యాంటీబాడీస్ (antibodies) ఉంటాయి. తక్కువ మోతాదులో కార్బోహైడ్రేట్లు, లిపిడ్లు మరియు పొటాషియం ఉంటాయి. అప్పుడే పుట్టిన బిడ్డ యొక్క జీర్ణవ్యవస్థ చాలా చిన్నదిగా ఉంటుంది. అటువంటి సమయంలో బిడ్డకు తక్కువ పరిమాణంలో ఎక్కువ పోషకాలున్న ఆహారం కావాలి. ఆ అవసరాన్ని కొలస్ట్రమ్ తీరుస్తుంది. బిడ్డకు జాండిస్ రాకుండా కాపాడుతుంది. తల్లి గర్భంలో ఉన్నప్పుడు, తల్లి రోగ నిరోధక శక్తే బిడ్డను కాపాడుతుంది. ప్రసవించాక, ఈ కొలస్ట్రమ్ వ్యాధికారకాల నుండి బిడ్డను కాపాడుతుంది.

**తల్లి పాలు మరియు ఇంటెలిజెన్స్**

ఇతర పిల్లల కంటే తల్లిపాలు త్రాగిన బిడ్డలోనే జ్ఞానాభివృద్ధి ఎక్కువగా ఉంటుందని శాస్త్రీయ పరిశోధనలు తెలియజేస్తున్నాయి. జేమ్స్ డబ్ల్యూ. ఆండర్సన్ (కెంటకీ యూనివర్శిటీ ఎక్స్‌పర్ట్) తల్లిపాలు త్రాగిన పిల్లలకు, కృత్రిమ ఆహారాన్ని తీసుకున్న పిల్లలకు మధ్య తులనాత్మక అధ్యయనం చేశారు.

తల్లిపాలు త్రాగి పెరిగిన పిల్లలలో ఐ.క్యూ. 5 పాయింట్లు ఎక్కువగా ఉందని తెలుసుకున్నారు. 6 నెలల వరకూ తల్లిపాలు త్రాగిన పిల్లలకు ఇంటెలిజెన్స్‌కు ప్రయోజనం కలుగుతుంది. 8 వారాల కంటే తక్కువ కాలం పాటు పాలు త్రాగినవారికి ఐ.క్యూ. ప్రయోజనం లేదు.

**తల్లిపాలు కాన్సర్‌ని ఎదుర్కొంటాయా?**

కాన్సర్ నుండి తల్లిపాలు కాపాడతాయని నిరూపించబడింది. ఈ విషయంపై ఎన్నో పరిశోధనా పత్రాలు ప్రచురించబడ్డాయి. అయితే ఇది ఎలా జరుగుతుందో, ఆ మెకానిజమ్ గురించి ఇంకా పూర్తిగా తెలుసు కోవలసి ఉంది.

లేబొరేటరీలలో జరిపిన పరీక్షల వలన తెలిసిన దేమిటంటే, తల్లిపాలలోని ప్రొటీన్ ఆరోగ్యంగా ఉండే కణాలకు నష్టం కలిగించకుండా కేవలం ట్యూమర్ కణాలనే చంపుతుంది స్వీడన్‌లోని లండ్ యూనివర్శిటీ క్లినికల్ ఇమ్యూనాలజీ ప్రొఫెసర్ Catharina Svanborg ఓ పరిశోధనా బృందానికి నాయకత్వం వహించారు. వీరే తల్లిపాల యొక్క ఈ అద్భుత రహస్యాలను కనుగొన్నారు.

తల్లిపాలు ఎన్నో రకాల కాన్సర్ల నుండి రక్షించడం ఓ అద్భుత పరిశోధనగా ఈ బృందం వర్ణించారు.

ప్రారంభంలో, కొత్తగా జన్మించిన పిల్లల ప్రేవుల నుండి మ్యూకస్ కణాలను తీసుకుని, వాటిని తల్లిపాలతో ట్రీట్ చేశారు. వారు గమనించింది ఏమిటంటే pneumococcus అనే బాక్టీరియా ద్వారా వచ్చే 'న్యూమోనియా' వ్యాధిని, తల్లిపాలు efficient గా ఆపడాన్ని గమనించారు.

**అల్లాహ్ నుండి అందిన ఈ బహుమతి - పోల్చలేని ఓ వరమే!**

తల్లిపాల యొక్క మరొక అద్భుత అంశమేమిటంటే, రెండు సంవత్సరాల పాటు తల్లి పాలు త్రాగితే అది బిడ్డకు చాలా ప్రయోజనకారి అవుతుంది. ఈ విషయం ఈ మధ్యకాలంలోనే సైన్స్ ద్వారా కనుగొనబడింది.

కాని ఈ విషయాన్ని అల్లాహ్ 1400 సంవత్సరాల క్రితమే క్రింది ఖుర్ఆన్ వాక్యం ద్వారా చెప్పారు :

**"పూర్తి రెండు సంవత్సరాల పాల గడువు పూర్తి చేయవలెనని కోరినట్లయితే, తల్లులు తమ పిల్లలకు పాలివ్వాలి ..."**

(ఖుర్ఆన్ 2:233)

ఇదే విధంగా, బిడ్డ అవసరాలకి అన్ని విధాల సరిపోయే సరియైన పోషకాలుండే పాలను, ఆ పాల ఉత్పత్తిని తల్లి నిర్ణయించలేదు. పాలలో వివిధ పోషక పదార్థాల స్థాయిని కూడా తల్లి నిర్ణయించలేదు. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కే తెలుసు. ప్రతీజీవి యొక్క అవసరాలు, ప్రతీజీవిపై చూపవలసిన కరుణ గురించి ఆయనకే తెలుసు. ఆయనే తల్లి శరీరంలో పాలను సృష్టించేది. కాబట్టి ఏదో అనుకోకుండా తయారు కాలేదు. ఈ సృష్టినంతటినీ ఓ పద్ధతిలో సృష్టించిన సృష్టికర్త ఉన్నాడు.

*Source :* Miraculous Mixture: Mother's Milk By **HARUN YAHYA**

| జ్ఞానం | నాస్తికుల / హేతువాదుల అజ్ఞానం పై ప్రత్యేక శీర్షిక | అజ్ఞానం |
|---|---|---|

జ్ఞానులుగా పిలుపించుకోబడే, స్వయంగా తాము జ్ఞానులమని తలపోసే వారిలోని అజ్ఞానాన్ని ప్రజల ముందుంచడానికే ఈ శీర్షికను ప్రారంభించామని తొలి సంచికలో తెలియజేసి, కొందరి జ్ఞానులలో నున్న అజ్ఞానాన్ని బయట పెట్టడం జరిగింది. నిజమైన జ్ఞానులెవరో, అజ్ఞానంతో నున్న జ్ఞానులెవరో ఉదాహరణ పూర్వకంగా వివరించడం జరిగింది. 'ఇస్లాం' పై కనీస జ్ఞానం లేకుండా ఇస్లాంపై విషపూరితలతో కూడిన ఓ పుస్తకాన్ని హేతువాది ఒకరు పబ్లిష్ చేశారు. పుస్తకంలోని అజ్ఞానాన్ని ఈ నెల మీ ముందుంచుతున్నాము.

పుస్తకం పేరు :

**ప్రపంచ ముస్లిం మేధావుల దృష్టిలో ఇస్లాం అంటే ...**

సంకలనం, అనువాదం : **క్రాంతికార్**

ఈ హేతువాదిగారి ఎడ్రస్ : 11-1-88, లెనిన్ నగర్, **ఖమ్మం** - 507001

ఫోన్ నంబర్ : (08742) - 223788

**పబ్లిషర్స్ :** హిమకర్ పబ్లికేషన్స్, 79-2-3, ప్రశాంతి ఎస్టేట్, తిలక్ రోడ్
**రాజమండ్రి** - 533 103,
ఫోన్స్: 0883-2466075, 2449846

క్రిందటి సంచికలో కేవలం పై పుస్తకం అట్టపై మరియు పుస్తక పరిచయ వాక్యాలలో ఉన్న అసత్యాలను ఖండిస్తూ, అసలు నిజాన్ని వివరించడం జరిగింది.

ప్రపంచంలో కొందరు వ్యక్తులు, ఖుర్'ఆన్ గ్రంథంపై అధ్యయనం చేయకుండానే, వారికి తోచిన అభిప్రాయాలను, కువిమర్శలను ప్రచురిస్తున్నారు.

ఇలాంటి అజ్ఞానులు వ్రాసిన వ్యాసాలను ఏరుకుని, వారిని ముస్లిమ్ మేధావులుగా చిత్రీకరించి వారి వ్యాసాలను ప్రచురించడాన్ని బట్టి, రచయిత 'క్రాంతికార్'గారి మూర్ఖత్వం బయటపడింది.

క్రాంతికార్ పుస్తకంలో ప్రచురించిన అబద్ధాలను, అజ్ఞానాన్ని ఎండగడుతూ, నిజాలను, ప్రామాణిక ఆధారాలను, ఇన్షా అల్లాహ్, వచ్చే సంచిక నుండి మీకు అందిస్తాము.

**ఈ క్రాంతికార్‌ని 'ఖమ్మం'లో ఫిబ్రవరి నెలలో అరెస్ట్ చేశారు. 2003 సంవత్సరంలో ఈయన వ్రాసిన పై పుస్తకంపై, అందులో వ్రాసిన అతని విషపు వ్రాతలపై తూర్పుగోదావరి జిల్లాలో ఎటువంటి నిరసన రాలేదు కాబట్టి, ఈసారి డైరెక్టుగా ఖమ్మంలోనే మరో విషపూరిత పుస్తకాన్ని 2 సంపుటాలతో ప్రచురించాడు.**

**ఖమ్మంలోని ముస్లిమ్ సోదరులందరూ ఆ పుస్తకాలను ముక్తకంఠంతో ఖండించి, సమైక్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.**

**ఎటువంటి హింసకు తావులేకుండా, శాంతియుతంగా నిరసన తెలిపిన ఖమ్మం ముస్లిమ్ సోదరులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాము.**

క్రాంతికార్‌ని అరెస్ట్ చేసిన విషయం, టివి5 స్క్రోలింగ్స్‌లోనూ, ద హిందూ అనే ఇంగ్లీష్ న్యూస్‌పేపర్‌లో రావడం జరిగింది. ఈ విషయం అసెంబ్లీ వరకూ వెళ్లినా సరే రాష్ట్రంలో చాలామందికి ఈ విషయం తెలియదు.

తూర్పుగోదావరి జిల్లాలో ఒక సంస్థ ముస్లిముల ముసుగులో ఖుర్'ఆన్ వాక్యాలను వక్రీకరిస్తూ వేరే మతధర్మం వారితో కుమ్మక్కై పుస్తకాలను ప్రచురించినా సరే ఎవరూ పట్టించుకోకపోవడంతో, ఈ జిల్లాయే ఉత్తమమని క్రాంతికార్ అనుకుని ఉంటాడు. అందుకని రాజమండ్రి పబ్లిషర్స్ ద్వారా అచ్చు వేయించాడు.

ఎటువంటి నిరసన రాకపోవడంతో, కొందరి ప్రముఖుల ఆశీస్సులతో, వారి ఆర్థిక సహకారంతో, నిషేధించబడిన డేనిష్ కార్టూన్లతో కూడిన పుస్తకాన్ని, ఈసారి ఖమ్మంలోనే ప్రచురించాడు. ఖమ్మంలో ఇంత సమైక్యంగా ముస్లిములు స్పందిస్తారని ఊహించి ఉండడు.

**ఇతను హేతువాద సంఘానికి ప్రెసిడెంట్.**

**హేతువాది అంటే ఎవరో ఇలాంటి వ్యక్తులకు నిజంగా అర్థం తెలుసా?**

**హేతువాదం (Rationalism)** అంటే,

1. Philosophy - The doctrine that knowledge is acquired by reason without resort to experience
2. Freethinking - The doctrine that reason is the right basis for regulating conduct

(http://wordnetweb.princeton.edu)

3. In epistemology and in its modern sense, **rationalism** is "any view appealing to reason as a source of knowledge or justification". In more technical terms it is a method or a theory "in which the criterion of the truth is not sensory but intellectual and deductive" (en.wikipaedia.org)
4. **మతంలోని ప్రకృత్యతీత విషయాలను సహేతుకంగా వివరించే పద్ధతి లేదా ఇతర విషయాలలో లాగ మత విషయంలో కూడా హేతువాదాన్ని తుది ప్రమాణంగా భావించడం, జ్ఞానానికి హేతువాదమే సత్యమైన పునాది అనే సిద్ధాంతం** (ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు, తెలుగు అకాడమీ)

ఖుర్'ఆన్ గ్రంథాన్ని అర్థం చేసుకుని, ఆ గ్రంథం ప్రకారం జీవించే **ముస్లిమ్‌ని మించిన హేతువాది ఎవరున్నారు?**

**ఖుర్'ఆన్ గ్రంథం ఓ సత్యాన్ని ముందు పెడుతుంది. ఆలోచించ మంటుంది. జ్ఞానాన్ని సంపాదించ మంటుంది. ముస్లిమ్ దగ్గర నిజముంది. కారణముంది.**

కాని నేడు 'హేతువాదులు'గా చెప్పుకునే వారికి అధ్యయనం, పరిశోధన అంటే ఏమిటో తెలిసినట్లు లేదు. ముస్లిమ్‌లను చూచి 'ఇస్లాం'ని అంచనా వేయడం **'మూర్ఖత్వం'** అనిపించు కుంటుందిగాని, **హేతువాదం అనిపించుకోదు.**

**అన్ని కాలాలలోనూ, అన్ని ప్రాంతాలలోనూ ఆచరించదగిన జీవన విధానాన్ని ఇస్లాం స్పష్టంగా వివరించింది. ఈ జీవన విధానం కంటే ఉన్నత జీవన విధానాన్ని చెప్పగలిగే జ్ఞానం హేతువాదులకు ఉంది అనుకుంటే అధ్యయనం, పరిశోధనల ద్వారా వారు నిరూపించి చూపాలి.**

కేవలం డిగ్రీలు సంపాదించినంత మాత్రాన మేధావులై పోతారా?

అంతర్జాతీయ ప్రమాణాలతో శాస్త్రీయ విజ్ఞానంపై పరిశోధన చేస్తున్న అనుభవం కలవారే, ఈ శీర్షికలో వ్యాసాలను అందించేది. అధ్యయనానికి, పరిశోధనకు కావాల్సిన ముఖ్యమైన అర్హతలు 1. నిజాయితీ 2. ఆసక్తి 3. సహనంతో కష్టపడటం 4. ఆయా విషయాలకి సంబంధించిన జ్ఞానం.

**సూర్యుని చుట్టూ గ్రహాలు దీర్ఘవృత్తాకార కక్ష్యలలో కాకుండా, మరో విధంగా తిరుగుతున్నాయని 'కెప్లర్' శాస్త్రవేత్త చెప్పాడని ఎవరైనా ఓ పుస్తకంలో వ్రాస్తే, నిజం తెలుసుకోకుండా కెప్లర్‌పై విమర్శలు చేసేస్తారా?**

ప్రస్తుతం హేతువాదుల జ్ఞానం అలాగే ఉంది.

ఓ విషయానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించకుండా, కొద్ది భాగంతోనే వ్యాఖ్యలు చేయడం అజ్ఞానం అని తెలుసుకుంటే, హేతువాది అని చెప్పుకోవడానికి కనీస అర్హత పొందుతారు.

ఖమ్మంలో **ఫౌండేషన్ ఫర్ సైన్స్, రేషనాలిజమ్, సెక్యులరిజమ్** స్థాపకుడుగా చెప్పుకుంటున్న మాజీ తీవ్రవాది, క్రాంతికార్ అలియాస్ మచ్చా లక్ష్మయ్య, ప్రజాస్వామిక విమర్శ గురించి మాట్లాడటం కన్నా హాస్యాస్పదమైన విషయం మరేముంటుంది?

ఒక మత ధర్మానికి చెందిన వారిని బాధపెట్టాలనే ఉద్దేశ్యంతో, డానిష్ న్యూస్ పేపర్లో కార్టూన్లు వేస్తే, సెక్యులర్ దేశాలు వాటిని నిషేధించాయి. అన్ని ధర్మాలను గౌరవించే ఇండియాలో నిషేధించబడిన ఆ కార్టూన్లను ప్రచురించి, సెక్యులరిస్ట్ అని చెప్పుకోవడం క్రాంతికార్‌కి సిగ్గుగా అనిపించడం లేదంటే, అతను మోసగాడైనా అయిఉండాలి లేదా మానసిక ఆరోగ్యం సరిగా లేనివాడైనా అయిఉండాలి.

**మన భారతదేశ చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తి, డెమోక్రసీ గురించి మాట్లాడుతున్నాడు.**

ఓ విషయాన్ని ఎలా అధ్యయనం చేయాలో, ఎలా పరిశోధించాలో తెలియని వ్యక్తి, కనీస శాస్త్రీయజ్ఞానం కూడా లేని అజ్ఞానాంధకారంలో తిరుగాడే **క్రాంతికార్ నేటి ఆధునిక హేతువాది** (Rationalist).

ఇలాంటి వ్యక్తిని హేతువాద సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నుకున్నారంటే, ఆ సంఘ సభ్యుల యొక్క విజ్ఞత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇతని గురించి తెలుసుకుని సిగ్గుతో తమ తలలను దించుకుంటారో, లేక మూర్ఖంగా తాము చేసిన పనిని సమర్థించు కుంటారో, వారి విజ్ఞతకే వదిలేద్దాం!

జ్ఞానం కలవాడు వినయంతో ఒద్దికగా ఉంటాడు. జ్ఞానినని అందరికీ చెప్పుకోవలసిన దౌర్భాగ్యం జ్ఞానికి ఉండదు. మానసిక ఆరోగ్యం బాగున్న వారెవరైనా జ్ఞానిని గుర్తిస్తారు.

**ప్రస్తుతం జ్ఞానులమని చెప్పుకుంటూ సంఘాలు నడిపే వారు, నేతి బీరకాయ వంటి వారు.**

**ప్రస్తుతం హైదరాబాద్‌లో కర్ఫ్యూ నడుస్తుంది. శాంతిభద్రతల దృష్ట్యా మన ప్రభుత్వం కర్ఫ్యూ విధించిందే తప్ప, అక్కడి ప్రజానీకానికి ఇబ్బందులు కలుగ జేయాలనే ఉద్దేశ్యంతో కాదని భారతీయులందరికీ తెలుసు.**

**ఈ వ్యాసాన్ని వ్రాసే సమయంలో ఓ దినపత్రికలో ఒక సంఘటన చదవడం జరిగింది. కర్ఫ్యూ అమలులో ఉన్నప్పుడు, రాత్రిపూట తాగుబోతు భర్త కొట్టబోతుంటే బయటకి పరుగెట్టుకు వచ్చిన మహిళను, పోలీసులు లాటీలతో బాదారని, ఆ బాదడంలో ఆమె తల పగిలిందని, అది చూసిన ప్రజలు పోలీసులపై తిరగబడ్డారని తెలిసింది. ఈ కర్ఫ్యూ వలన నిత్యావసర వస్తువులు అందుబాటులో లేక, త్రాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు.**

**ఈ ఇబ్బందులు కొన్ని రోజులే ఉంటాయి. శాంతిభద్రతల సమస్య లేదని నమ్మకం కుదిరాక కర్ఫ్యూ ఎత్తి వేస్తారు.**

**అయితే ఈ కర్ఫ్యూ విషయాన్నే ఎత్తి చూపించి, భారతదేశ చట్టంలో మానవీయత లేదని, పోలీసుల చేతిలో అమాయక మహిళలు హింసకు గురవుతున్నారని, అక్కడ ప్రజలకు బయటకు వచ్చే స్వేచ్ఛ లేదని, త్రాగడానికి నీరు కూడా లేకుండా చేశారని, భారతదేశ చట్టం నిరంకుశమైనదని చెబుతూ ఈ కర్ఫ్యూకి సంబంధించిన ఫొటోలను, న్యూస్ పేపర్లను చూపించి నమ్మించాలని ప్రయత్నిస్తే, అమాయకులైన విదేశీయులు నమ్ముతారేమో గాని, జ్ఞానం ఉన్నవారెవరూ నిజానిజాలు తెలుసుకోకుండా నమ్మరు.**

**ఇలాంటి కర్ఫ్యూలు మనదేశంలో చాలాసార్లు, చాలా చోట్ల విధించారు. ఇలా విధించడం కూడా భారతదేశ చట్టప్రకారమే జరిగింది.**

**ఇలాంటి కర్ఫ్యూల విషయాలన్నింటిని సేకరించి, భారతదేశానికి చెడ్డపేరు తీసుకురావాలని ఎవరైనా ఓ పుస్తకాన్ని వ్రాస్తే, అది నిజమవుతుందా?**

**మరి భారతదేశం చట్టంలో కర్ఫ్యూ విధించడానికి అనుమతి లేదా? అని అడగవచ్చు. నిజమే ఉంది. కాని అది ఓ ప్రత్యేక సందర్భానికి సంబంధించింది అని చెబుతాం. కర్ఫ్యూ అనేది శాంతిభద్రతలను తిరిగి నెలకొల్పడానికేగాని, అది నిరంకుశత్వం ఎంతమాత్రం కాదు.**

అదే విధంగా ఖుర్‌ఆన్‌లో కొన్ని సంధర్భాలలో దుర్మార్గులను శిక్షించడానికి, దౌర్జన్యాలను ఆపడానికి కొన్ని ఆదేశాలుంటాయి. వాటి సందర్భాలను తెలుసుకోకుండా, ఖుర్‌ఆన్‌లో చాలాచోట్ల ఈ విషయాలున్నాయి, ఆ విషయాలున్నాయని ఎవరో చెబితే, అవి ఏ సందర్భానికి చెందినవో కనీసం అర్థం చేసుకోకుండా, అవే మాటలను వీరు మరొకరికి చెప్పడం, వారు పుస్తకాలు వ్రాసేయడం చేస్తున్నారు.

ఇలాంటివాటిని అధ్యయనం చేయకుండా, దుష్ప్రచారం చేయడమే, హేతువాదమని అనుకుంటే అది వారి ఇష్టం. కాని హేతువాదం ముసుగులో అసత్యాలతో ఇస్లామ్‌ని అవహేళన చేస్తూ ఉంటే, వారి అజ్ఞానపు కాలుష్యంలో ప్రజలు పడిపోకుండా, వాటిని ఖండిస్తూ ప్రజలకు నిజం తెలపడానికి, ఇన్షా అల్లాహ్, చట్టపరిధిలో మా ప్రయత్నాలు మేము చేస్తాం. ముస్లిములుగా అది మాపై నున్న బాధ్యత.

ఈ హేతువాదుల వలే ఎవరో చెప్పిన అబద్ధపు మాటలను నమ్మి, ముస్లిములపై మరియు ఇస్లామ్‌పై ద్వేషాన్ని పెంచుకున్న ఓ రాజకీయ నాయకుడు, తన ద్వేషాన్ని మరింతగా పెంచుకుందామని ఖుర్‌ఆన్ గ్రంథాన్ని అధ్యయనం చేశాడు. సత్యాన్ని తెలుసుకున్నాడు. పశ్చాత్తాపపడ్డాడు. (వివరాలకు ప్రక్క పేజీ చూడండి.)

## స్విట్జర్‌లాండ్‌లో మస్‌జిద్ మినార్లకు వ్యతిరేకంగా గత సంవత్సరం వరకూ తీవ్ర ఉద్యమాన్ని చేపట్టిన ప్రముఖ రాజకీయ నాయకుడు Daniel Streich ఇప్పుడు ఇస్లామ్‌ని ఎందుకు స్వీకరించారు?

# మినార్లకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి, ఇప్పుడు యూరప్‌లోనే సుందరమైన మస్‌జిద్‌ను స్విట్జర్‌లాండ్‌లో నిర్మించాలని ఎందుకు నిర్ణయించుకున్నాడు?

స్విస్ ప్రముఖ రాజకీయ నాయకుడు Daniel Streich గురించి చాలామందికి తెలిసే ఉంటుంది. స్విట్జర్‌లాండ్‌లో మస్‌జిద్‌లపై ఉండే మినార్లకు వ్యతిరేకంగా ప్రచారం చేసి ప్రపంచ ప్రఖ్యాతి పొందాడు.

స్విస్ పీపుల్స్ పార్టీ (SVP) సభ్యునిగా సుపరిచితమైన రాజకీయ నాయకుడే కాకుండా, మస్‌జిద్‌ల మినార్లపై నిషేధం విధించాలని, స్విట్జర్‌లాండ్‌లో మస్‌జిద్‌లను మూయించాలని ఉద్యమం నడిపిన వ్యక్తి ఇతడు.

డానియల్ ఇస్లాం స్వీకరించినట్లు చేసిన ప్రకటనపై స్విస్ రాజకీయాలలో కలకలం మొదలైంది. మస్‌జిద్ మినార్ల కట్టడాన్ని నిషేధించాలని పనిచేసేవారిని, ఓ కుదుపు కుదిపింది ఈ ప్రకటన.

దేశంలో ఇస్లామ్‌కి వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేసి, ప్రజలలో ఇస్లాం పట్ల ఆగ్రహం, తిరస్కారం కలిగేలా వారి హృదయాలలో విషాన్ని నాటాడు. ఆ విధంగా మస్‌జిద్‌ల మినార్లపై మరియు మత బోధకులపై ప్రజలలో వ్యతిరేక భావం కలగడానికి మార్గం సుగమం చేశాడు.

కాని ఇప్పుడు అతడు అల్లాహ్‌కి విధేయుడు (ముస్లిమ్) అయ్యాడు. ఇస్లామ్‌పై అతనికున్న వ్యతిరేక ఆలోచనలు చివరకు ఆ ధర్మానికి దగ్గరగానూ, ఇస్లామ్‌ని స్వీకరించేలా చేశాయి. ఇంతకు పూర్వం తాను చేసిన దానికి, ఇప్పుడు సిగ్గుపడుతున్నారు. అంతేకాకుండా మొత్తం యూరప్‌లోనే అతి సుందరమైన మస్‌జిద్‌ను స్విట్జర్‌లాండ్‌లో నిర్మించే ప్రయత్నంలో ఉన్నారు.

ఆసక్తికరమైన విషయమేమిటంటే, స్విట్జర్‌లాండ్‌లో ప్రస్తుతం నాలుగు మస్‌జిద్‌లు మాత్రమే ఉండగా, అక్కడ 5వ మస్‌జిద్ కట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు ఈ సోదరుడు. ఇస్లాంపై విషప్రచారం చేసినందుకు అల్లాహ్‌నుండి పాపక్షమాపణను కోరుకుంటున్నాడు.

**స్విట్జర్‌లాండ్‌లో ముస్లిమ్‌ల జనాభా కేవలం 4 లక్షలు.**

ముస్లిముల సంక్షేమం కొరకు పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ IPO అధ్యక్షులు అబ్దుల్ మజీద్, ఇస్లాం గురించి తెలుసుకోవాలనే కోరిక యూరోపియన్లకు ఉందని తెలియజేస్తున్నారు. డేనియల్ విషయంలో కూడా అదే జరిగిందని చెప్పారు.

డానియల్ తన ఉద్యమంలో భాగంగా, ఇస్లామ్ కఠినమైనదని చెప్పాలని అనుకున్నాడు. పవిత్ర ఖుర్‌ఆన్‌ని అధ్యయనం చేస్తూ, ఇస్లామ్‌ని అర్థం చేసుకోవడం ప్రారంభించాడు. కఠినమైనదని చెప్పాలనుకున్నాడు, కాని జరిగింది మరొకటి.

స్విట్జర్‌లాండ్‌లో మినార్ల నిషేధంపై ఓటింగ్ జరిగింది. ఆ ఓటింగ్‌లో 42.5 శాతం మంది మినార్లకు అనుకూలంగానూ, 57.5 శాతం మంది మినార్ల నిషేధాన్ని సమర్థిస్తూ ఓటింగ్ చేశారు. అక్కడి ముస్లిముల జనాభా కేవలం 6 శాతమే. కేవలం 6 శాతం మంది ముస్లిములకు మద్దతుగా 42.5 శాతం వారు ఓట్లు వేశారంటే, అది గొప్పవిషయమే!

మినార్లపై నిషేధం మరియు ఇస్లామీయ ఆచారాలు ప్రజలను ఇస్లామ్ వైపు ఆకర్షించేలా చేస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఈయన స్విస్ పీపుల్స్ పార్టీలో ముఖ్యమైన సభ్యుడే కాకుండా పార్టీ పాలసీ నిర్ణయంలో కీలకమైన వ్యక్తి. పార్టీలో ఎప్పుడూ ప్రముఖ పాత్ర వహించేవాడు. మినార్లపై నిషేధం తదితర విషయాలు రాజకీయ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని చేసినవే.

క్రైస్తవ కుటుంబంలో పుట్టిన డేనియల్ స్ట్రీచ్ ఇస్లామ్‌పై బురద చల్లడానికి అవసరమైనన్ని విషయాలను మాత్రమే తెలుసుకున్నాడు. ఖుర్‌ఆన్ గురించి మాట్లాడే నేటి క్రైస్తవుల జ్ఞానం కూడా ఎవరో చెప్పిన విషయాలపై ఆధారపడినదే గాని, అది స్వయంగా వారు అధ్యయనం చేయడం ద్వారా లభించిన జ్ఞానం కాదు.

బైబిల్‌ని చదువుతూ తరచుగా చర్చ్‌కి వెళ్లే వాడినని, కాని ఇప్పుడు పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథాన్ని చదువుతూ, రోజూ 5 సార్లు నమాజ్ చేస్తున్నానని డేనియల్ స్ట్రీచ్ చెబుతున్నారు.

ఆయన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి, తాను ఇస్లాం స్వీకరించిన విషయాన్ని తెలియజేశారు.

ఇస్లామ్‌లో జీవిత సత్యాన్ని తెలుసుకున్నానని, అది క్రైస్తవత్వంలో కనుగొన లేకపోయానని స్ట్రీచ్ చెప్పారు.

**ఏ దేశ చట్టమైనా మినార్లను నిషేధించవచ్చేమోగాని, మనుష్యుల ఆలోచనలని మరియు వారి హృదయాలను నిషేధించలేదు!**

డానియల్ ఇస్లాం స్వీకరించిన నిజాన్ని జీర్ణించుకోలేని కొందరు ఇంటర్‌నెట్‌లో భిన్న కథనాలను వ్రాస్తున్నారు. వాటి ప్రకారం, డేనియల్ 2 సంవత్సరాల క్రితమే ఇస్లాం స్వీకరించినా సరే, ఈ మధ్యనే ప్రకటించాడని.

డేనియల్ ఎప్పుడు ఇస్లామ్ స్వీకరించినా సరే, ఆయన ఖుర్‌ఆన్ గ్రంథాన్ని అధ్యయనం చేసి, అది సత్యమని తెలుసుకోవడం, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం మాత్రం వాస్తవం. దానిని ఎవరూ ఖండించలేరు.

ఎంత ఎక్కువ ద్వేషంతో 'ఇస్లాం' ధర్మాన్ని అధ్యయనం చేస్తారో, అంతే సులభంగా వారు సత్యాన్ని కనుగొని, అల్లాహ్‌పై అచంచల విశ్వాసాన్ని ఏర్పరచుకుంటున్నారు. ఇది ఈనాటి కొత్త విషయం కాదు. **ఇది చారిత్రక సత్యం.** అందువల్లనే ఎక్కడ సత్యాన్ని తెలుసుకోవలసి వస్తుందోనని ఖుర్‌ఆన్‌ని అధ్యయనం చేయడానికి దుష్ప్రచారకులు భయపడుతున్నారు.

**అంతిమ విజయం మరియు శాశ్వత విజయం సత్యానిదే.**

***Source : Internet***

# ధర్మ సందేశ ప్రచారం - 4

'శాంతిబాట' మాసపత్రికలోని విషయాలు ధర్మసందేశ ప్రచారంలో బాగా ఉపయోగపడుతున్నాయని చెబుతూ, 'శాంతిబాట టీమ్'ని ప్రోత్సహిస్తూ 'దావత్'పై ప్రత్యేకమైన శీర్షికను కూడా అందివ్వమని కొందరు సోదరులు కోరారు. 'శాంతిబాట'లోని విషయాలు - ప్రపంచంలోని ఎంతో మంది ముస్లిం సోదరులు చేసిన కృషికి ఫలితం. వారందరికీ అల్లాహ్ శ్రేయోశుభాలను అనుగ్రహించు గాక! (ఆమీన్). నేడు సందేశ ప్రచారంలో ఎన్నో కొత్త పోకడలు వచ్చాయి. ప్రవక్త(స)వారి సాంప్రదాయానికి దూరంగా ఈ కార్యక్రమాలు పోతుండటం చూసి, ఆవేదనతో ఈ శీర్షికను ప్రారంభించాము.

| దావత్ | ముఖ్యోద్దేశ్యం |
|---|---|

## ప్రజలను అల్లాహ్ మార్గం వైపుకు ఎందుకు పిలవాలి?

(ప్రజలకు దావత్ ఎందుకివ్వాలి?)

## మనం ధర్మంగా బ్రతికితే చాలదా?

## ధర్మ ప్రచారం చేయాలా? అది తప్పనిసరా?

అని ఎవరైనా అడిగితే, అది **మన బాధ్యత** అని సమాధానం చెబుతాం. నిజమే! అల్లాహ్ మనపై ఉంచిన బాధ్యతను నిర్వర్తించాలనుకోవడం మంచి విషయమే! కాని ఆ బాధ్యతను అల్లాహ్ చెప్పినట్లు కాకుండా మనకు తోచిన విధంగానే చేయాలని అనుకోవడం 'అల్లాహ్'కు విధేయత చూపినట్లు అవుతుందా?

ఇక్కడ రెండు ముఖ్య విషయాలున్నాయి :

1. **అల్లాహ్ ఆదేశాలను శిరసావహించి ధర్మ ప్రచారం చేయడం**
2. **ధర్మ ప్రచారాన్ని అల్లాహ్ చెప్పిన విధంగానే చేయడం**

రెండవది చేయడానికి ఒప్పుకోకపోతే, అసలు దావత్ చేయవలసిన అవసరమేమిటి?

ఈ శీర్షికను ప్రారంభించిన దగ్గరనుండి, కొంతమంది సోదరులు 'దావత్' విషయంలో మా పాలసీ ఇలా అని, కాదు మా పాలసీ అలా అని మరి కొందరూ చెబుతున్నారు. కాని అందరి విధానమూ ఒక్కటే కావాలని, అది ఖుర్'ఆన్ మరియు సున్నత్ వెలుగులోనే ఉండాలని ఆలోచించడం లేదు. ఇక ఆ విషయం వారి విజ్ఞతకే వదిలేసాం.

### దావత్ :

'దావత్' గురించి ఓ సోదరి డా. నోర్లెయిన్ చక్కగా వివరించారు. ఆమె తన పుస్తకంలో వివరించిన కొన్ని ముఖ్యవిషయాలను పాఠకుల ఉపయోగార్థం అందిస్తున్నాము.

'ఇస్లాం' సర్వమానవాళికి పరిపూర్ణ ధర్మమని (5:3), వాస్తవానికి ఇది అల్లాహ్‌కు సమ్మతమైన ధర్మమని (3:19), అయినప్పటికిని చాలామందికి తెలియదని (12:40, 30:30) ఖుర్'ఆన్ గ్రంథం ద్వారా తెలుస్తుంది.

అల్లాహ్ తన దయతో విశ్వాసులను సత్యంవైపు మరలేలా చేశారు(2:213).

వాస్తవానికి ముస్లిములు చాలా అదృష్టవంతులు. ఎందుకంటే అల్లాహ్ వారికి సన్మార్గాన్ని చూపారు. ముస్లిమ్‌లను ఈ శాంతి ధర్మంవైపు నడిపించిన అల్లాహుతాలాకు కృతజ్ఞతగా వారు 'దావత్ ఇవ్వవలసి ఉంది.

### 1. దావత్ - అల్లాహ్ యొక్క ఆదేశం

> **వివేకంతోనూ, మంచి ఉపదేశంతోనూ నీ ప్రభువు, పోషకుని మార్గం వైపునకు ఆహ్వానించు** మరియు వారితో ఉత్తమ రీతిలో వాదించు. నిశ్చయంగా, నీ ప్రభువుకు తన మార్గం నుండి భ్రష్టుడైన వాడెవడో తెలుసు. మరియు మార్గదర్శకత్వం పొందిన వాడెవడో కూడా ఆయనకు బాగా తెలుసు (ఖుర్'ఆన్ 16:125)

### 2. దావత్ - ప్రవక్త(స)వారి సాంప్రదాయం

ఖుర్'ఆన్ గ్రంథంలోని సూరహ్ అల్-అహ్‌జాబ్‌లో 45,46 ఆయత్‌లను గమనించండి :

> "ఓ ప్రవక్తా! నిశ్చయంగా మేము, నిన్ను సాక్షిగా, **శుభవార్త అందజేసేవానిగా** మరియు **హెచ్చరిక చేసేవానిగా** పంపాము! మరియు ఆయన అనుమతితో, **అల్లాహ్ వైపునకు పిలిచేవానిగా** మరియు ప్రకాశించే దీపంగానూ (చేసి పంపాము)!

సూరహ్ యూసుఫ్‌లోని మరో ఆయత్ *:*

> (వారితో) అను : "**ఇదే నా మార్గం. నేనూ మరియు నన్ను అనుసరించే వారూ, నిశ్చిత జ్ఞానంతో మిమ్మల్ని అల్లాహ్ వైపునకు పిలుస్తున్నాము.** మరియు అల్లాహ్ సర్వలోపాలకు అతీతుడు మరియు నేను ఆయనకు సాటి కల్పించే వారిలోని వాడను కాను!" (ఖుర్'ఆన్ 12:108)

పై వాక్యాలను బట్టి 'అల్లాహ్ మార్గం వైపు పిలవడం' సున్నత్ అని తెలుస్తుంది.

### ప్రవక్త(స) సాంప్రదాయం ప్రకారం అల్లాహ్‌ను సేవించుకునే మార్గాలలో ఉత్తమ మార్గం - దావత్

'అల్లాహ్ మార్గం వైపు పిలవడం', మరియు అలా పిలిచేవారికి సహకరించడం అంటే 'అల్లాహ్'కు మనం చేసే సేవను వ్యక్త పరచడమే.

"నిశ్చయంగా, అల్లాహ్ యొక్క దాసులలో **జ్ఞానం గలవారు మాత్రమే ఆయనకు భయపడతారు.** నిశ్చయంగా అల్లాహ్ సర్వశక్తిమంతుడు, క్షమాశీలుడు" (ఖుర్'ఆన్ 35:28)

అల్లాహ్ మెప్పుకోసం మనం నిజాయితీగా ఈ పనిచేస్తే, మన జీవితాలు భాగ్యవంతమౌతాయి. ఈ విధంగా చేసేవారిని క్రింది ఖుర్'ఆన్ ఆయత్‌లో అల్లాహ్ మెచ్చుకుంటున్నారు.

"మీరే మానవజాతి (హితం) కొరకు నిలబెట్టబడిన ఉత్తమ సమాజం వారు. మీరు మంచిని ఆదేశించే (బోధించే)వారు మరియు **చెడును నిషేధించే (నిరోధించే)వారు** మరియు మీరు అల్లాహ్ యందు విశ్వాసం కలిగి ఉన్నవారు ...."(ఖుర్'ఆన్ 3:110)

**"అల్లాహ్ వైపునకు పిలిచి మంచి పనులు చేసి, నేను ముస్లిమ్‌ను అని ప్రకటించే వ్యక్తిమాట కంటే మంచిమాట మరెవరిది కాగలదు" (ఖుర్'ఆన్ 41:33)**

అబ్దుల్లా(రజి) ఉల్లేఖనం. ముహమ్మద్(స)వారు చెప్పారు: ఇద్దరి వ్యక్తుల స్థితిని తప్ప మరెవ్వరి వలే ఉండాలని కోరుకోకండి. ఎవరికైతే అల్లాహ్ ఐశ్వర్యాన్ని ప్రసాదించాడో మరియు అతడు దానిని సన్మార్గంలో ఖర్చుపెట్టాడో ఆ వ్యక్తి స్థితిని, మరియు ఎవరికైతే అల్లాహ్ ధార్మిక జ్ఞానాన్ని (ఖుర్'ఆన్ మరియు సున్నత్ జ్ఞానాన్ని) ఇచ్చాడో మరియు అతడు దాని ప్రకారంగానే తీర్పునిస్తాడో మరియు ఇతరులకు దానిని బోధిస్తాడో అతని స్థితిని. **(సహీహ్ బుఖారీ, హదీస్ నెం. 7316, సంపుటి 9)**

## 4. దావత్ - సాఫల్య మార్గం

అల్లాహ్ మార్గం వైపు పిలవడం సాఫల్య మార్గమని క్రింది ఆయత్‌లు తెలియజేస్తున్నాయి.

మీలో ఒక వర్గం, (ప్రజలను) మంచి మార్గం వైపునకు పిలిచేదిగా, మంచిని ఆదేశించే(బోధించే)దిగా మరియు చెడును నిషేధించే (నిరోధించే)దిగా ఉండాలి. మరియు అలాంటివారు, వారే సాఫల్యం పొందేవారు. (ఖుర్'ఆన్ 3:104)

అబూహురైరా (రజి) గారి ఉల్లేఖనం. అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పారు: "ఎవరైతే సన్మార్గం వైపు పిలిచాడో, ఆ మార్గాన్ని అనుసరించే వారికి లభించే ప్రతిఫలం (అతనికీ)లభిస్తుంది, వారి ప్రతిఫలంలో ఏ విధమైన తగ్గుదల లేకుండా, ఎవరైతే చెడు వైపు పిలిచాడో అతడు ఆ పాపాన్ని మోయవలసి ఉంది ఆ పని చేసిన వారి వలే, వారి పాపాల్లో ఏ విధమైన తగ్గుదల లేకుండా" **(సహీహ్ ముస్లిమ్, 6804, సంపుటి 7, 47వ పుస్తకం - కితాబుల్ ఇల్మ్, అధ్యాయం 6)**

## మంచిని బోధించడం, చెడును నిరోధించడం మన బాధ్యత

క్రింది ఆయత్‌లో అల్లాహ్ ఎవరిని కరుణిస్తారో చెప్పబడింది :

"మరియు విశ్వాసులైన పురుషులు మరియు విశ్వాసులైన స్త్రీలు ఒకరి కొకరు స్నేహితులు. **వారు మంచిని ఆదేశిస్తారు (బోధిస్తారు) మరియు చెడునుండి నిషేధిస్తారు (వారిస్తారు)** మరియు నమాజ్‌ను స్థాపిస్తారు మరియు విధిదానం (జకాత్) చెల్లిస్తారు మరియు **అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు. ఇలాంటి వారినే అల్లాహ్ కరుణిస్తాడు.** నిశ్చయంగా అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేచనాపరుడు (ఖుర్'ఆన్ 9:71)

అల్లాహ్ కరుణ లేకుండా స్వర్గం లభించదు కాబట్టి, ఆయన కరుణ పొందాలంటే ఏం చేయాలో పై వాక్యం స్పష్టం చేస్తుంది.

క్రిందటి సంచికలో ఈ విషయంపై రెండు హదీస్‌లను 7వ సంచికలో అందిస్తామని చెప్పడం జరిగింది. **అవి :**

حَدَّثَنَا أَحْمَدُ بْنُ مَنِيعٍ :حَدَّثَنَا يَزِيدُ بْنُ هَارُونَ : حَدَّثَنَا
إِسْمَاعِيلُ بْنُ أَبِي خَالِدٍ عَنْ قَيْسِ بْنِ أَبِي حَازِمٍ ، عَنْ أَبِي
بَكْرٍ الصِّدِّيقِ أَنَّهُ قَالَ : يَا أَيُّهَا النَّاسُ! إِنَّكُمْ تَقْرَأُونَ هَذِهِ
الْآيَةَ : ﴿يَٰٓأَيُّهَا الَّذِينَ ءَامَنُوا۟ عَلَيْكُمْ أَنفُسَكُمْ لَا يَضُرُّكُم
مَّن ضَلَّ إِذَا اهْتَدَيْتُمْ﴾ [المائدة ١٠٥]، وَإِنِّي سَمِعْتُ
رَسُولَ اللهِ ﷺ يَقُولُ : ((إِنَّ النَّاسَ إِذَا رَأَوُا الظَّالِمَ فَلَمْ
يَأْخُذُوا عَلَى يَدَيْهِ أَوْشَكَ أَنْ يَعُمَّهُمُ اللهُ بِعِقَابٍ مِنْهُ)).

అబూబకర్ సిద్దీఖ్(రజి)వారు చెప్పారు : మీరు ఈ ఆయత్‌ను చదువుతారు, *"ఓ విశ్వాసులారా! మీ స్వయానికి మీరు బాధ్యత వహించండి. మీరు సన్మార్గంలో ఉంటే, మార్గభ్రష్టులైన వారు మీకు ఎలాంటి హాని చేయలేరు. మీరంతా అల్లాహ్ వైపునకే మరలిపోవలసి ఉంది. అప్పుడు ఆయన మీరేమి చేస్తూ ఉండేవారో మీకు తెలియజేస్తాడు."* అల్లాహ్ సందేశహరులు(స) చెబుతుండగా నేను విన్నాను, **"ఎప్పుడైతే ప్రజలు చెడు చేసేవానిని చూసి, వారు అతనిని చేతితో ఆపరో, త్వరలో అల్లాహ్ వారందరినీ తన శిక్షలో చుట్టివేస్తాడు"** **(తిర్మిదీ, సహీహ్ హదీస్ నెం. 2168, సంపుటి 4, 31-అల్‌ఫితన్, 8వ అధ్యాయం)**

---

حَدَّثَنَا قُتَيْبَةُ : حَدَّثَنَا عَبْدُ الْعَزِيزِ بْنُ مُحَمَّدٍ عَنْ عَمْرِو بْنِ
أَبِي عَمْرٍو، وَعَبْدِ اللهِ الْأَنْصَارِيِّ، عَنْ حُذَيْفَةَ بْنِ الْيَمَانِ
عَنِ النَّبِيِّ ﷺ قَالَ : ((فَالَّذِي نَفْسِي بِيَدِهِ لَتَأْمُرُنَّ
بِالْمَعْرُوفِ وَلَتَنْهَوُنَّ عَنِ الْمُنْكَرِ أَوْ لَيُوشِكَنَّ اللهُ أَنْ يَبْعَثَ
عَلَيْكُمْ عِقَابًا مِنْهُ ثُمَّ تَدْعُونَهُ فَلَا يَسْتَجِيبُ لَكُمْ)).

హుధైఫా బిన్ యమన్ (రజి) ఉల్లేఖనం. ప్రవక్త(స) చెప్పారు: **"నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆయన సాక్షి మీరు తప్పనిసరిగా మంచిని ఆదేశించాలి మరియు చెడును ఆపాలి లేకపోతే నిశ్చయంగా అల్లాహ్ మీపై తనవైపు నుండి శిక్ష పంపుతాడు. మరియు మీరు ప్రార్థిస్తారు కాని మీ వేడుకోలు ఆమోదించబడవు." (తిర్మిదీ, హసన్ హదీస్ నెం. 2169, సంపుటి 4, 31-అల్‌ఫితన్, 9వ అధ్యాయం)**

**కాబట్టి ఇస్లామ్‌కి సంబంధించి అభ్యంతరకరమైన విషయంగాని, చెడుగాని 'శాంతిబాట టీమ్'కి కనిపిస్తే వెంటనే దానిని ఆపే ప్రయత్నం మా పరిధిలో ఇన్షా అల్లాహ్ చేస్తాం. అల్లాహ్ పంపే శిక్షలో మేము భాగస్వాములం కాదలుచుకోలేదు.**

కాబట్టి జమియత్‌ల నాయకులు (అమీర్) తమ అధికార పరిధిలో నుండే ప్రాంతాల్లో ఇస్లాం విషయంలో అభ్యంతరకరమైన పనులుగాని, చెడుగాని జరుగుతూ ఉంటే వాటిని నాయకులుగా ఆపవలసిన బాధ్యత తమపై ఎక్కువగా ఉందనే విషయాన్ని గుర్తుచేసుకుని, దివ్య ఖుర్ఆన్ ఆదేశాల ప్రకారం మరియు ముహమ్మద్(స)వారి బోధనలకు అనుగుణంగా లేని విధానాలను నిరోధించే/నిషేధించే విషయంలో చర్యలు తీసుకోమని వారందరినీ పత్రికాముఖంగా కోరుకుంటున్నాము.

సౌదీ అరేబియాలో నివశించిన ఓ ఇండియన్ సోదరునికి, ఇస్లాం ధర్మావగాహన కలిగిన ముస్లిమ్ సోదరుడు 'దావత్' ఇవ్వడం ప్రారంభించారు. ఇస్లాం గురించి ఎన్నాళ్లనుండో చెబుతున్నారు. ఓ రోజు ఆ ముస్లిమ్ సోదరుడు, మస్జిద్‌లో తన స్టూడెంట్స్‌తో కూర్చుని మాట్లాడుతుండగా, ఈ భారతీయ సోదరుడు మస్జిద్ గేట్ దగ్గరికి వచ్చి చూస్తున్నాడు. ఆ ముస్లిమ్ సోదరుని పేరు షేక్ ముహమ్మద్.

షేక్ ముహమ్మద్ ఇతని రాకను గమనించలేదు. తన స్టూడెంట్స్‌తో బయటకి వచ్చారు. వారి వారి కార్లలో వాళ్లు వెళ్లిపోయారు. ఈ యువకుడు మస్జిద్ గేట్ దగ్గర నుండి అది చూసి ఏడుపును ఆపుకోలేక పోయాడు. మస్జిద్ గేట్ దగ్గర ఏడుస్తూ ఉండగా, అదే క్వార్టర్‌లో నివాశముండే ఓ సోదరుడు చూసి, విషయమేమిటని అడిగాడు. తాను ముస్లిమ్ కావాలను కుంటున్నాని సమాధానమిచ్చాడు.

ఆ యువకున్ని తన ఇంటికి తీసుకుని వెళ్ళి వుజూ చేయించి కలిమా చదివించాడాయన. ఆ తరువాత యువకుడు తన ఇంటికి వెళ్లాడు. చాలా తీవ్రమైన కడుపునొప్పి వచ్చింది.

'కలిమా' చదివించిన సోదరుడు మరుసటి రోజు షేక్ ముహమ్మద్‌గారి దగ్గరికి వెళ్లి, ఆయనకు జరిగినదంతా చెప్పారు. కావాలని చేయకపోయినా, వెంటనే షేక్ ముహమ్మద్, అల్లాహ్‌ను క్షమించమని వేడుకుని, వెంటనే ఆ యువకున్ని కలవాలని ఆ వచ్చిన వ్యక్తితో కలిసి యువకుని ఇంటికి బయలుదేరాడు.

యువకుని ఇంటికి వెళ్ళాక తెలిసింది, అతను ఆ ముందురోజు రాత్రే చనిపోయారని. కలిమా చదివి, ఒక్క సజ్దా కూడా చేయలేదు. ఆ యువకుని మృతదేహాన్ని ఇవ్వమని హాస్పిటల్ వారిని షేక్ ముహమ్మద్ అడిగారు. కాని అక్కడి చట్టం ప్రకారం, ఆ డెడ్ బాడీని ఎంబసీ ద్వారా ఇండియాలోని అతని కుటుంబానికి పంపించవలసి ఉందని, వారు దహనం చేస్తారని చెప్పారు.

కాని అతను కలిమా చదివి ముస్లిమ్ అయిన సంగతి చెప్పి, సాక్షులు ఉన్నారని చెప్పినా, హాస్పిటల్ వారికి హక్కు లేకపోవడంతో, దేశాధ్యక్షుని అనుమతి కోరారు. ఆయన అంగీకరించడంతో ఆ యువకుని మృత దేహాన్ని తీసుకుని, గుసుల్ చేయించి, జనాజా నమాజ్ చేయించారు. పెద్ద సంఖ్యలో ముస్లిమ్‌లు హాజరయ్యారు. వారి భుజాలపై ఆ మృతదేహాన్ని మోసారు. ఈ సోదరునిపై అల్లాహ్ యొక్క కరుణ కురియు గాక! (ఆమీన్)

**'కలిమా' చదివి అల్లాహ్ మార్గంలోకి రాగానే, అతని పూర్వపు పాపాలు క్షమించి వేయబడ్డాయి. విశ్వాసిగా చనిపోయాడు. అతని జనాజా నమాజ్ చేయబడింది. ఆ యువకుడు ఎంత అదృష్టవంతుడు. ఆ యువకుని చివరి క్షణంలో అల్లాహ్ అతనిపై కరుణ చూపాడు.**

ఆ యువకున్ని అల్లాహ్ మార్గం వైపు పిలిచిన వ్యక్తి ఒకరయితే, ఆ యువకుడు కలిమా చదివింది మరో వ్యక్తి దగ్గర.

కాబట్టి మన బాధ్యత **'అల్లాహ్ మార్గంవైపు పిలవడం వరకే'**. సన్మార్గాన్ని చూపేది అల్లాహ్ మాత్రమే!

**ఒక వ్యక్తి చివరి క్షణంలో విశ్వాసి కావచ్చు లేదా ఒక విశ్వాసి చివరి క్షణంలో మార్గభ్రష్టుడు కావచ్చు.**

మనం మార్గభ్రష్టత్వం వైపు పోకుండా ఉండాలని, ఎల్లప్పుడూ అల్లాహ్‌కు, ఆయన ప్రవక్త(స)కు విధేయత చూపేలా మన ఆచరణ ఉండాలని, ఖుర్ఆన్ మరియు సున్నత్ వెలుగులోనే మన జీవనం సాగాలని అల్లాహ్‌ను వేడుకుందాం. అల్లాహ్ యొక్క కరుణ మనందరిపై కురియుగాక! (ఆమీన్)

ఫలానా వ్యక్తి 10 మందిని ముస్లిములుగా మార్చేశాడని లేదా ఫలానా వ్యక్తి తన ప్రసంగం ద్వారా 500 మందిని ముస్లిములుగా మార్చేశాడని, అది ఆ ప్రసంగికుని గొప్పతనంగా కొంతమంది వర్ణించడం ఈ రోజుల్లో సర్వసామాన్యమై పోయింది.

**మార్గం చూపేది అల్లాహ్ మాత్రమే!** ఇస్లాంను సమ్మతించడానికి ముందు, ఆ వ్యక్తి జీవితంలో ఎన్నో జరుగుతాయి. వాటికి ఎందరో బాధ్యులు. ఇతనిని సన్మార్గంవైపు పిలిచిన వారెవరో అల్లాహ్‌కు తెలుసు. వారికి సరియైన ప్రతిఫలాన్ని అల్లాహ్‌యే ఇస్తారు.

కాబట్టి 'అల్లాహ్ మార్గం వైపు పిలవడానికి' మన ప్రియ ప్రవక్త ముహమ్మద్(స)వారి విధానాన్నే అనుసరిద్దాం. **ప్రళయం వరకూ ఏ విధానమూ, ఆయన(స) విధానాన్ని మించలేదు.** దావా టెక్నిక్స్ అంటూ కొత్త కొత్త ఆవిష్కరణలు చేయడానికి బదులు, **ఖుర్ఆన్ గ్రంథం మరియు బుఖారీ, ముస్లిమ్, తిర్మిదీ, ఇబ్నెమాజా, అబూదావూద్, నసాయీ** మొదలైన హదీస్ గ్రంథాలలోని సహీహ్ హదీస్‌లను అధ్యయనం చేయడానికి ఎక్కువ సమయం కేటాయించండి.

ముహమ్మద్(స)వారి విధానం - ప్రళయం వరకూ పుట్టే మానవుని సైకాలజీకి సరిపోయే విధంగా ఉంటుంది.

**'ముహమ్మదుర్ రసూలుల్లాహ్'** అంటే సరిపోతుందా? పేరు వినగానే 'సల్లల్లాహు అలైహి వసల్లమ్' అనడంతోనే మన బాధ్యత తీరిపోతుందా? లేదా మరే విధంగానైనా నాలుగు మాటలు పలికినంత మాత్రాన ఆయన(స)పై ప్రేమ ఉన్నట్లేనా?

ముహమ్మద్(స)వారు ఆచరించి చూపిన సున్నత్ విధానాన్ని గౌరవించి నప్పుడే 'ముహమ్మద్ రసూలుల్లాహ్' అని పలికిన వారి పలుకులకు అర్థం చేకూరుతుంది.

ఓ అల్లాహ్! ముస్లిమ్‌లందరూ ముహమ్మద్(స)వారి విధానాలను అనుసరించి 'దావత్' ఇచ్చేలా కరుణ చూపండి. (ఆమీన్)

| వాడుకలో నున్న అర్థం | అసలు అర్థం |
| --- | --- |
| దావత్ అంతే ముస్లిమ్ సమాజంలో చాలామంది అనుకొనేది 'భోజనానికి పిలవడం'. ఈ దావత్‌కు ఎవ్వరినైనా పిలవవచ్చు. ముస్లిములతో పాటు ఇతర ధర్మాలను అవలంభించే సోదరులను కూడా పిలవవచ్చు. | దావత్ 'అల్లాహ మార్గం వైపునకు పిలవడం'. ఇస్లాం గురించి తెలియని వారికి ఈ దావత్ నిస్తారు. |

**ముహమ్మద్(స)వారి బోధనల ప్రకారం, 'ధర్మాన్ని బోధించడానికి' సాధ్యమైనంత తక్కువ సమయాన్నే తీసుకోవాలని స్పష్టమౌతుంది. ధర్మబోధన పేరుతో వినేవారికి, చాలా గంటలపాటు నిర్విరామంగా బోధిస్తే, వారు ఇస్లామ్‌కి విముఖులు కావచ్చు.**

**ఎప్పుడు తోస్తే అప్పుడు, ఎంత సమయం అనుకుంటే అంత సమయం పాటు ఇస్లామ్‌ని బోధించడం ప్రవక్త(స)వారి సాంప్రదాయం కాదు. ప్రజలకు వీలుగా ఉండే సమయం, వారికి విసుగు కలగని విధంగా చెప్పాలని తెలియజేసే సహీహ్ హదీస్‌లున్నాయి. వీటిని ఇన్షా అల్లాహ్ వచ్చే సంచికలో అందిస్తాము.**

**ఇస్లామ్‌ను మరింతగా అవగాహన చేసుకోవడానికి, ఒకరుగాని, ఇద్దరుగాని, ఎక్కువమందిగాని కలిసి 'ఇస్లామ్'పై మంచి అవగాహన కలిగిన సోదరుని దగ్గర చేరి ప్రామాణిక హదీస్‌ల ద్వారా తమ సందేహ నివృత్తి చేసుకోవడం వలన ప్రవక్త(స)వారి విధానం అందరికీ సుపరిచితం అవుతుంది.**

---

**గత సంచికలో ప్రచురించిన "దావత్ కొరకు ముహమ్మద్(స)వారు వారించిన విషయాల"పై పాఠకుల స్పందన :**

'అల్లాహ మార్గం వైపు కేవలం ఖుర్‌ఆన్ మరియు సున్నత్‌తోనే పిలవండి' అని మేము చేసిన విజ్ఞప్తిని చదివి, ప్రతిస్పందించి, ఇకనుండి 'దావత్' కొరకు ముహమ్మద్(స)వారినే ఆదర్శంగా తీసుకుంటామని తెలియజేసిన సోదరులకు, హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

అల్లాహ్ కరుణ వల్లనే సంబంధిత ఖుర్‌ఆన్ ఆయత్‌లను, ప్రామాణిక హదీస్‌లను మీకు అందించే భాగ్యం మాకు కలిగింది.

'ఇంతవరకూ దేవుని దయ అంటుండేవాడిని, **ఇప్పుడు అల్లాహ్ దయ అంటున్నాను**' అని ఓ సోదరుడు తెలియజేశారు. 'శాంతిబాట' పత్రిక కేవలం ఒక్కరిపైన ప్రభావం చూపినా చాలు, అది మాకు మహాభాగ్యమే!

'అల్లాహ్' అనే పదాన్ని పలికితే, విన్నవారు ఆ పదం ఒక వర్గానికి చెందిన దైవం పేరని, వీరు మనల్ని మార్చేయడానికి ప్రయత్నిస్తున్నారు అని అనుకుంటారట. ఇలా వారు అనుకోవడం లేదు. వారు అలా అనుకుంటారని 'దాయీ'లుగా పిలువబడేవారు భ్రమపడుతున్నారు.

చెప్పేవాడు ముస్లిమ్ అని, అతని ఆరాధ్యుడు 'అల్లాహ్' అని వినేవాడికి స్పష్టంగా తెలుసు. అలాంటప్పుడు **'అల్లాహ్'**అని కాకుండా, వింటున్న వారి దైవాల పేర్లనే చెబితే, ఏదో మాయ చేస్తున్నాడని వినేవారు అనుకుంటారనే కోణంలో వీరు ఎప్పుడు ఆలోచించలేదేమో!

మస్‌జిద్‌కి ఇతర ధర్మాలకు చెందినవారు చాలామంది వస్తారు. ఆయత్‌లను (వారి దృష్టిలో అరబీ మంత్రాలను) చదివి వారిపై ఊదితే వాళ్ళకు రక్షణగా ఉంటుందని చాలామంది భావిస్తారు. హిందూ ధర్మానికి చెందిన సోదరునితో గాని, క్రైస్తవ ధర్మానికి చెందిన సోదరునితో గాని, అతని ఆరోగ్యం బాగుండనప్పుడు, 'అల్లాహ్ దయవలన మీకు ఆరోగ్యం చేకూరాలి' అని అంటే వారు సంతోషిస్తారు గాని, 'అల్లాహ్' పేరు చెప్పినందుకు వారు ఫీలవ్వరు. **'అల్లాహ్' పదాన్ని పలకడానికి ఇష్టంలేని వారికి తప్ప, ఇతరులందరికీ ఆ పదంపై చాలా గౌరవముంది.**

తెలుగువారు ప్రతీ పదాన్ని తెలుగులోకి మార్చి చెబితేనే ఒప్పు కుంటారని అనుకోవడం కూడా ఓ అపోహ మాత్రమే. సెల్‌ఫోన్, కంప్యూటర్, బస్, సైకిల్, కేన్సర్, టి.వి. ఇలా ఎన్నో పదాలను, అవి తెలుగు పదాలు కాకపోయినా ఇక్కడివారు స్వీకరించారు. వివేకంతో ఆలోచించాలి లేదా వివేకం గలవారి సలహాలు తీసుకోవాలి. ఖుర్‌ఆన్ గ్రంథాన్ని, ముహమ్మద్(స)వారి బోధనలను అధ్యయనం చేస్తే సరియైన విధానం స్పష్టంగా తెలుస్తుంది.

**- శాంతిబాట టీమ్**

# ఇంటర్‌నెట్‌లో ఇస్లాం కబుర్లు 4

**ఇంట్లో ఇంటర్‌నెట్ సౌకర్యమున్న తల్లిదండ్రులు, తమ పిల్లలకు తమ సమక్షంలోనే ఇంటర్‌నెట్‌ను ఉపయోగించుకునేలా అలవాటు చేస్తే, కొంతైనా మన పిల్లలకు జరిగే కీడునుండి తప్పించిన వాళ్ళ మవుతాము.**

ఇంటర్‌నెట్‌లో ఇస్లాం ధర్మాన్ని బోధించే మంచి వెబ్‌సైట్లు ఉన్నాయి. ఉదాహరణకు www.harunyahya.com, www.usislam.org మొ॥వి. ముస్లిములను తప్పుదారి పట్టించేందుకు వేరే మతధర్మానికి చెందినవారు, ఇస్లాం పేరుతో చాలా వెబ్‌సైట్లను నెట్‌లో ఉంచారు.

కొన్ని సున్నితమైన విషయాలను ఈ వెబ్‌సైట్లలో వక్రీకరించి, అమాయక ముస్లిముల మనస్సులలో సందేహాలను కలుగజేస్తారు. అలాంటి వెబ్‌సైట్లు చాలానే ఉన్నాయి. వాటి వివరాలు ఇక్కడ అందించ దలచుకోలేదు. ఎందుకంటే, ఏవి చూడకూడదని చెబుతామో, ఆతృత కొద్దీ ఆ వెబ్‌సైట్లనే ఓపెన్ చేయడం మానవుని బలహీనత - అందులో తప్పుగా ఏం చెప్పారో తెలుసుకుందామని ఓపెన్ చేస్తారు. అలా చేయడం వలన ఆ వైబ్‌సైట్ యొక్క హిట్‌రేట్ పెరుగుతుంది.

హిట్ రేట్ ఎక్కువ అవడం మూలానా ఎవరైనా ఇంటర్‌నెట్‌లో ఇస్లాం గురించి వెతికేటప్పుడు, ఇలాంటి వెబ్‌సైట్లే ప్రారంభంలో వెతికేవారికి కనిపిస్తాయి. అందుకోసమే మంచి వెబ్‌సైట్లను ఎక్కువ సార్లు ఓపెన్ చేసి, క్లోజ్ చేస్తూ ఉండండి.

ఇస్లాంపై కనీస అవగాహన ఉండి ఇంజినీరింగ్, మెడిసిన్, సైన్స్ చదువుకుంటున్న ప్రపంచంలోని ఎంతో మంది ముస్లిమ్ విద్యార్థులు, తాము తెలుసుకున్న ప్రతీ విషయాన్ని నెట్‌లో ఉంచుతున్నారు.

దివ్య ఖుర్‌ఆన్‌లో **'జ్ఞానం కలవారికి ఎన్నో సూచనలున్నాయని'** అల్లాహుతాలా చెబుతున్నారు. చదువుకున్నవారు ఏదో ఒక రంగంలో, వారి స్థాయిని బట్టి జ్ఞానాన్ని కలిగి ఉంటారు. వీరు ఖుర్‌ఆన్ చదువుతున్నప్పుడు వారి జ్ఞానానికి అర్థమయ్యే సూచనలు ఆ గ్రంథంలో కన్పించే అవకాశముంది. అంటే జ్ఞానం కలిగి ఆలోచించగలిగే వారికి కనిపించే ఈ సూచనలు, వారిని ఏకైక ఆరాధ్యుని గురించి స్పష్టంగా అర్థం చేసుకునేలా చేస్తాయి.

**అందరినీ ఉద్దేశించి చేసిన సూచనలు -** ఖుర్‌ఆన్ గ్రంథంలోని 6,236 వాక్యాలు. మనిషి యొక్క జ్ఞానం ఒక తరం నుండి మరో తరానికి అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఆయా కాలాలలో అభివృద్ధి చెందిన జ్ఞానానికి తగ్గట్టుగా, ఖుర్‌ఆన్ సూచనలు అర్థమవుతూ ఉంటాయి. కాబట్టి ఖుర్‌ఆన్ జ్ఞానం అన్ని కాలాలకూ సరిపోతుంది.

మనం మన సోదరుని కష్టసుఖాలను తెలుసుకుంటూ ఉంటాము. ఆ సోదరుని కష్టం వినడం వలన మనకి కష్టమేమీ రాదు. అతని కష్టాన్ని గట్టెక్కించడానికి మనం చేయగల ప్రయత్నం చేస్తాం. అతనిని ఓదార్చుతాం. అలాగే అతని సుఖాన్ని గురించి తెలుసుకుని సంతోషిస్తాం.

ఆ సోదరుని కష్టం తొలగడానికి అతనికి ఏ పరిష్కార మార్గమైతే దొరికిందో దానిని తెలుసుకుంటే, ఒకవేళ ఎవరైనా మరో సోదరునికి అదే కష్టం వచ్చినప్పుడు, అతనికి మనం తెలియజేయగలుగుతాం. ఈ పరిష్కారం అతనికి కూడా ఉపయోగపడవచ్చు.

ఇదే విధంగా కొందరు విద్యావేత్తలు, వారికి ఖుర్‌ఆన్‌లో కనిపించిన సూచనలను తెలియజేశారు. వారు ఎంతో ఆహ్లాదాన్ని అనుభవించారు. మన సోదరులకు ఆహ్లాదాన్ని కలిగించిన విషయాలను తెలుసుకుందాం. అభూత కల్పనలు, జోక్‌లు, వెటకార విషయాలను చదివే బదులు, ఇలాంటివి చదివి ఆహ్లాదం పొందడం మేలు అని మా వ్యక్తిగత అభిప్రాయం.

ముఖ్యంగా గుర్తు పెట్టుకోవలసింది ఏమిటంటే మన సోదరునికి ఆహ్లాదాన్ని కలిగించిన విషయాలు కేవలం తెలుసుకోవడం వరకే. మన జ్ఞానానికి తగిన సూచనలు ఇన్షా అల్లాహ్ మనకూ కనిపించవచ్చు.

మన చుట్టూ ఉన్న పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా అనుకూలంగా ఉండవు. ఒక వ్యక్తి వచ్చి 'మీ ముస్లిమ్ సోదరుడు ఒక అద్భుతం గురించి చెప్పాడు. అది కరెక్ట్ కాదు' అని చెప్పగానే, అది విన్నాక విన్నవారి మనస్సు బాధపడుతుంది. వెంటనే సమాధానం చెప్పలేని పరిస్థితి. ఆ తరువాత ఎప్పుడో ఆ విషయాన్ని అధ్యయనం చేసి, దానికి జవాబు ఇవ్వగలగవచ్చు. కాని ఆ జవాబును ఆ వ్యక్తికి వెంటనే చెప్పగలిగి ఉంటే చాలా బావుంటుంది కదా!

ఈ శీర్షికలో వ్యాసాలు చదివితే, ఇన్షా అల్లాహ్, సోదరులు ఆ విధంగా చెప్పగలరని మా నమ్మకం. ఒక్కొక్కసారి ప్రాముఖ్యత లేని ఓ విషయాన్ని అద్భుతమని బాగా ప్రచారం చేసి, వేరే వారిచేత దానిని తప్పు అని చెప్పిస్తూ బురద చల్లే ప్రయత్నమూ చేస్తారు. కాబట్టి మనం అప్రమత్తంగా ఉండాలి.

ఈ రోజున 'ఇస్లాం'పై వ్యతిరేక ప్రచారం టెర్రరిజం పేరుతో ప్రత్యక్షంగానూ, ఇతర మార్గాల ద్వారా పరోక్షంగానూ జరుగుతూ ఉంది. ముస్లిమ్ ముసుగులో కొందరు స్వార్థపరులు, చాపకింద నీరులా ఇస్లాంపై అపోహలను కలుగజేస్తూనే ఉన్నారు. ఇలాంటి అపోహల అంటురోగానికి వ్యతిరేకంగా అమాయక ముస్లిమ్‌లకు ముందుజాగ్రత్తలు చెప్పాలి.

పోలియో అందరికీ రాదు కదా! ముందుగానే భయపెట్టి వ్యాక్సిన్ ఎందుకు వేసుకోవడం? వచ్చాక చూద్దాంలే! అని అనుకుంటే రిస్క్ తీసుకున్నట్లే కదా! ఇంటర్‌నెట్ సైడ్‌ఎఫెక్ట్స్ గురించి మీకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇన్షాఅల్లాహ్ అందిస్తూ ఎప్పటికప్పుడు మిమ్మల్ని అప్రమత్తం చేయాలనేదే మా కోరిక.

### ఈ నెల ప్రత్యేకం :

### ఖుర్‌ఆన్ గ్రంథంలో ప్రస్తావించిన ఓ సంఖ్య గురించి

క్రిందటి నెలలో శాంతిబాట టీమ్‌లోని ఒకరిపై దుష్ప్రచారం చేయడానికి ప్రయత్నం జరిగింది. తప్పుడు సమాచారంతో తెలుగు తెలియని ముస్లిమ్ సోదరులను నమ్మించాలని రహస్యంగా చేయాలనుకున్న ఆ ప్రయత్నం అల్లాహ్ దయవలన శాంతిబాట టీమ్ ముందే బహిర్గతం కావడంతో, ఆ విషయాన్నే ఈ నెల వ్యాసంగా అందిస్తున్నాము.

**ఇంటర్‌నెట్ వలన జరిగిన, జరుగుతున్న మేలు అంతా ఇంతా కాదు. ప్రపంచమే ఓ కుగ్రామంగా మారిపోయింది. అయితే ఈ ఇంటర్‌నెట్ వలన కీడు కూడా అదే స్థాయిలో భయపెడుతుంది.**

నవ ముస్లిముల యొక్క విశ్వాసం మరింత బలపడాలని, వారు ఖుర్'ఆన్‌కి మరింత దగ్గర కావాలని, శాంతిబాట సభ్యుడు సదుద్దేశ్యంతో ఓ ఆరు నెలలపాటు అల్లాహ్ పేరుతో శ్రమించి ఓ పుస్తకాన్ని 2006లో ప్రచురించడం జరిగింది. అది కేవలం నవముస్లిముల కొరకు మాత్రమే. ఆ విషయాన్ని ఆ పుస్తకంలోనే స్పష్టంగా ప్రకటించడం జరిగింది.

ఆ పుస్తకాన్ని వ్రాసి, ప్రచురించిన సోదరుడు కూడా నవముస్లిమ్ కావడంతో, తను ఇస్లాం స్వీకరించిన తరువాత 20 సంవత్సరాలపాటు ముస్లిమ్ సమాజంలో గమనించిన అనేక విషయాలను, తన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని కేవలం 600 కాపీలను మాత్రమే ప్రింట్ చేయించి, నవముస్లిమ్ సోదరులకు ఆ పుస్తకాన్ని అందించడం జరిగింది.

ఇస్లాం ధర్మంలో కొత్తగా అడుగిడిన ఏ నవముస్లిమైనా ప్రారంభంలో ఎటువంటి సందేహాలకూ లోనుకాకుండా, తను ఎంత గొప్ప సన్మార్గాన్ని పొందాడో స్వయంగా ధృవీకరించుకొని ఆనందాన్ని అనుభవించేలా చేయాలని ఆ పుస్తకం ద్వారా చేసిన ప్రయత్నం అల్లాహ్ దయవలన అప్పట్లో మంచి ఫలితాలనే ఇచ్చింది.

ఖుర్'ఆన్ అద్భుతమనే విషయం అరబీలో ఖుర్'ఆన్ చదివి అర్థంచేసుకో గలిగేవారికి బాగా తెలుసు. కాని కొత్తగా ఈ ధర్మాన్ని అనుసరించేవారికి ఈ విషయం అర్థం కావడానికి కొంత సమయం పడుతుంది. కొందరికి అయితే చాలా సంవత్సరాలు పట్టవచ్చు. అంతేకాకుండా ఖుర్'ఆన్ అవతరణ ఏ వరుసలో జరిగింది, ఎలా జరిగింది, 786 అని కొందరు ఎందుకు వ్రాస్తారు మొదలైన వివరాలు వారికి తెలియవలసి ఉంది.

ఆయత్‌లు అంటే ఏమిటి? ఇస్లాం ఔన్నత్యాన్ని తెలియజేసే ప్రఖ్యాత విమర్శకుల వ్యాఖ్యలతో పాటు, ఇస్లాం గురించి, మహాప్రవక్త ముహమ్మద్(స)వారి గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది.

ఖుర్'ఆన్ అద్భుత గ్రంథం కనుక అందులో ఆశ్చర్యకరమైన విషయాలను గమనించడం పెద్ద వింతేమీ కాదని ఇది వరకు ఎన్నోసార్లు చెప్పుకున్నాం. అలాంటి ఆసక్తికరమైన విషయాలలోని ఓ విషయాన్ని తీసుకుని పుస్తకం వ్రాయాలని మన సోదరుడు సంకల్పించాడు. దానికి ప్రేరణ అహమద్ దీదాత్‌గారి పుస్తకం 'ఖుర్'ఆన్ : ద అల్టిమేట్ మిరాకిల్'. అందులో **19** అనే సంఖ్యకు సంబంధించినవి కొన్ని విషయాలున్నాయి.

అయితే అందరికీ అర్థమయ్యే విధంగా పుస్తకం వ్రాయాలంటే, దీదాత్‌గారి చిరుపుస్తకంలో లభించిన విషయాలు సరిపోవు. అందువల్లనే అహమద్ దీదాత్‌గారి పుస్తకం చాలా మందికి అర్థం కాలేదు.

అందుకొరకు ఏ వ్యక్తి యొక్క వర్క్ నయితే అహమద్ దీదాత్‌గారు తీసుకుని పుస్తకం వ్రాశారో, ఆ వ్యక్తి యొక్క వర్క్‌కి సంబంధించిన పూర్తి వివరాలను మన సోదరుడు సేకరించి, ఓ నాలుగు నెలలపాటు అధ్యయనం చేసిన తరువాత, తెలుగులో పుస్తకం వ్రాయడం ప్రారంభించాడు.

**19** సంఖ్యపై వ్రాసిన రషద్ ఖలీఫా ఆ ఫలితాలను ఉపయోగించి, తరువాతి కాలంలో తనను స్వయంగా ప్రవక్తగా చెప్పుకున్నారని మరియు ఖుర్'ఆన్ విషయంలో అతను తప్పుడు సమాచారమిచ్చారనే విషయాలు తరువాత తెలిశాయి.

ముస్లిమ్ సమాజంలో కాస్త పేరు తెచ్చుకుని, ముస్లిములపై ప్రభావం చూపగలిగే వారిలోని కొందరు వ్యక్తులను, డబ్బుతోగాని, ఇతరత్రా విషయాల ద్వారాగాని తమవైపు తిప్పుకుని ఇస్లాంకి వ్యతిరేకంగా ఓ మతధర్మంవారు ఎన్నో సంవత్సరాలనుండి ప్రచారం చేయిస్తున్నారు. ఇలా చేయించడం వారికి వెన్నతో పెట్టిన విద్య.

ఇది ఎన్నో సంవత్సరాల నుండి జరుగుతూనే ఉంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో కూడా వారిదే ఓ పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తూ ఉంది. ఈ నెట్‌వర్క్ పని ఏమిటంటే, ఇస్లాం ఔన్నత్యాన్ని తగ్గించి చూపడం.

రషద్ ఖలీఫా వర్క్‌లోని చాలా దోషాలను మన సోదరుడు గమనించి, అతనికి వివరణలతో సహా ఇ-మెయిల్స్‌ని పంపడం జరిగింది. అతని నుండిగాని అతని ఆర్గనైజేషన్ యొక్క వెబ్‌సైట్‌నుండి గాని సమాధానం రాలేదు. అయితే, అప్పటికే అతడు చంపివేయబడ్డాడని తరువాత తెలిసింది.

కాబట్టి, తెలుగులో పుస్తకం వ్రాయడానికి ముందరే సోదరునికి ఈ విషయాలన్నీ క్షుణ్ణంగా తెలుసునన్న విషయాన్ని గమనించాలి. అందువల్లనే తెలుగు పుస్తకంలో ఓ ప్రత్యేక గమనికను ఇవ్వడం జరిగింది.

---

**ఆ గమనిక :** "ఇలా 19 చేత భాగింపబడినవి మాత్రమే అల్లాహ్ పంపిన నిజమైన సందేశాలు అని, మిగిలినవి కావు అని ఆలోచించ వలసిన అవసరం ఎంతమాత్రం లేదు. 'ఖుర్ఆన్ అవతరణ నుండి ఈ రోజు వరకు 'హాఫిజ్'లు ఈ 'ఖుర్ఆన్'ను సంపూర్ణంగా తమ మనస్సులలో ముద్రించుకుంటూనే ఉన్నారు. ఏ చిన్న తేడానైనా ఇట్టే గమనించగలరు."

---

నిజం ఇలా ఉంటే,ఖుర్'ఆన్‌కి వ్యతిరేకంగా ఇంగ్లీష్‌లో ఎవరో వ్రాస్తే దానిని యథాతథంగా తెలుగులో శాంతిబాట సభ్యుడు అనువదించి ప్రచురించాడని రహస్యంగా తెలుగు తెలియని వారి దగ్గర అబద్ధపు ప్రచారం జరిగింది. ఆ ప్రచారానికి నాయకత్వం వహించిన వ్యక్తికి కూడా తెలుగు చదవడం రాదు. ఖుర్'ఆన్‌కి వ్యతిరేకంగా వ్రాసిన వ్రాతలను ఖండించడమే గాని, ఖుర్'ఆన్‌కి వ్యతిరేకంగా వ్రాసేవారికి, ఇన్షా అల్లాహ్, శాంతిబాట సభ్యులు ఎన్నడూ సహకరించరు.

**19** అనే సంఖ్యకి సంబంధించి చెప్పిన విషయాలు పూర్తిగా రషద్ ఖలీఫా అనే వ్యక్తి కనుగొన్నవి/గమనించినవి కావు. చాలామంది సోదరులు అనుకోకుండా గమనించిన విషయాలను అతను ఉపయోగించుకున్నాడు. అంతే.

**19**

ప్రారంభంలో ఈ సంఖ్యపై తెలుసుకున్న ఎన్నో విషయాలు ఆసక్తికరంగా ఉంటాయి. రషద్ ఖలీఫా వంటి వ్యక్తి ద్వారా ఆ విషయాలు బాహ్య ప్రపంచానికి తెలిసినంత మాత్రాన అవి తప్పు అయిపోవు. చెడు సంకల్పంతో రషద్ ఖలీఫా చెప్పినవి మాత్రమే తప్పు అని తెలుసుకోవాలి.

## ఈ 19 గురించి ప్రచారం ఎప్పుడు మొదలైంది?

నిజానికి **19** అనే సంఖ్య గురించి కొందరు సోదరులకు 1974 సంవత్సరంలో తెలిసింది. ఆశ్చర్యమేమిటంటే '19' గురించి ఖుర్ఆన్ గ్రంథంలో '74'వ సూరహ్‌లో చెప్పడం జరిగింది. ఈ రెండు సంఖ్యలను ప్రక్కప్రక్కన వ్రాస్తే 1974 అవుతుంది.

ఖుర్ఆన్ గ్రంథం అవతరించి అప్పటికి (అంటే 1974కి) 1406 సంవత్సరాలు అయింది. ఈ 1406ను 19 చేత భాగిస్తే 74 వస్తుంది. మరలా ఈ 19ని మరియు 74ని ప్రక్కప్రక్కన వ్రాస్తే 1974 అవుతుంది.

1. ముహమ్మద్(స)వారికి హీరా గుహలో అల్లాహ్ నుండి అందిన తొలి సందేశం 'ఇఖ్‌రా బిస్మిరబ్బికల్లజీ....'. ఈ సందేశం ఆయన(స)కి మొట్టమొదట అందినప్పటికీ, ప్రస్తుతం ఇది ఖుర్ఆన్‌లో 96వ సూరహ్‌గా ఉంది. ఖుర్ఆన్ గ్రంథాన్ని వెనుకవైపునుండి లెక్కపెడితే, ఈ సూరహ్ 19వ సూరహ్ అవుతుంది. ఎలా అంటే ఖుర్ఆన్‌లోని ఆఖరి సూరహ్ అయిన 114వ సూరహ్‌ను 1వ సూరహ్‌గానూ, 113వ సూరహ్‌ను 2వ సూరహ్‌గానూ, ... ఇలా లెక్కపెడుతూ ఉంటే, ఈ 96వ సూరహ్ 19వ సూరహ్ అవుతుంది.

   ఖుర్ఆన్ అవతరణ ప్రారంభమయిన తరువాత, దాదాపు 23 సంవత్సరాల కాలంపాటు కొద్ది కొద్దిగా ఈ ఖుర్ఆన్ సందేశం ముహమ్మద్(స)వారిపై అవతరించింది. ఇలా అవతరించే ఆయత్‌లను ఏ ఏ సూరహ్‌లలో ఉంచాలో అల్లాహ్ నిర్ణయం మేరకు ఆయా సూరహ్‌లలో ఉంచమని ముహమ్మద్(స)వారు తన అనుచరులకు ఆదేశించేవారు. ఓ సుదీర్ఘకాలంపాటు ఖుర్ఆన్ అవతరణ జరిగినప్పటికీ, ఆ ఆయత్‌ల అమరిక ఓ పద్ధతి ప్రకారంగా ఉండటమే ఆశ్చర్యాన్ని కలిగించింది. ఎందుకంటే ముహమ్మద్(స) వారికి చదవడం, వ్రాయడం తెలియదు.

   నవంబర్ సంచికలో ఇదే శీర్షికలో ఓ వ్యాసాన్ని ఇచ్చాము.

   ఆ వ్యాసంలో సూరహ్‌లో ఆయత్‌ల సంఖ్య మాత్రమే కాకుండా, సూరహ్ యొక్క వరుస మారినా కూడా, సమీకరణంలో తేడా వస్తుందని ఓ సోదరుడు చేసి చూపిన మేథమెటిక్స్ ద్వారా తెలియజేశారు.

2. సూరహ్ ప్రారంభంలోని **'బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్'**లో **19** అక్షరాలు ఉన్నాయి.

3. ఈ 96వ సూరహ్ పూర్తిగా ఒకేసారి అవతరించలేదు. ప్రారంభంలో మొదటి 5 ఆయత్‌లు మాత్రమే అవతరించాయి. వాటిలో ఉన్న మొత్తం పదాలు - **19**.

4. ఈ సూరహ్‌లో మొత్తం **19** ఆయత్‌లు ఉన్నాయి.

5. ఖుర్ఆన్‌లో మొత్తం సూరహ్‌లు = 114 [**19** x 6]

6. అదే విధంగా ప్రతీ సూరహ్‌కి ముందు **'బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్'** (తస్మీహ్) ఉంటుంది. ఆ విధంగా ఖుర్ఆన్ గ్రంథంలో 114 తస్మీహ్‌లు ఉండాలి. కాని సూరహ్ తౌబా ప్రారంభంలో 'బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్' ఉండదు. అంటే ఖుర్ఆన్‌లో 113 బిస్మిల్లాహ్ (తస్మీహ్)లే ఉన్నాయా?

   సూరహ్ నమ్ల్‌లో 30వ ఆయత్‌లో మరొక తస్మీహ్ అదనంగా ఉంది. మొత్తం మీద ఖుర్ఆన్‌లో 114 (**19** x 6) తస్మీహ్‌లున్నాయి. దైవ ప్రవక్త 'సులైమాన్' (అ) తన పొరుగుదేశానికి రాణి అయిన బిల్‌ఖీస్ గారికి ఓ లేఖను వ్రాశారు. ఆ లేఖను **'బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్'**తో ఆయన ప్రారంభించారు. ఈ విధంగా సూరహ్ నమ్ల్‌లో ఒక తస్మీహ్ ఎక్కువగా రావడం జరిగింది.

ఖుర్ఆన్ గ్రంథంలో 12 చోట్ల ఖౌము లూత్ (లూత్ ప్రజలు) అనే పదాలు వచ్చాయి. అల్లాహుతాలా వివరించి, 50వ సూరహ్‌లో మాత్రం ఇఖ్వానుల్ లూత్ (లూత్ సోదరులు) అనే పదాన్ని చెప్పడం జరిగింది. ఈ రెండు పదాల భావం ఒక్కటే. కాని 12 చోట్ల ఒక విధంగా చెప్పి, ఈ 13వ చోట ఆ పదాన్ని మార్చడం వెనుక గల కారణాన్ని, ఇంకా ఇటువంటి కొన్ని ఆసక్తికరమైన విషయాలను 136 పేజీల పుస్తకంలో కేవలం 12 పేజీలలో మాత్రమే నవ ముస్లిముల కొరకు అందించడం జరిగింది.

అంతేకాకుండా, అనుమానం వచ్చిన సందర్భాలలో, ఆ విషయానికి సంబంధించి ఖుర్ఆన్ లోని అక్షరాలను మన సోదరుడు లెక్కపెట్టి నిర్ధారించుకున్న తర్వాతనే తెలుగులో పుస్తకం వ్రాయడం జరిగింది.

ప్రతీ విషయాన్ని గుడ్డిగా నమ్మకూడదు.

ఖగోళశాస్త్రంలో **19**కి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ప్రతీ **19** సంవత్సరాలకి ఒకసారి 'భూమి, చంద్రుడు మరియు సూర్యుడు ఒకే సాపేక్ష స్థానంలోకి వస్తారు. దీనినే మెటోనిక్ సైకిల్ అంటారు.

ఖుర్ఆన్ గ్రంథంలో మూసా(అ)వారి పేరు చాలా సార్లు అత్యధికంగా వచ్చింది. కాబట్టి ఈ ప్రవక్త(అ)వారి పేరును మొదట వ్రాసి, ఆయన తరువాత ఏ ప్రవక్తగారి పేరు ఎక్కువ సార్లు వచ్చిందో, ఆయన పేరును రెండవ పేరుగానూ, ఇలా వ్రాస్తూ ఉంటే ఆ విధంగా ముహమ్మద్(స) వారి పేరు **19**వ పేరు అవుతుంది.

ఖుర్ఆన్‌లో ముహమ్మద్(స)వారి పేరు చాలా తక్కువ సార్లు వచ్చిందని చాలామంది అంటుంటారు. వాస్తవానికి మొత్తం ఖుర్ఆన్ గ్రంథం ఆయనను ఉద్దేశించే, ఆయనపైనే అవతరింప చేయబడింది కదా! కాబట్టి ముహమ్మద్(స)వారి పేరు ఎన్నిసార్లు వచ్చిందని ఆలోచించడంలో అర్థం లేదు.

ఇంటర్‌నెట్‌ను ఉపయోగించే సోదరులలో ఎక్కువమంది ఖుర్ఆన్ అద్భుతాలున్న వెబ్‌సైట్లను ఎక్కువగా ఓపెన్ చేస్తున్నారని తెలుస్తుంది. ఈ **19**కి సంబంధించిన విషయాలను అద్భుతాలుగా వర్ణించి చాలా సైట్లలో చెప్పడం జరిగింది. అందుకని ముస్లిం సోదరులను హెచ్చరిస్తూ, ఈ 19ని ఆధారంగా చేసుకుని ఖుర్ఆన్ గ్రంథాన్ని అద్భుతంగా నిరూపించవలసిన అవసరం ఎంతమాత్రం లేదని ఎంతోమంది మనవి చేస్తూనే ఉన్నారు.

'శాంతిబాట టీమ్' కూడా ఇదే విషయాన్ని మనవి చేస్తుంది.

సూరహ్ హిజ్ర్‌లో అల్లాహ్ వాగ్దానం చేసినట్లు, ఖుర్ఆన్ గ్రంథ పరిరక్షణ అల్లాహ్‌యే చూసుకుంటున్నారు. అందుకే 1400 సంవత్సరాలు దాటినా సరే, ఖుర్ఆన్‌లో ఒక్క అక్షరం కూడా మార్పునకు గురికాలేదు. జర్మనీలో 42వేల ఖుర్ఆన్ ప్రతులపై దాదాపు 50 సం॥లు పరిశోధన చేసి ముస్లిమేతరులే ఈ విషయాన్ని నిరూపించడం జరిగింది.

మానవాళికి సంబంధించిన అన్ని రంగాల గురించి ఖుర్ఆన్‌లో చెప్పడం జరిగింది. ఏ రంగంలో ప్రవీణులైనవారికి, ఆ రంగంలోని ఓ గొప్ప విషయం ఖుర్ఆన్ గ్రంథంలో కనిపిస్తూనే ఉంది. ఏ మానవుడూ కూడా అన్ని రంగాలలోను ఒకేసారి ప్రావీణ్యాన్ని కలిగి ఉండడు.

ఎవరో ఏదో విషయాన్ని చెబితే, దానినే పట్టుకుని కొందరు వేలాడుతున్నారు గాని, ఆ విషయాన్ని స్టడీ చేసి నిజానిజాలు తెలుసుకుందామని ప్రయత్నం చేయరు. లేదంటే ఆ విషయాన్ని పట్టించుకోకుండా వదిలివేయాలి.

మేథమెటిక్స్ విషయాలపై విశ్లేషణ చేయాలంటే, ఆ సబ్జెక్టుపై పట్టు ఉండాలి. గణితశాస్త్రంలో ప్రావీణ్యమున్నవారు ఇదివరకే రషద్ ఖలీఫా ప్రయత్నాన్ని విశ్లేషించి చూపి, అతడు చేసిన తప్పులను ఎత్తి చూపడమే కాకుండా, 19 గురించి మరికొన్ని అదనపు విషయాలను చెప్పడం జరిగింది.

రషద్ ఖలీఫా చెప్పాడనో లేక బిలాల్ ఫిలిప్స్‌గారు విమర్శించారనో '**19**'కి సంబంధించిన విషయాలు తప్పు అయిపోతాయా?

డా. జాకిర్ నాయిక్ గారితో సహా ఎంతోమంది 'దహాహ' అనే అరబీ పదానికి అర్థం 'ఆస్ట్రిచ్ ఎగ్' అని చెబుతున్నారు కదా! ఈ విషయం మొదట ఎవరి ద్వారా తెలిసింది? రషద్ ఖలీఫా ద్వారానే తెలిసింది (www.answering-christianity.com)

రషద్ ఖలీఫా కనుగొనక పోయినా సరే, అతని ద్వారా ప్రచారం జరిగిన **19** సంబంధించిన విషయాలను నిషేధించినా ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదు. 'ఇస్లాం'కి **19**కి ప్రత్యక్ష సంబంధమేమీ లేదు.

**19** అనే సంఖ్య గురించి ముహమ్మద్(స)వారు చెప్పినట్లుగాని, ఖుర్ఆన్ గ్రంథంలోగాని దాని ప్రస్తావనగాని లేదు.

19కి సంబంధించిన విషయాలు పూర్తిగా తప్పు అయినా కూడా ఇస్లాంకి వచ్చిన నష్టంగాని, ముస్లిములకు వచ్చిన కష్టం గానీ ఏదీ లేదు.

మరి రషద్ ఖలీఫా ద్వారా తెలుసుకున్న 'దహాహ' మాటేమిటి?

రషద్ ఖలీఫా చెప్పాడు కాబట్టి ఈ అర్థాన్ని చెప్పకుండా ఉండాలా?

ఏదైనా విమర్శ లేదా విశ్లేషణ చేయాలని అనుకున్నప్పుడు, ఆ విషయంపై జ్ఞానమున్న వారు, ఆ విషయాన్ని విశ్లేషించి చూపి విమర్శ చేయాలి. సరియైన విధంగా విశ్లేషించి తప్పును ఎత్తి చూపి, ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. శాంతిబాట టీమ్ ఆ పనినే చేసింది. ఇన్షాఅల్లాహ్, చేస్తుంది.

తెలియని విషయాలను వదిలేద్దాం. మానవుని జ్ఞానం పరిమితమైనది. సర్వజ్ఞాని అల్లాహ్‌యే!

ఇప్పటివరకూ ఖుర్ఆన్‌లోని ఎన్నో ఆసక్తికరమైన విషయాలు తెలిసాయి. ఇన్షా అల్లాహ్ తెలుస్తూ ఉంటాయి. తెలుసుకోవడం తప్పుకాదు. కాని వాటి ద్వారా మాత్రమే 'ఖుర్ఆన్' దైవగ్రంథమని నిరూపించు కోవాలని అనుకోవడం తప్పు.

అన్ని కాలాలలోనూ అన్ని ప్రాంతాలలోనూ ఈ భూమిమీద మానవుడు మానవత్వంతో మనిషిలా బ్రతకడం కంటే అద్భుతం ఏముంటుంది?

అందుకనే మిగతా ప్రవక్తలు చూపినట్లు మీరు కూడా ఓ అద్భుతం చూపండని మక్కా అవిశ్వాసులు అడిగితే, వారికి జవాబుగా ముహమ్మద్(స), ఖుర్ఆన్ గ్రంథాన్ని వారి ముందుంచారు. వారికి అది అద్భుతంగా అర్థమైంది. కాబట్టి ఖుర్ఆన్ గ్రంథాన్ని సంఖ్యలతో, సైన్స్‌తో అద్భుతమని నిరూపించవలసిన అవసరం లేదు.

ముహమ్మద్(స)వారి సంప్రదాయం (సున్నత్) ప్రకారంగా మనం బ్రతికితే చాలు. చూసినవారికి తేలిగ్గానే అర్థమౌతుంది, మనం ఆచరించే ధర్మం అద్భుతమైన ధర్మమని.

---

*సోదరులు తెలిపిన ఆసక్తికరమైన విషయాలను మేము ఖండించడం లేదు. ఈ వ్యాసంలో ఇచ్చిన విధంగా సంఖ్యా పరంగా ఆయత్‌లు లేకపోయినా సరే, ఖుర్ఆన్ గ్రంథం అద్భుత గ్రంథమే! ముహమ్మద్(స)వారు ప్రజలకు అద్భుతాల గురించి చెప్పి అల్లాహ్ మార్గం వైపు పిలవలేదు లేదా ఇలాంటి విషయాలతో ఖుర్ఆన్ గ్రంథాన్ని అద్భుతమని ఆయనే(స) నిరూపించి ఉండేవారు.*

*ఆయన(స) చేసిన అద్భుతాలు చాలానే ఉన్నాయి. కాని వాటిని ఉపయోగించలేదు. ఆ అద్భుతాలను చూసిన అనుచరులలో విశ్వాసం మరింత ధృడంగా మారింది. అందుకోసమే, దావాలో అద్భుతాలను ఉపయోగించ వద్దని మేము చెప్పడానికి కారణం. ఇవి విశ్వాసుల విశ్వాసానికి పోషకాలు కావచ్చని మా అభిప్రాయం.*

**- శాంతిబాట టీమ్**

**మనవి**

**మా పాఠకులలో కొందరు 6 నెలలకు మాత్రమే చందా కట్టిన వారున్నారు. దయచేసి మిగిలిన 6 నెలలకు M.O. ద్వారా చందా పంపించమని కోరుతున్నాము.**

**కాకినాడ పోస్టల్ డిపార్ట్‌మెంట్‌వారు, మా పాఠకులలోని 50 మందికి లెటర్లు పంపారు. వాటిలోని 10 లెటర్లకే సమాధానాలు వచ్చాయని తెలిసింది. మిగతా 40మంది కూడా వారికి పంపిన ఫార్మ్‌లను త్వరగా పూర్తిచేసి పంపితే, మాకు పోస్టల్ రిజిస్ట్రేషన్ వస్తుంది. ఆ ఫార్మ్ విషయంలో ఏమైనా సందేహాలుంటే మాకు ఫోన్‌లో తెలియజేయండి.**

*ఏ ధర్మాన్ని కించపరిచే ఉద్దేశ్యం మాకు లేదు. అన్ని ధర్మాలను గౌరవిస్తున్నాం*

# టెర్రరిజం

- క్రైస్తవ టెర్రరిజం ?
- సిక్ఖు టెర్రరిజం ?
- యూదు టెర్రరిజం ?
- కమ్యూనిస్ట్ టెర్రరిజం ?
- హిందూ టెర్రరిజం ?
- ఇస్లామిక్ టెర్రరిజం ?

*తీవ్రవాదానికి, మత ధర్మానికి ఏ విధమైన సంబంధం లేదు.* ✓

**టెర్రరిజం అనేది ముస్లిములకే స్వంతమన్నట్లు, మీడియా ఎందుకు ముస్లిములనే టార్గెట్‌గా పెట్టుకుంది?**

తీవ్రవాదాన్ని 'ముస్లిము'లుగా మేము ఖండిస్తున్నాం. మానవులకు అపకారాన్ని తలపెట్టే ఏ పనినైనా మేం వ్యతిరేకిస్తాం. మానవులందరూ ఒకే జంట యొక్క వారసులని, ఖుర్'ఆన్ ద్వారా తెలుసుకుని ప్రపంచ ప్రజలందరినీ వారు హిందువులైనా, క్రైస్తవులైన లేక మరే ధర్మానికి చెందిన వారైనా సరే, వారిని మా సోదరులుగానే భావిస్తున్నాం. మా సోదరులపై జరిగే ఎటువంటి హింసనైనా నిర్ద్వందంగా ఖండిస్తున్నాం. కాని మీడియా వారి రెండు నాలుకల ధోరణిని వివరించాలనేది ఈ శీర్షిక యొక్క ప్రధానోద్దేశం కాబట్టి ఈ శీర్షికలో మీడియా భాషనే వాడుతున్నాం. మా భాష మాత్రం కాదు. వేరే ధర్మం వారి ఎవరికైనా బాధ కలిగితే, మీడియా వారి వలన ముస్లిములకు కూడా అంతే బాధ కలిగిందని అర్థం చేసుకుని, కొంత మంది ప్రోద్భలంతో మీ తోటి ముస్లిం సోదరులపై అనాగరికంగా వ్రాస్తున్న మీడియా వ్రాతలను ఖండించమని కోరుతున్నాం.

7

## ఆలోచింపజేసేందుకే ...

**ఈ శీర్షికలో అందించే వివరాలు ఎక్కడినుండి తీసుకుంటున్నామో తెలియజేస్తూనే ఉన్నాము. ఇచ్చే వివరాలు ప్రపంచంలోని పలుదేశాలకి సంబంధించినవి. అవి నిజమా? కాదా? అనేది అల్లాహ్‌కే తెలుసు. శాంతిబాట టీమ్ ఆయా దేశాలకు వెళ్ళి సేకరించినవిగాని, పరిశోధించి తెలుసుకున్నవి కాదు. ఇది రాజకీయ పత్రిక కానే కాదు.**

'శాంతిబాట'లో టెర్రరిజం గురించి వాస్తవాలను తెలియజేయడంలో, వార్తలను విశ్లేషించి చెప్పడంలో రెండు ప్రధాన ఉద్దేశ్యాలున్నాయి.

**1**

ఎవరో చేసిన దుర్మార్గాన్ని 'ఇస్లాం'కి ఆపాదించి మత దురభిమానంతో అపోహలను కొందరు సృష్టిస్తున్నారు. అవి కేవలం అపోహలు మాత్రమేనని, నిజాలు ఎంతమాత్రం కావని తోటి వారికి స్పష్టం చేయడం. తద్వారా సమాజంలో మతవిద్వేషాలకు అవకాశం లేకుండా చేయాలని 'అల్లాహ్ పేరుతో' చేసే ప్రయత్నం.

**2**

ముస్లిమ్ కుటుంబాలలో పుట్టి, సంవత్సరంలో వచ్చే రెండు ఈద్ నమాజ్‌లకు మాత్రమే హాజరయ్యే ముస్లిములు ఎంతో మంది ఉన్నారు. వారికి 'ఇస్లాం' 'ముస్లిమ్' పదాల గురించి అవగాహన ఉండదు. ఖుర్'ఆన్ గ్రంథంలో ఏముందో కూడా వారికి తెలియదు. అలాంటివారు ఈ అపోహలను నమ్మితే, 'ఇస్లాం'ని ఇప్పటికైనా అర్థం చేసుకోవడానికి బదులు, ఈ శాంతిధర్మానికి దూరం అయిపోయే అవకాశం ఎక్కువగా ఉంది. అందుకని అమాయక ముస్లిమ్‌లకున్న అపోహలను కూడా తొలగించి, 'ఇస్లాం' సత్యధర్మమని, ఆచరణయోగ్యమైన ధర్మమని వారికి తెలియజేయాలి.

ఈ దేశ ప్రజలకు దాదాపు ప్రతీరోజూ ఇస్లాంకి వ్యతిరేకమైన వ్యాసాలు, వార్తా కథనాలను మీడియా అందిస్తూనే ఉంది. ఇతర దేశాలకు సంబంధించిన న్యూస్ పేపర్ల నుండి ప్రత్యేకంగా ఇటువంటి విషయాలను సేకరించడం జరుగుతుంది.

ఒకే అబద్ధాన్ని పదిమంది ఒకరి తరువాత ఒకరు పదే పదే చెబితే, అది నిజమేనని నమ్మే సైకాలజీ మానవునిది.

ఇస్లామ్‌కి వ్యతిరేకంగా చెబుతున్న ఈ వివరాలు నిజం కాదని చెబుతూ, సాక్ష్యాలతో సహా వార్తలను ప్రచురిస్తే, వాటిని మాత్రం మన

**ఖుర్'ఆన్ గ్రంథ అవతరణ మొదలైన తరువాత 1380 సం॥ల వరకూ 'ఇస్లామిక్' తీవ్రవాదం అనే పదం ఎక్కడా ఉపయోగించ బడలేదు. గత 20 సంవత్సరాలుగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారు. 'ఇస్లాం'కి తీవ్రవాదానికి అసలు సంబంధమే లేదని వివేకం గలవారికి సులభంగా అర్థమౌతుంది.**

వాళ్ళు తీసుకోరు. కాబట్టి మన మీడియా ద్వారా ప్రజలందరూ ఒక వైపు వార్తలనే చదువుతున్నారు.

రెండవ వైపు వార్తలను కూడా తెలుసుకుని, ఆ తరువాత ఆ రెండు రకాల వార్తలను విశ్లేషించి చూస్తే నిజాలు తెలిసే అవకాశముంది.

అందుకొరకు, ఇక్కడి న్యూస్‌పేపర్లలో ప్రచురించబడని విషయాలను ప్రముఖ పత్రికలు, ప్రముఖ జర్నలిస్ట్‌లు వెలిబుచ్చిన అభిప్రాయాలను ఈ శీర్షికలో అందిస్తున్నాము.

**'ముస్లిమ్‌లు టెర్రరిస్ట్‌లు కాదు'** అని ఇస్లాం గురించి తెలిసిన ముస్లిమ్ సోదరులకు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. కాని ముస్లిమ్ కుటుంబంలో పుట్టి, ఇస్లాం అంటే తెలియని వారు ఈ దుష్ప్రచారాన్ని నిజమని నమ్మే అవకాశముంది.

పాశ్చాత్య దేశాలు ప్రచారం చేసే అబద్ధాలను నమ్మి వీరు మోసపోతే, వీరంతా ఇస్లామ్‌కి దూరమవుతారు. తోటి ముస్లిమ్ సోదరులపైనా మరియు ఖుర్‌ఆన్‌ను చదివే సోదరులపై కూడా అనుమానాన్ని పెంచుకునే అవకాశముంది. ఇది వారిలో అశాంతిని రేపుతుంది. ఇలా జరగాలనే పాశ్చాత్య దేశాల మీడియా ప్రచారం చేస్తుంది.

కాబట్టి వారిలో ఈ అశాంతిని తొలగించడానికి, కొన్ని ముఖ్య విషయాలను సేకరించి, ప్రచురించే ముందు క్షుణ్ణంగా పరిశీలించి మీకు అందిస్తున్నాము.

ముస్లిమ్ పేరు కలిగి ఉన్నంత మాత్రాన, గుడ్డిగా ఎవరినీ సమర్ధించడంగాని, మీడియాలో చెప్పినంత మాత్రాన ఒక వ్యక్తిని గుడ్డిగా సమర్ధించడంగాని మేము చేయం, ఇన్షా అల్లాహ్! **ముస్లిమ్‌లను ఆలోచింపజేయాలి.** వారిలో ఉండే అశాంతిని దూరం చేయాలి. 'ఇస్లాం' సర్వమానవాళికి ఆచరణయోగ్యమైన పరిపూర్ణ దైవధర్మమని తెలియజేయాలి.

ఇలా ఆలోచింపజేసే క్రమంలో, మా అభిప్రాయాలను అందిస్తున్నాము. అంతేగాని మా అభిప్రాయాలను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు.

సంపూర్ణమైన మానవత్వాన్ని మానవ హృదయంలో కలుగజేసేదే 'ఇస్లాం'. అది మానవత్వానికి వ్యతిరేకమైన టెర్రరిజాన్ని ఖండిస్తుంది. త్రాగుడిని ఖండిస్తుంది. వ్యభిచారాన్ని, అక్రమ సంబంధాలను, పెళ్ళికి ముందు సెక్స్‌ని, పెళ్లికాకుండా సాగించే సహజీవనాన్ని ఖండిస్తుంది. అర్ధనగ్నంగానూ, పూర్తి నగ్నంగానూ తిరగడాన్ని నిషేధించి, స్త్రీకి గౌరవాన్ని కలిగించే వస్త్రధారణను ప్రోత్సహిస్తుంది.

మానవత్వాన్ని మరియు స్త్రీల గౌరవాన్ని వ్యతిరేకించే పాశ్చాత్య దేశాలు ఓ పథకం ప్రకారం ఇస్లాంపై చెడు ప్రచారం చేస్తున్నాయి.

ఆలస్యమైనా సరే, 'నిజమే' నెగ్గుతుంది.

**'ఇస్లాం'ని అర్థం చేసుకుని, అల్లాహ్ ఆదేశాల ప్రకారం మరియు ముహమ్మద్(స)వారు ఆచరించి చూపిన విధానాన్ని పాటించే వ్యక్తి కంటే 'శాంతికోరేవాడు'** ప్రపంచంలో ఎవరుంటారు?

---

*గత సంచికలో ....*

**డేవిడ్ హెడ్లీ ఇండియాలో చేయించే దాడులకు అమెరికా ప్రభుత్వ సహకారం ఉందా?**

అనే విషయంపై ప్రముఖ విశ్లేషకుల అభిప్రాయాలు ఈ సంచికలో అందిస్తామని చెప్పాము. ఆ వివరాలు :

---

హెడ్లీ నిజంగా ఉన్నాడా? లేదా కేవలం కల్పితమా?

బిన్ లాడెన్ బ్రతికున్నాడా? చనిపోయాడా?

ఈ ప్రశ్నలకు సమాధానాలు కేవలం అమెరికా ప్రభుత్వమే చెప్పగలదు. అమెరికా మీడియాపై అమెరికన్లకే విశ్వాసం లేదు.

తీవ్రవాదాన్ని ప్రోత్సహించి మరియు సహకరించే అమెరికాయే హెడ్లీ గురించి ప్రపంచానికి మొదట తెలియజేసింది.

ప్రక్క పేజీలో వివిధ పేపర్ క్లిప్పింగ్స్ ఇవ్వడం జరిగింది. వాటిని విశ్లేషించి చూస్తే అమెరికా ప్రభుత్వపు దుర్మార్గం బయటపడుతుంది.

**'26/11 ముంబయి హెటల్ దాడి గురించి రహస్యాన్ని హెడ్లీ అమెరికాకు తెలిపే ఉండవచ్చు'** అనే వ్యాసంలో డిశంబర్ 16, 2009న కొన్ని కీలకాంశాలను The Economic Times (ద ఎకనామిక్ టైమ్స్) ప్రచురించింది.

అమెరికా తన mole (కళంకాన్ని) - డేవిడ్ కోల్మన్ హెడ్లీని - రక్షించు కోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మరియు అతను C.I.A. (అమెరికన్ గూఢచారి సంస్థ) ఏజెంట్ అని కూడా మన ఇండియన్ ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి.

తీవ్రవాద వ్యతిరేకంగా సమాచారాన్ని పంచుకునే విషయంలో, అమెరికా కేవలం కొన్ని ఎంచుకున్న విషయాలను మాత్రమే ఇండియాకు తెలియజేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సెప్టెంబర్ 2008లో తాజ్‌మహల్ హెటల్ దగ్గర దాడి జరగబోతుందని అమెరికా హెచ్చరించింది.

మన భద్రతా వ్యవస్థ సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకుంది. కాని ఈ రెండు నెలలలో దాడి జరగకపోవడంతో, భద్రతను సడలించిన కొన్ని రోజులకే నవంబర్‌లో అమెరికా సూచించిన మార్గంలోనే దాడి జరిగింది.

విశ్వసనీయ ఆధారాల ప్రకారం, హెడ్లీ డబుల్ ఏజెంట్‌గా C.I.A. కొరకు పనిచేస్తున్నాడని ఇండియన్ ఏజెన్సీలకు స్పష్టం అయ్యింది.

1. డ్రగ్స్ (మాదక ద్రవ్యాల) స్మగ్లింగ్ విషయంలో అమెరికన్ కోర్టు హెడ్లీని నేరస్థుడిగా ధృవీకరించింది. 2001 సెప్టెంబర్‌లో అమెరికాలోని ట్విన్ టవర్స్ కూల్చివేత జరిగినప్పటి నుండి, అమెరికాకు మరియు ఇతర దేశాల మధ్య వలసలు, రాకపోకల విషయంలో అమెరికా చాలా కఠినంగా వ్యవహరించడం మొదలు పెట్టింది. అయినప్పటికీ హెడ్లీ మాత్రం అమెరికా, పాకిస్తాన్‌ల మధ్య సులభంగా ప్రయాణించ గలుగుతున్నాడు. ఇతను CIA మరియు DEAకి mole కనుకనే ఇలా

## భారత్ ముందుకెళ్తే గెలవలేం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా భారత్‌తో పోటీ గురించి మళ్లీ

ఒబామా వ్యాఖ్య
• శాస్త్రవేత్తల సంఖ్యలో గట్టిపోటీ ఎదుర్కొంటున్నాం

*21.02.2010 pg. 3*

## దాడి వెనుక ముజాహిదీన్?

పుణే/న్యూఢిల్లీ/ముంబై, న్యూస్‌లైన్: ఉగ్రవాద దాడితో

హెడ్లీ అప్పగింతకు భారత్ డిమాండ్
• చిదంబరంతో ప్రధాని సమీక్ష

*15.02.2010 pg. 4*

## నన్ను మూర్ఖుడంటున్నారు

ఒబామా

వాషింగ్టన్:

*12.03.2010*

## Headley's role won't affect the merits of our case: Nikam

Staff Reporter

MUMBAI: In the light of

*20.03.2010 pg. 12*

## Headley extradition still possible: Pillai

NEW DELHI: India said on

*20.03.2010 pg. 12*

## ప్రపంచమంతా రక్తపాతం

వాషింగ్టన్: పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున మారణహోమానికి కుట్రలు పన్నిందని అమెరికా పార్లమెంటు(కాంగ్రెస్) సభ్యులిద్దరు గట్టిగా హెచ్చరించారు. భారత్‌లోని 20 లక్ష్యాలు సహా ప్రపంచవ్యాప్తంగా 320 లక్ష్యాలపై లష్కరే గురిపెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ లష్కరేకు రక్షణ కవచంగా నిలుస్తోందని ధ్వజమెత్తారు. గత వారాంతంలో కాంగ్రెషనల్ కమిటీకి మార్విన్ వీన్‌బామ్, గ్యారీ అకర్మాన్‌లు ఈ విషయాలు వెల్లడించారు. లష్కరే కుట్రల గురించి, దానికి ఐఎస్ఐతో ఉన్న అనుబంధాల గురించి వీరు ఏం చెప్పారంటే..

లష్కరే కుట్ర
• భారత్‌లో 20 లక్ష్యాలపై కన్ను
• ప్రపంచ వ్యాప్తంగా 320 లక్ష్యాలు
• అమెరికా కాంగ్రెస్ సభ్యుల వెల్లడి

*16.03.2010 pg. 3*

## Chidambaram: no setback, we will continue to seek extradition of Headley

He will be charged in Mumbai terror attack case at an "appropriate time"

*20.03.2010 pg. 1*



IN THE DOCK: *In this courtroom drawing, David Coleman Headley faces U.S. District Court Judge Harry Leinenweber in Chicago on Thursday.*
– PHOTO: AFP/DRAWING BY CAROL RENAUD

**Courtroom drawing by Carol Renaud**

## "There was no alert on German Bakery"

Special Correspondent

MUMBAI: Contradicting Union Home Minister P. Chidambaram, his Maharashtra counterpart R.R. Patil on Friday said that in the last 365 days the State had received 349 alerts and none about Pune's German Bakery as a possible terror target.

• R.R. Patil contradicts Chidambaram's remark
• Not to hand over probe to CBI

*20.03.2010 pg. 12*

## India can question Headley in U.S.

Narayan Lakshman

WASHINGTON DC: Indian authorities will be able to question David Coleman Headley, accused in the 2008 Mumbai attacks and facing 12 terror charges in a Chicago court, but within the United States, only, as per a plea agreement that he struck with the court on Thursday.

Indian authorities to have access to Headley in the context of terror-related investigations in the future. Mr. Theis, however, emphasised that would have to be on U.S. soil as per the agreement.

*20.03.2010 pg. 1*

## 'ఉగ్ర' ప్రభావిత దేశాల వారికి మరిన్ని తనిఖీలు

అమెరికా వెల్లడి

*05.01.2010 pg. 3*

## నేరాన్ని అంగీకరించనున్న హెడ్లీ

షికాగో: ముంబైలో ఉగ్రవాద దాడులకు కుట్రపన్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న పాక్ సంతతికి చెందిన అమెరికా జాతీయుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ తన నేరాన్ని అంగీకరించనున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల అతనికి స్వల్పశిక్షమాత్రమే పడే అవ

మరణశిక్ష తప్పే అవకాశం
• స్వల్ప శిక్షతోనే సరి!
• గతంలో హెరాయిన్ స్మగ్లింగ్‌లో స్వల్పశిక్షతో తప్పించుకున్న వైనం

*18.03.2010 pg. 3*

## మాట మార్చిన అమెరికా

న్యూఢిల్లీ: పాక్-అమెరికన్ సంతతి ఉగ్రవాది డేవిడ్ కోల్మన్ హెడ్లీని ప్రశ్నించేందుకు భారత్‌కు అనుమతిస్తామని చెప్పిన అమెరికా నాలుగు రోజులు తిరగకముందే మాట మార్చింది. హెడ్లీని భారత దర్యాప్తు అధికారులు నేరుగా ప్రశ్నించే విషయంపై తాము ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని భారత్‌లోని అమెరికా రాయబారి తిమోతీ రోమర్ తెలిపారు.

• హెడ్లీని భారత్ ప్రశ్నించే విషయంపై నిర్ణయం తీసుకోలేదు
• అమెరికా రాయబారి తిమోతీ రోమర్ వెల్లడి

*24.03.2010 pg. 3*

## అమెరికా అనుమతించాల్సిందే

న్యూఢిల్లీ/బెంగళూరు/లండన్: పాక్-అమెరికన్ సంతతి ఉగ్రవాది డేవిడ్ కోల్మన్ హెడ్లీని తమ దర్యాప్తు అధికారులు నేరుగా ప్రశ్నించేందుకు అనుమతి కోసం అమెరికాపై ఒత్తిడి తెస్తామని భారత్ స్పష్టం చేసింది. ఈ విషయంలో ఎలాంటి గందరగోళమూ లేదని భారత హోం మంత్రి పి.చిదంబరం చెప్పారు.

హెడ్లీ విచారణపై భారత్ స్పష్టీకరణ
• తేదీ ఖరారు చేయాలని త్వరలో అమెరికాకు లేఖ

*25.03.2010 pg. 3*

## కసబ్, ఫాహీం, షాబుద్దీన్‌లే దోషులు!

ముంబై: నగరంలో జరిగిన 26/11 దాడిని ఉరిశిక్ష విధించదగిన క్రూరమైన నేరంగా ప్రాసిక్యూషన్ పేర్కొంది.

• '26/11' కేసులో ముగిసిన తుది వాదనలు
• ఇది అత్యంత క్రూరమైన దాడి: ప్రాసిక్యూషన్

*24.03.2010 pg. 4*

***Courtesy: సాక్షి & The Hindu***

ప్రయాణిస్తున్నాడు అనడంలో ఆశ్చర్యమేముంది.

2. ముంబయిలో 26/11 దాడిలో హెడ్లీ హస్తముందని స్పష్టమైన ఆధారాలు అమెరికా కలిగి ఉంది. అయినప్పటికీ మార్చి 2009లో హెడ్లీ - ఇండియా మరియు పాకిస్తాన్ దేశాలకు వెళ్ళడానికి, అతనికి అమెరికా ఎలా అనుమతినిచ్చింది.

ఢిల్లీ, పూణే, పుష్కర్, గోవా మరియు ముంబయి నగరాలకు మార్చి 2009లో ఇతను వస్తున్నట్లు ఇండియాకు అమెరికా ఎందుకు తెలియజేయలేదు? ఆ విషయంలో అమెరికా ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?

హెడ్లీ వస్తున్నట్లు ముందుగా హెచ్చరిస్తే, ఇండియాలోనే 'హెడ్లీ'ని అరెస్ట్ చేసి ఉండేవారు కదా!

హెడ్లీపై ఇండియా చేయి పడటాన్ని అమెరికా కోరుకోవడం లేదు. హెడ్లీ దగ్గరకి వెళ్ళి ప్రశ్నించడానికి మన NIA అడిగితే FBI తప్పించుకు తిరుగుతుంది. పైపెచ్చు ఇండియన్ల చేత ప్రశ్నింపబడటానికి హెడ్లీకి ఇష్టం లేదని FBI చెబుతుంది.

హెడ్లీని విచారిస్తే, అతను అమెరికా ఏజెంట్ అనే విషయం బయట పడుతుందని భయమా?

హెడ్లీ CIA ఏజెంటని, మొదటి నుండి ఏదో అనుకోకుండా మన భద్రతా దళాలు మాత్రమే అనుమానించడం లేదు. హెడ్లీతో స్నేహం చేసిన రాహుల్ భట్ (డైరక్టర్ మహేష్‌భట్ కుమారుడు) NIA కి ఇచ్చిన సమాచారం ప్రకారం, హెడ్లీ ఎప్పుడూ అమెరికా చేసిన యుద్ధాల గురించి, ఆర్మీ మరియు మిలటరీ పుస్తకాల గురించి చెప్పేవాడని, అతను CIA ఏజెంట్‌గా అనిపించేవాడని చెప్పారు.

చికాగో కోర్టులో హెడ్లీ విచారణపైనే మన ఇండియన్ ఏజెన్సీ కళ్ళున్నాయి. మనవారు ఊహించిన దేమిటంటే,

1. అతడు తన శిక్ష తగ్గించుకోవడానికి బేరసారాలు చేసి, 2 నుండి 5 సంవత్సరాల శిక్షవంటి తేలికపాటి శిక్షతో బయటపడతాడని. ఇదే గనుక జరిగితే అతడు CIA యొక్క నమ్మకస్తుడైన మరియు విలువైన mole అనే విషయం ఫైనల్‌గా నిర్ధారణ అయిపోతుందని ఎదురు చూస్తున్నారు. మనవాళ్ళు గత సంవత్సరం డిశంబర్‌లో ఊహించినది ఈ సంవత్సరం మార్చి నెల మూడవ వారంలో నిజమైంది.
2. ఇది గనుక జరిగితే, అతనిని భారతదేశ ప్రభుత్వానికి అప్పగించమని అడిగే అవకాశమొస్తుందని, అప్పుడు ఇక్కడ అతనిపై నమోదైన కేసు విషయంలో అతనిని విచారించవచ్చని అనుకున్నారు.
3. అంతేకాకుండా ఓ తీవ్రవాది విషయంలో అమెరికా మెత్తగా వ్యవహరిస్తుందని భారతీయులు గట్టిగా నిరసన కూడా తెలియజేస్తారని ఊహించింది.

కాని ఈ గట్టి నిరసన మాత్రం ఊహించినట్లు జరగలేదు. జరుగుతుందా?

**అమెరికాపైనున్న ప్రేమ అలా జరగనిస్తుందా?**

పై విషయాలను బట్టి అమెరికా ఇండియాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నట్లు అనిపిస్తుంది.

ప్రక్క పేజీలో రెండు న్యూస్ పేపర్ల క్లిప్పింగ్స్‌ను ఇచ్చాము. అందులోని ఓ న్యూస్ ఐటమ్ 'భారత్ ముందుకెళ్తే గెలవలేం'లో ఒబామా ఇలా అంటున్నారు : "**భారత్, దక్షిణ కొరియా తదితర దేశాలు రెండో స్థానానికి పోటీపడటం లేదు. మొదటి స్థానమే వాటి లక్ష్యం .... భారత్, జర్మనీ, చైనా తదితర దేశాల నుంచి తమకు పోటీ ఉందని ఆయన చెప్పడం రెండురోజుల్లో అది రెండవసారి అని వ్రాశారు**"

ఈ ప్రపంచంలో ఒకడు మొదటి స్థానంలోనే ఉండి, అది నిలబెట్టు కోవాలంటే రెండు మార్గాలున్నాయి. (1) తను కష్టపడి మొదటి స్థానాన్ని నిలబెట్టుకోవడం (2) తన కంటే ఎక్కువుగా వేరెవరూ అభివృద్ధి చెందకుండా, వారి అభివృద్ధిని నిరోధించడం.

సాధారణంగా పాశ్చాత్యులు ఎన్నుకునేది రెండవ మార్గమేనని చరిత్ర చెబుతుంది. **భారతదేశం అభివృద్ధిని చూసి ఓర్వలేకే అమెరికా కుట్రలు చేస్తుందా?**

**పాఠకులను ఆలోచింపచేయడానికి క్లుప్తంగా కొన్ని విషయాలు :**

1. హెడ్లీ అమెరికన్ పౌరుడు.
2. అమెరికా గూఢచారి సంస్థకు సహకరిస్తున్నాడు లేదా దాని ఏజెంట్.
3. ఓ తీవ్రవాద సంస్థతో అతనికి సంబంధం ఉందట (అమెరికన్ న్యూస్ ప్రకారం)
4. హెడ్లీ అమెరికా - పాకిస్తాన్‌ల మధ్య స్వేచ్ఛగా రాకపోకలు జరుపుతున్నాడు.
5. హెడ్లీ ప్రస్తుతం అమెరికాలోనే ఉన్నాడు.
6. ఖైదీలను చిత్రహింసలు పెట్టే చరిత్ర కలిగిన అమెరికాకు నిజాలు తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. అడగకుండానే హెడ్లీ నిజాలు చెప్పేస్తాడు. ప్రజలకు చెవులో పువ్వులు పెట్టడం అంటే ఇదే.
7. ఇప్పటికీ హెడ్లీ అమెరికా గూఢచారి సంస్థకు సహాయకారే!
8. ప్రపంచంలో 320 ప్రాంతాలపై దాడి జరుగుతుంది అంటూ అమెరికా పార్లమెంట్ (కాంగ్రెస్) సభ్యులిద్దరూ గట్టిగా హెచ్చరించారట. భారత్‌లో 20 ప్రాంతాలపై దాడులు జరగవచ్చట. వారి స్క్రిప్ట్ ప్రకారం '**ముంబై దాడుల నేపథ్యంలో అమెరికా దర్యాప్తు అధికారులు లష్కరే కుట్రల గురించి సమాచారం సేకరించారు. ఉగ్రవాద నెట్‌వర్క్‌లు, ఈ-మెయిల్స్, ఇతర రికార్డుల ప్రకారం ఆ సంస్థ మొత్తం 320 ప్రదేశాల్లో మారణకాండకు పథకాలు రచించింది.**'

తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పే అమెరికా, ఈ వివరాలను బహిర్గతం చేయవచ్చు కదా! తమ దేశ పౌరుడు మరియు తమ ఏజెంట్ అయిన 'హెడ్లీ'కి ఓ ఉగ్రవాద సంస్థకి సంబంధముంది అంటే, అమెరికాకు తీవ్రవాద సంస్థలకు ప్రత్యక్షంగా సంబంధం ఏదైనా ఉందా?

ప్రపంచవ్యాప్తంగా దాడులు చేయాలంటే, అమెరికా వంటి సూపర్ పవర్ సాయం లేకుండా చేయడం సాధ్యమౌతుందా? అమెరికా అయితే, ప్రపంచంలో తనకి నచ్చని ఏ దేశం పైనైనా వేల కిలోమీటర్లు పయనించి, ఆయా ప్రాంతాలను నాశనం చేయగలదు. మిగిలిన ప్రపంచ దేశాలు చోద్యం చూస్తూ కూర్చుంటాయి.

9. జర్మన్ బేకరీపై ఫిబ్రవరిలో జరిగిన దాడి విషయంలో హెచ్చరించామని గౌ॥ చిదంబరం గారు చెబితే, మహారాష్ట్ర మంత్రి గౌ॥ పటేల్‌గారు, అటువంటి హెచ్చరిక అందలేదని చెబుతున్నారు. గత సంవత్సరం అందిన 349 హెచ్చరికలలో ఈ జర్మన్ బేకరీ విషయం లేదంటున్నారు.

జర్మన్ బేకరీపై దాడి జరిగి కొన్ని గంటలుకూడా గడవక ముందే ఇంటర్‌నెట్‌లోని ఆన్‌లైన్ ఎన్‌సైక్లోపీడియా వికీపిడియాలో హెడ్లీకి సంబంధించిన వివరాలలో ఈ దాడి విషయం కూడా అప్‌డేట్ అయిపోయింది. ఈ వ్యాసం కోసం అదే రోజు హెడ్లీగురించి ఇంటర్‌నెట్‌లోని వివరాలను అధ్యయనం చేస్తుండగా ఈ విషయం తెలిసింది. దాడికి హెడ్లీయే కారణమని న్యూస్‌పేపర్లలో వచ్చింది.

10. అమెరికా తన దేశ పౌరుడు మరియు ఏజెంట్ అయిన హెడ్లీ వలన దాడి జరగవచ్చు అని సమాచారాన్ని ఇచ్చినప్పుడు, ఖచ్చితమైన తేదీలను, స్థలాలను చెప్పగలదు. కాని అలా ఎందుకు చేయడం లేదు? దాడుల వెనుక అమెరికా హస్తం ఉందా? ఒకవేళ అమెరికా ప్రమేయం ఉందని తెలిసిపోతే, తప్పుదారి పట్టించడం కోసమే, ముందుగా తెలియజేశాం అని చెప్పడానికే చెబుతున్నారా?

11. అమెరికా ప్రశ్నిస్తే చాలు, వెంటనే తప్పును ఒప్పేసుకునే హెడ్లీ, అమెరికా శిక్షల నుండి ఎప్పటికప్పుడు శిక్షలో మినహాయింపు పొందే హెడ్లీ అమెరికాకు చెప్పలేదంటారా?

12. బిన్ లాడెన్ అమెరికాలోని టవర్స్‌ను కూల్చేశాడని కేవలం ఆరోపించి, సాక్ష్యాలు లేకపోయినా సరే, అతను ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్నాడన్న అనుమానంతో, ఆ దేశంపై దాడి చేసింది కదా!

ఇండియాలో జరిగిన దాడికి 'హెడ్లీ' కారణమని ఆరోపించబడటమే కాకుండా, అతను నేరాన్ని అంగీకరించినట్లు అమెరికా చెబుతుంది. అంతేకాకుండా అతనిని ఇండియాకు అప్పగించేది లేదని కూడా అమెరికా చెబుతుంది. మరి 'ఇండియా' అమెరికాపై యుద్ధం చేయవచ్చా?

## అమెరికా బిన్ లాడెన్ విషయంలో చేసిన పనినే, హెడ్లీ విషయంలో ఇండియా చేస్తే?

13. తీవ్రవాదానికి వ్యతిరేకంగా అమెరికా పోరాడుతుందా? లేక తీవ్రవాదానికి కారణం అమెరికాయేనా?

**ఇరాన్ దేశంపై అమెరికా శతృత్వం వహిస్తుంది, ఎందుకని?**

ఇరాక్‌లో విధ్వంసకర ఆయుధాలున్నాయన్న అనుమానం/అబద్ధంతో ఇరాఖ్‌ను సర్వనాశనం చేసి 12 లక్షలకు పైగా ఇరాఖీయుల చంపింది అమెరికా.

ఇరాఖ్ దేశం ప్రపంచంలో విధ్వంసాన్ని సృష్టించవచ్చు అనే సాకుతో ప్రపంచదేశ ప్రజలను మాయచేసి నాటకమాడారు.

నేడు, భారతదేశంలోని 20 లక్ష్యాలతో పాటు, ప్రపంచంలో 320 లక్ష్యాలపై ఓ తీవ్రవాద సంస్థ దాడి చేయబోతుందని, అమెరికా పార్లమెంట్ సభ్యుల దగ్గర ఆధారాలున్నాయట.

ఇంతకు పూర్వం ఇరాఖ్ విషయంలో కూడా ఇదే అన్నారు. కాని ఆధారాలను ప్రపంచానికి చూపలేదు.

ఈ తీవ్రవాద సంస్థకు పాకిస్తాన్ సైన్యం సాయం చేస్తుందట. అది బహిరంగ రహస్యమేనట. అదే గనుక నిజమైతే, తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడే అమెరికా, పాకిస్తాన్‌తో ఎలా స్నేహం చేస్తుంది? నిజంగా పాకిస్తాన్ తీవ్రవాదాన్ని ప్రోత్సహించి ఉంటే, తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడే అమెరికా, పాకిస్తాన్‌పై చర్య తీసుకుని ఉండేది. అలా జరగలేదు అంటే, క్రింది 2 విషయాలలో ఏదో ఒకటి నిజమవుతుంది :

1. **పాకిస్తాన్ తీవ్రవాదాన్ని ప్రోత్సహించడం లేదు. అమెరికాయే ఆ పనిచేస్తుంది.**

లేదా

2. **అమెరికా తీవ్రవాదానికి వ్యతిరేకం కాదు.**

14. కేవలం క్రెడిట్ కార్డులను దొంగిలించినందుకే కొన్ని రోజుల క్రితం ఓ వ్యక్తికి అమెరికాలో 22 సంవత్సరాల జైలు శిక్షను విధించారు. మరి తీవ్రవాదానికి పాల్పడ్డాడని హెడ్లీ చికాగో కోర్టులో ఒప్పుకుంటే, తేలికపాటి శిక్షను ఎలా వేస్తారు? క్రెడిట్ కార్డును దొంగిలించిన వ్యక్తి కూడా తన నేరాన్ని ఒప్పుకుని ఉంటే, 1 సంవత్సరం శిక్షతో వదిలిపెట్టి ఉండేవారా? అమెరికాలో ఎవరిని కావాలనుకుంటే వారిని, హత్య చేసి, ఆ నేరాన్ని ఒప్పుకుంటే శిక్ష తగ్గిస్తారా? **అమెరికా అభివృద్ధి చెందిన దేశమా? లేక అనాగరిక దేశమా?**

15. చికాగో కోర్టులో హెడ్లీపై జరిగిన విచారణను వీడియో రికార్డింగ్ చేయలేదా? ఫొటోలు తీయలేదా? అవి ఎందుకు రిలీజ్ చేయలేదు? నిజంగా కోర్టులో విచారణ జరిగిందా? కోర్టులో విచారణ జరిగినట్లు ఓ డ్రాయింగ్ మాత్రం పేపర్లో వచ్చింది. 'కసబ్'పై 189 రోజులుపాటు ఇండియాలో విచారణ జరిగింది. ఎప్పటికప్పుడు వివరాలను భారత ప్రభుత్వం మీడియాకు తెలియజేస్తూనే ఉంది.

16. హెడ్లీని ఇండియాకు అమెరికా ఎందుకు అప్పగించడం లేదు?

అతనిని ప్రశ్నించడానికి సైతం అమెరికా ఒప్పుకోవడం లేదంటే, అమెరికాపై అనుమానం కలుగుతుంది.

17. బిన్ లాడెన్‌ని చుట్టుముట్టి, అతనిని చంపకుండా సైనికులు వెనక్కి వచ్చి తప్పు చేసినట్లు ఓ అమెరికా అధికారి గత సంవత్సరం ఓ స్టేట్‌మెంట్ ఇచ్చారు. మరి ఎందుకు యుద్ధం చేసినట్లు? (దీనిపై మా విశ్లేషణను, ఇన్షాఅల్లాహ్, వచ్చే సంచికలో చూడండి)

ఇప్పుడు అతడు ఆరోగ్యంగానే ఉన్నాడని, ప్రస్తుతం ఫలానా చోట

ఉన్నాడని ఎవరో చెప్పారని కథలు చెబుతున్నారు. దొరికినప్పుడు ఎందుకు వదిలేసినట్లు? ఇప్పుడు అతడు ఎక్కడుంటే ఏమిటి?

**అమెరికా తన రక్తదాహం తీర్చుకోవడానికి ప్రపంచంలోని ఏ ప్రాంతాన్ని ఎన్నుకుంటే, అక్కడ లాడెన్ ఉన్నాడని చెప్పి, అక్కడ మారణహోమాన్ని సృష్టిస్తుంది. గత 15 సంవత్సరాలలో, సగటున ఏడాదికి ఒక లక్షమంది చొప్పున ప్రపంచ ప్రజలను చంపిన క్రూరమైన దేశం అమెరికా.**

## ప్రపంచానికి పొంచి ఉన్న ముప్పు మరేమిటో కాదు - అమెరికా దేశమే!

రష్యాకి మిత్రదేశం అయినందుకు 'భారతదేశం'పై పెంచుకున్న శతృత్వమా? లేక భారతదేశం అభివృద్ధి చెందుతుందని, ఆ అభివృద్ధిని ఆపడానికి దాడులు చేయిస్తుందా?

గత సంచికలో వివరించాము : 'రష్యా'కి వ్యతిరేకంగా ఆఫ్ఘనిస్తాన్‌లో జరిగిన దాడులకు వెనుక ఉండి సహాయం చేసింది అమెరికా. ఆపదలో నున్న ఆఫ్ఘన్లను రక్షించాలని మాత్రం కాదు. కేవలం 'రష్యా'పై ఉన్న శతృత్వమే కారణం.

గత అమెరికా చరిత్రను వారి అనైతిక విలువలను దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే, పాకిస్తాన్‌తో స్నేహం ప్రేమతో కాదని, ఇండియాపై వ్యతిరేకతతో అని అర్థమౌతుంది. అమెరికా ఉచ్చులో పడిపోయిన పాకిస్తాన్, అమెరికా కబంధ హస్తాలనుండి బయటపడగలదా?

**పాకిస్తాన్ పొరుడు దాడిచేస్తే పాకిస్తాన్ ప్రమేయం ఉంది అన్నప్పుడు, అమెరికా పొరుడు దాడిచేస్తే అమెరికా ప్రమేయం ఉన్నట్లే కదా! దాడి చేయించింది అమెరికా అని అనుమానం కలుగుతుంది. నిజం మాత్రం అల్లాహ్‌కే తెలుసు.**

భారతదేశంలో సెక్యులర్ వ్యవస్థ పటిష్ఠంగా ఉండబట్టి, అమెరికా కుట్రలు విజయవంతం కావడం లేదు.

అమెరికా మీడియా కుతంత్రాలను అర్థం చేసుకుని భారతీయు లందరూ సమైక్యంగా ఉంటే, మన దేశానికి పురోగమనం, మన దరిదాపుల నుండి తీవ్రవాదానికి తిరోగమనం.

అమెరికా కుతంత్రాల గురించి పాశ్చాత్య మీడియా అసత్య కథనాల గురించి తోటివారికి తెలియజేయండి.

ఈ వ్యాసంలో చెప్పిన విశ్లేషణను చదివి ఆలోచించండి! పాఠకులను నమ్మమని బలవంతం చేయడం లేదు. అమెరికా ముస్లిమ్‌లపై బురద చల్లుతుందని, అమెరికాపై 'శాంతిబాట టీమ్' బురద చల్లడం లేదు. అమెరికా దోషాలను ఎత్తిచూపిస్తూ వాటిని విశ్లేషించే వారు చెప్పే విషయాలను కూడా అందిస్తున్నాము.

రెండు వైపుల నుండి వివరాలు తప్పనిసరి. అందుబాటులో ఉన్న అన్ని వార్తా వివరాలను సేకరించి విశ్లేషించడం జరిగింది. ఇది విశ్లేషణ మాత్రమేగాని, తీర్పు కాదు.

మనిషికి అవసరమైన నిజమైన 'శాంతి'ని కలుగజేసే **'ఇస్లాం' (శాంతి), తీవ్రవాదానికి వ్యతిరేకమనేది చాలా స్పష్టం.** ఖుర్ఆన్ చెబుతుంది ఆలోచించమని. కాబట్టి ఆలోచించండి!!

**(అమెరికా దుష్ట ఆలోచనలపై విశ్లేషణ ఇన్షా అల్లాహ్ వచ్చే సంచికలో)**

- డా. నాగిరెడ్డి శ్రీనివాసరావు

**సోదరి ఆమినా అస్సిల్మి**

శాంతిబాట మొదటి సంచికలో 'తిరిగి గూటికి' శీర్షికలో సోదరి ఆమినా అస్మిల్మిగారి గురించి వివరాలు అందించాము. ఎంతో మందికి ప్రేరణనిచ్చిన ఆమె, మార్చి నెల 5వ తారీఖున తెల్లవారు ఝామున ఓ కారు యాక్సిడెంట్‌లో మరణించారు. ఆమె యాక్సిడెంట్ స్పాట్‌లోనే చనిపోయారు (ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్). ఆమె కుమారునికి గాయాలయ్యాయి. న్యూయార్క్ నగరంలో ఓ 'దావా ప్రోగ్రామ్' విషయంపై మాట్లాడటానికి వెళుతుండగా ఈ సంఘటన జరిగింది.

అమెరికాలో 35 సంవత్సరాల క్రితం ఇస్లాం స్వీకరించి, ఎన్నో కష్టాలకు గురియైనా సరే, అల్లాహ్‌పై ఉన్న విశ్వాసంతో వాటన్నింటిని భరించి, విమర్శించిన వారందరిచేత గౌరవాన్ని పొందిన మన సోదరి గురించి, ఆమె మరణించారని తెలిశాక, సామర్లకోట మరియు కొత్తవలస మస్‌జిద్‌లలో ఆమె కొరకు మన సోదరులు దువా చేశారు.

అమెరికాలో ముస్లిమ్ మహిళల సంక్షేమం కోసం ఈమె ఓ ఆర్గనైజేషన్‌ని స్థాపించారు. 1993లో ఆమె వ్రాసుకున్న ఆత్మకథలో, ఆమె ఒక్క సంవత్సరం కంటే ఎక్కువ బ్రతకరని, ఆమెకు బోన్ కాన్సరని డాక్టర్లు చెప్పిన విషయం పాఠకులకు విదితమే! ఎముకలు బలహీనమై కొంతకాలం వీల్‌చైర్ వాడారు. ఎవ్వరి ముందూ చేయి చాచని ఈ సోదరి, ఎందరికో సహాయమందించారు.

దాదాపు 15 సంవత్సరాలు బోన్‌కాన్సర్‌తో బాధపడినాసరే, అమెరికాలో ఇస్లామ్ ఉద్యమాన్ని చేపట్టిన ఈ ధీరవనిత, అమెరికా ప్రభుత్వం చేత 'ఈద్' స్టాంపును విడుదల చేయించారు. ఎందరో నవ ముస్లిమ్ సిస్టర్స్‌కు శిక్షణనిచ్చారు. మన ఈ సోదరిపై అల్లాహ్ యొక్క కరుణ కురవాలని, 'దువా' చేయమని మా పాఠకులకు మనవి చేసుకుంటున్నాము. ఈ సందర్భంగా ఆమె చెప్పిన మాటలను ఓ సారి గుర్తు చేసుకుందాం.

**"నేను ముస్లింనని చెప్పుకోవడానికి సంతోషపడుతున్నాను.**
**ఇస్లాం నా జీవితం. ఇస్లాం నా గుండె చప్పుడు.**
**ఇస్లాం నా రక్తనాళాలలో ప్రవహించే రక్తం.**
**ఇస్లాం నా బలం. ఇస్లాం నా అద్భుతమైన, అందమైన జీవితం.**
**ఇస్లాం లేకుండా నేను లేను. అల్లాహ్ తన చూపుని నా వైపునుండి త్రిప్పితే నేను బ్రతకలేను"**

# ఖుర్‌ఆన్‌ని అర్థం చేసుకుంటూ చదువుదాం - 7

**(అల్లాహ్ యొక్క మరియు ఇతరుల యొక్క) లక్షణాలను తెలిపే కొన్ని పదాలు**
**Some attributes (of ALLAH and others)**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **సర్వం తెలిసినవాడు =** | Knowing, ever aware | خبردار ، دانا | (ఖబీర్) | خَبِير | **మొదటి =** | First (సృష్టికి పూర్వమే ఉన్నవాడు) | پہلا | (అవ్వల్) | أَوَّل |
| **ప్రభువు, పోషకుడు =** | Lord; Sustainer | پروردگار، مالک، آقا | (రబ్బ్) | رَبّ | **చివరి =** | Last (సృష్టి నశించిన తరువాత కూడా ఉండేవాడు) | آخری | (ఆఖిర్) | آخِر |
| **కరుణామయుడు =** | Compassionate | بڑا مہربان | (రహ్మాన్) | رَحْمٰن | **ఇతర =** | Other | دُوسرا | (ఆఖర్) | آخَر |
| **శాంతి/శాంతి ప్రదాత =** | Peace | سلامتی، امن | (సలామ్) | سَلَام | **విశ్వసనీయుడు =** | Trustworthy | امانت دار؛ امن والا | (అమీన్) | أَمِين |
| **వినేవాడు =** | One who listens | سننے والا | (సమీఅ) | سَمِيع | **స్పష్టంగా చూసేవాడు =** | One who sees clearly | دیکھنے جاننے والا | (బసీర్) | بَصِير |
| **కృతజ్ఞతలను ఆమోదించేవాడు =** | Grateful | بڑا شکرگزار بڑا قدردان | (షకూర్) | شَكُور | **దూరం =** | Far | دُور | (బ'ఈద్) | بَعِيد |
| **చాలా శక్తిమంతుడు =** | Mighty | غالب، زبردست | (అజీజ్) | عَزِيز | **అమిత క్షమాశీలుడు =** | Most forgiving | خوب توبہ قبول کرنے والا | (తవ్వాబ్) | تَوَّاب |
| **అత్యధికంగా క్షమించేవాడు =** | Most Forgiving | خوب معاف کرنے والا | (గఫూర్) | غَفُور | **రక్షించేవాడు =** | Protector | حفاظت کرنے والا | (హఫీజ్) | حَفِيظ |
| **ప్రతీది చేయగల సమర్థుడు =** | All-Powerful | قدرت والا | (ఖదీర్) | قَدِير | **జ్ఞాని =** | Wise | حکمت والا | (హకీమ్) | حَكِيم |
| **హెచ్చరించేవాడు =** | Warner | ڈرانے والا | (నజీర్) | نَذِير | **సహనశీలి =** | Forbearing | بُردبار، تحمّل والا | (హలీమ్) | حَلِيم |
| **ఉత్తమ సహాయకుడు =** | Strong Helper | مدد کرنے والا | (నశీర్) | نَصِير | **పొగడ్తలకు అర్హుడు =** | Praiseworthy | تعریف کیا ہوا | (హమీద్) | حَمِيد |
| **సర్వోత్తమమైన కార్యసాధకుడు =** | One who takes care of a thing for another | کارساز، ذمہ دار ؛ نگہباں ؛ مددگار | (వకీల్) | وَكِيل | **ప్రేమించే (స్నేహితుడు) = మరుగుతున్న నీరు** | Warm(friend); boiling water | گہرا دوست یا گرم پانی | (హమీమ్) | حَمِيم |

**ఖుర్'ఆన్‌లో మొత్తం పదాల సంఖ్య = సుమారు 77,800.**

***ఈ 7 నెలలలో నేర్చుకున్న ఖుర్'ఆన్ పదాల శాతం : 44***

ఈ నెల నేర్చుకున్న పదాలు 1977 (అంటే ఈ 24 పదాలు ఖుర్'ఆన్‌లో 1977 చోట్ల చూడవచ్చు)

***source: www.emuslim.com***

ప్రతీ నెలా శాంతిబాటలో ఇస్తున్న 24 పదాలను 30 నెలలపాటు నేర్చుకుంటే ఖుర్'ఆన్‌లోని 64,282 పదాలను నేర్చుకోగలిగినట్లే

**కొంతమంది సోదరులు, తమకు అరబీ చదవడం రాదని, కాబట్టి అరబీ అక్షరాలను ప్రారంభం నుండి మొదలు పెడితే వారికి ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఆసక్తి ఉన్నవారికి అరబీ చదవడం నేర్చుకోవడానికి 7 రోజులు చాలు. అరబీ మొదటి నుండి నేర్పడం ఈ శీర్షిక యొక్క ఉద్దేశ్యం కానప్పటికిని, సోదరుల కోరికను కొంతమేరైనా తీర్చాలనే సంకల్పంతో 2వ సంచికలో అరబీ అక్షరాలను, వాటి గుణింతాలను ఇచ్చాము.**

# చదువు - జీవనోపాధి

చదువుకోవడం తప్పనిసరే! నిజమే! కాని ఏమి చదవాలి? మనిషి జీవితంలో ఉత్పన్నమయ్యే ప్రశ్నలలో అతి ముఖ్యమైన ప్రశ్న ఇది. తెలుగులో ఓ సామెత ఉంది. 'విద్యలేనివాడు వింత పశువు' అని.

అసలు విద్య అంటే ఏమిటి? మన పేరుకు ముందుగాని, వెనుకగాని తగిలించుకునే రెండు మూడక్షరాల డిగ్రీలుంటేనే విద్యావంతులు అయినట్లా? ఒకప్పటి విలువిద్య, నేటి సాంకేతిక విద్య, .... ఇలా చాలా రకాల విద్యల గురించి అందరికీ తెలుసు.

చిన్నప్పటి నుండి తండ్రితో పాటు పొలానికి వెళ్ళి వ్యవసాయం నేర్చుకుంటే, అది కూడా విద్యే అవుతుంది. పై సామెతకు అర్థం ఏమీ నేర్చుకోనివాడు వింతపశువుతో సమానమని అయివుండవచ్చు.

అయితే నేడు పాఠశాలలో, కాలేజీలలో, విశ్వ విద్యాలయాలలో నేర్చుకునే విద్య అనేది వ్యక్తిత్వ వికాసం *(Personality Development)* కొరకు మాత్రమేనని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి విద్య ద్వారా తన వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతాడు. అయితే ఈ విద్య జీవనోపాధికి కూడా ఉపయోగ పడుతుంది. కాని విద్య అనేది కేవలం జీవనోపాధి కోసమేనని విశ్వసించడం కూడా పొరపాటే అవుతుంది.

రైతుకొడుకు తాను చదువుకోకపోయినా సరే, తండ్రి నుండి నేర్చుకున్న వ్యవసాయం ద్వారా పంటలు పండిస్తూ, తన జీవనోపాధిని చూసుకో గలుగుతాడు. మనిషికి తిండి, బట్ట, ఇల్లు ప్రాథమిక అవసరాలే అయినప్పటికీ, అవి ఉన్నంతమాత్రాన జీవితం పరిపూర్ణంగా అనిపించదు. ఏదో లోటు కనిపిస్తుంది. జీవనోపాధితోపాటు వ్యక్తిత్వ వికాసమూ అవసరమే!

మనముంటున్న సమాజం సుందర సమాజం కావాలి. ప్రతీ మనిషి తన బాధ్యతలను తెలుసుకోవాలి. మనిషి యొక్క మరొక ముఖ్యమైన ప్రాథమిక అవసరమే - విద్య. చదవడం, వ్రాయడమే కాకుండా నేటి సమాజంలో మసలడానికి అవసరమైన కనీస విద్యను ప్రతీ ఒక్కరూ అభ్యసించాలి.

విద్యకు 'ఇస్లాం' అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది. సర్వమానవాళికి మార్గదర్శకం కావడానికి అల్లాహుతాలా 'ఖుర్‌ఆన్' గ్రంథాన్ని ముహమ్మద్(స)వారిపై అవతరింప జేశారు. ఈ అవతరణ ఓ పదంతో ప్రారంభమైంది - 'ఇఖ్‌రా! బిస్మిరబ్బికల్లజీ' (చదువు! నీ ప్రభువు పేరుతో!)

ఇది ముహమ్మద్(స)వారికి అందిన తొలి సందేశం.

**'స్త్రీ చదువుకుంటే సమాజమంతా చదువుకున్నట్లే'**నని ముహమ్మద్(స) బోధించడమే కాకుండా, సమాజంలో విద్యను ఏ విధంగా ఆయన(స) ప్రోత్సహించారో మొదలైన విషయాలను తొలి సంచికలో వివరించాము. 2,3 సంచికలలో అబ్బాసిద్ ఖిలాఫా కాలంలో చదువుకోని పిల్లవాడు అంటూ ఎవరూ లేకుండా, అందరికీ ఉచిత విద్య నందించడమే కాకుండా, ఆ కాలంలోనే ఆధునిక విద్యా విధానాన్ని డిజైన్ చేసి నేటికీ అది అమలులో ఉంది అంటే ఆ విద్యావిధానం ఎంత గొప్పదో అర్థం అవుతుంది.

కాబట్టి 'ఇస్లాం'ని ఆచరించే ఏ ముస్లిమైనా కనీస విద్య తప్పనిసరిగా నేర్చుకోవడానికే ప్రయత్నిస్తాడు. స్త్రీలకు చదువు విషయంలో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంది. ఏ కుటుంబంలోనైనా తండ్రి, కుటుంబ పోషణ బాధ్యతను తీసుకుంటే, తల్లి ఆ కుటుంబాన్ని చక్కదిద్దడం, పిల్లలకు మంచి శిక్షణనివ్వడం చేస్తుంది. కాబట్టి తల్లి విద్యావంతురాలైతే పిల్లలు కూడా విద్యావంతులవడం, ఆ విధంగా సమాజమంతా విద్యావంతులు కావడం జరుగుతుంది. ఆ విషయాన్నే 1400 సం॥ల క్రితం ముహమ్మద్(స)వారు బోధించారు.

దీనికి భిన్నంగా నేటి మహిళలు ఏం చేస్తున్నారు? విద్యావంతులు కాబట్టి ఉద్యోగం తప్పనిసరి అని చెబుతూ పిల్లల శిక్షణకై సమయాన్ని కేటాయించలేక పోతున్నారు.

10వ తరగతి పూర్తి అయ్యేవరకూ బాగానే ఉంటుంది. ఇక ఇంటర్‌లో జాయినయ్యే సమయంలో తల్లిదండ్రులలో విపరీతమైన టెన్షన్. తమ బిడ్డ ఓ ఇంజినీరో, ఓ డాక్టరో కావాలి. ముప్ఫయి సంవత్సరాల క్రితం ఇంజినీరింగ్ విభాగాల్లో సివిల్ ఇంజినీరింగ్‌కి డిమాండ్ చాలా ఎక్కువగా ఉండేది. ప్రస్తుతం ఐ.టి. రంగానిదే డిమాండ్.

ఈ విధంగా **విద్యకు, సంపాదనకు ఒక లింక్ ఏర్పాటయింది**. కాబట్టి ఏ కాలంలో ఏ సబ్జక్టుకు విలువుందో, ఆ కాలంలో అదే ఉత్తమ విద్యగా అయిపోయింది. మిగిలిన సబ్జక్టులను చులకన చేయడం జరుగుతుంది. కాని విద్యలో అన్నింటికి ప్రాధాన్యత ఉంది.

చాలా చోట్ల మేము వింటున్న ఓ విషయం ఏమిటంటే - కొందరు తమ పిల్లలను మదరసాలలో చదివించి, మస్జిద్‌లలో తప్ప వారి పిల్లలకు ఎక్కడా ఉపాధి లేదని, వారి జీవితాలు 'ఖుర్‌ఆన్' నేర్చుకోవడం వలననే ఇలా అయిపోయాయని, మిగతా వారు మామూలు స్కూళ్ళలో చదువుకుని మంచి ఉద్యోగాలు చేస్తున్నారని వాపోవడం వింటూ ఉంటే, వారి అజ్ఞానాన్ని చూసి జాలివేస్తుంది.

అసలు 'మదరసా' అంటే ఏమిటో 'శాంతిబాట' 2,3 సంచికలలో చాలా స్పష్టంగా వివరించాము. 1300 సం॥ల క్రితమే ట్రిగోనోమెట్రీ, ఆల్‌జీబ్రా మొ॥న గణిత సబ్జక్టులను ఆ కాలం పిల్లలకి మదరసాలలో నేర్పారంటే, 'మదరసా' ఎంత మోడరన్ విద్యనందించిందో అర్థం చేసుకోవాలి.

మా చిన్నతనంలో 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు రెండు

రకాల గణితశాస్త్రాన్ని (*Mathematics*) బోధించేవారు. ఒకటి జనరల్. రెండవది కాంపోజిట్. జనరల్ మేథ్స్ తీసుకున్నవారికి సులభమైన లెక్కలుండేవి. కాంపోజిట్ తీసుకున్నవారికి ఆల్‌జీబ్రాలాంటి కొద్దిగా క్లిష్టమైన లెక్కలు ఉండేవి. అంటే ఓ 30 సంవత్సరాల క్రితమే 'ఆల్‌జీబ్రా'ని, ఈ దేశంలో ఎంతోమంది పిల్లలు స్కూళ్లలో నేర్చుకోలేని పరిస్థితి ఉంటే, 1300 సంవత్సరాల క్రితమే ఆ సబ్జక్టును మదరసాలలో పిల్లలు నేర్చుకున్నారు అంటే అప్పటి విద్యలో ఎంత స్టాండర్డ్ ఉండి వుంటుందో అర్థం చేసుకోవాలి.

అందువల్లనే 1300 సం॥ల క్రితం స్థాపించబడిన ముస్లిమ్ 'మదరసా'లలో విద్యను నేర్చుకోవడానికి ప్రపంచం నలుమూలల నుండి విద్యార్థులు ఆ కాలంలో వచ్చేవారు అంటే, 'మదరసా' యొక్క ఉన్నత స్థానమేంటో తెలుస్తుంది.

ఆ 'మదరసా'లు అటువంటి స్థాయిలో ఉండటానికి కారణం ఖుర్‌ఆన్ మరియు ముహమ్మద్(స)వారి బోధనలే! ఆ రోజున వారు ఖుర్‌ఆన్‌ను కంఠస్థం చేయడమే కాకుండా, ఆ గ్రంథాన్ని అర్థం చేసుకుని, ఆచరించారు కాబట్టే వారి కాలం చరిత్రలో స్వర్ణయుగం అయింది.

ధార్మిక విద్య పరిస్థితి మన భారతదేశంలోనే కాదు, మరికొన్ని చోట్ల కూడా ఇలాగే ఉంది. కొన్ని ముస్లిమ్ దేశాలలో కూడా తొలి ప్రాధాన్యత డాక్టర్ చదువుకి, తరువాతి ప్రాధాన్యత ఇంజనీరింగ్‌కి, చివరి ప్రాధన్యత 'ధార్మిక' చదువుకి. కాని ఒకప్పుడు ఇవన్నీ కూడా మదరసా ఎడ్యుకేషన్ లోనే కలిసి ఉండేవి.

1300 సం॥ల క్రితం నడపబడిన మదరసాల గురించి తెలుసుకుని, నేటి మదరసాలను ఆ విధంగా సంస్కరించుకునే బాధ్యత ఇప్పుడు ముస్లిమ్ సమాజంపై ఉంది. జమియత్‌ల నాయకులు, ఇమామ్‌లు ముందుగా చదువుపై దృష్టిపెట్టాలి. ముస్లిమ్‌ల పిల్లలకు, యువతకు నిజమైన చదువంటే ఏమిటో తెలియజేయాలి. అసలైన ముఖ్య విషయాలు వదిలేసి, నమాజ్ చేసే విధానాలపైనే చర్చించుకుంటూ కూర్చుంటే విలువైన సమయం వృధా అయిపోతుంది. ఇస్లాంకు దూరమవ్వడం జరుగుతుంది.

'చదువు'ను జ్ఞానం కొరకు చదవాలి. డిగ్రీల కొరకు, ఉద్యోగాల కొరకు మాత్రమే చదివి, ధార్మిక జ్ఞానం సంపాదించకపోతే సమాజంలో నైతిక విలువలు దిగజారిపోతాయి. ప్రస్తుతం మనచుట్టూ ఆ పరిస్థితే నెలకొని ఉంది.

ఖుర్‌ఆన్ గ్రంథాన్ని, ముహమ్మద్(స)వారి బోధనలను అర్థం చేసుకుంటే మనలో 'ఆత్మ విశ్వాసం' కలుగుతుంది. 'ఆత్మవిశ్వాసం'తో కష్టపడి ఏ పనినైనా చేయగలుగుతాం!

ఈ మధ్యనే ఆలిమ్ కోర్సు పూర్తి చేసుకుని ఓ సోదరుడు స్వగ్రామానికి తిరిగి రావడం జరిగింది. రాగానే తన జీవనోపాధి కొరకు, తాను చేయగల ఓ పనిని ఎన్నుకుని చేస్తున్నాడు. రోజులోని మిగతాభాగం మహిళలకు, బాలికల కొరకు ఓ పార్ట్‌టైమ్ స్కూలు (మదరసా)ని ప్రారంభించి, తాను నేర్చుకున్న ధార్మిక విద్యను వారికి బోధిస్తున్నాడు. ఈ సోదరుడు తాను అధ్యయనం చేసిన ఖుర్‌ఆన్ మరియు ముహమ్మద్(స) వారి బోధనలను అర్థం చేసుకోగలిగాడు. తన బాధ్యతను తెలుసుకోగలిగాడు.

ఏ డిగ్రీ చదివినా, అంకిత భావంతో చదివితే, ఆ చదువు మనిషిలో వ్యక్తిత్వ వికాసాన్ని కలుగుజేస్తుంది. ఆ వికాసమే మనిషికి ఆరోగ్యకరమైన ఆలోచనలను కలుగజేస్తుంది.

సమాజంలో డిమాండ్లని బట్టి కాకుండా, మీ అభిరుచికి తగ్గట్టు, మీ జ్ఞానపరిధికి తగ్గ సబ్జక్టుని ఎంచుకుని చదవండి. జీవనోపాధికి ఎన్నో మంచి మార్గాలున్నాయి.

నెలకు 60వేల రూపాయలు సంపాదించే వ్యక్తి చదువును చూసి, మన చదువులను చులకన చేసుకోవాల్సిన అవసరం లేదు.

చదువుకు సంపాదనకు ముడిపెడితే రెండింటికీ చెడ్డ రేవడిలా మిగిలిపోవలసి వస్తుంది.

అంకిత భావంతో, శ్రద్ధగా చదువుకుని మీ వ్యక్తిత్వాన్ని వికసింప జేసుకున్నప్పుడు, సమాజ వికాసానికి కారకులైన వారిలో మీరూ ఒకరు అవుతారు.

నేడు దాదాపు ముఖ్య మదరసాలలో ప్రొఫెషనల్ కోర్సులను కూడా ప్రారంభించారు. తొలి ముస్లిమ్ మదరసాలను ఆదర్శంగా తీసుకుని ఇప్పటికైనా నేటి మదరసాలను ఖుర్‌ఆన్ మరియు సున్నత్‌ల వెలుగులో సంస్కరించవలసి ఉంది.

ఇస్లామీయ ధార్మికజ్ఞానం, సమాజంలోని వివిధ రంగాలపై అవగాహన కలిగేలా చేస్తుంది. ఆయా రంగాలు ఆరోగ్యకరంగా పని చేయడానికి కావలిసిన శిక్షణను ప్రతీ మనిషికి అందిస్తుంది.

మీరు చదవండి, మీ తోటివారు కూడా మీతో పాటు విద్య నభ్యసించేలా చేయండి. జ్ఞాన వెలుగును ప్రకాశింపజేస్తూ ప్రవక్త(స)వారి సాంప్రదాయ పరిమళాన్ని నలుదిశలా వ్యాపింపజేయడానికి ప్రయత్నించండి.

**- శాంతిబాట టీమ్**

**శాంతిబాట గత సంచికను మార్చి 8,9 తేదీలలో పాఠకులందరికీ సామర్లకోట హెడ్ పోస్టాఫీస్ నుండి పోస్ట్ చేయడం జరిగింది. 'ప్రొద్దుటూరు' మరియు ఆ ఊరిప్రక్కన ఉండే పల్లెటూర్లకు కలిపి, మొత్తం 40 పుస్తకాలను పంపాము. అవి వారికి అందలేదు అని చెప్పడంతో, మరలా పంపించాము. భీమవరంలో కూడా అందలేదని చెప్పారు. పత్రిక అందనివారు మీ పోస్ట్‌మేన్‌ని ఓ సారి సంప్రదించండి. మీ ఎడ్రస్ పూర్తిగా లేనట్లయితే, మాకు ఫోన్ చేసి మరోసారి మీ ఫోన్ నంబర్ మరియు పూర్తి ఎడ్రస్ వివరాలను తెలియజేయండి. శాంతిబాట కాపీలు ప్యాకింగ్ పూర్తయి, అడ్రస్ స్లిప్ అంటించాక, లిస్ట్‌లో చెక్ చేసుకున్న తరువాతనే పోస్ట్ చేస్తున్నాము. ప్రతీ ఒక్కరికీ కాపీలు పంపాము.**

# పాఠకుల అభిప్రాయాలు

**అభిప్రాయాలను తెలియజేయడానికి ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు అని మేము ప్రకటించామంటే దాని అర్థం, వ్రాసిన వ్యాసాలలో అర్థం కాని విషయాల గురించి ఫోన్ చేయమని మాత్రమే.** ఈ సంచికను ప్రెస్‌కి పంపేముందు 3 రోజులపాటు ఒకే విషయంపై మాట్లాడుతూ కొందరు మా సమయాన్ని వృథా చేయడం జరిగింది. ఉదాహరణకు ఓ వ్యక్తి మాట్లాడిన మాటలు: **"శాంతిబాట కవర్‌పై చెట్లున్న ఫొటోలు వేస్తున్నారు. మమ్మల్ని చెట్లు ఎక్కమనా?"** వీరి అవగాహన ఏ స్థాయిలో ఉందో పాఠకులే అర్థం చేసుకోగలరు.

ఈ వ్యక్తి ఓ సంస్థ సభ్యుడనని చెప్పడం జరిగింది. అయితే ఆ సంస్థ గురించి మాకు బాగా తెలుసు గనుక, ఆ సంస్థని అపార్థం చేసుకోకుండా ఫోన్ పెట్టేయమని చెప్పడం జరిగింది. సంస్థల తరపున వివరణలు కోరేవారు, ఆ సంస్థ యొక్క ప్రతినిధి లిఖిత పూర్వకంగా వారి లెటర్‌హెడ్‌పై సీలుతో సహా మా 'శాంతిబాట' ఆఫీస్‌కు పంపించమని కోరుతున్నాము. ఒక సంస్థకి చెడ్డపేరు తేవడానికి, ఎవరైనా పథకంతో ఫోన్లు చేయించవచ్చు.

**క్రిందటి సంచికలో 8వ పేజీలో ఓ పాంప్లెట్ (కరపత్రం)గురించి వెలిబుచ్చిన మా అభిప్రాయంపై ...**

ఎవరైనా సరే నాలుగు గోడల మధ్యగాని, లేదా వారి పరిధిలో ఏదైనా ప్రోగ్రామ్ నిర్వహించినప్పుడు, వాటిలో మేము జోక్యం చేసుకోము. ప్రింటెడ్ మెటీరియల్‌గాని, ఆడియో-వీడియోలు గాని ప్రజల చేతుల్లోకి వచ్చేసిన తరువాత, అవి ఇస్లామ్‌కి సంబంధించినవి అయితే మేము స్పందిస్తాం. **ఎందుకంటే 'ఇస్లాం' సర్వమానవాళికి సంబంధించినది.**

ఆ పాంప్లెట్‌లో ప్రింట్ చేసిన విషయాన్ని మార్చకుండా, యధాతథంగా ఇచ్చాము. ఆ తరువాత దానిపై మా అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది. విజ్ఞతగల పాఠకులు అది చదివిన తరువాత, పాంప్లెట్‌లో ఇచ్చిన మేటర్ బాగానే ఉంది అని భావిస్తే, మా అభిప్రాయాన్ని స్వీకరించరు. ఒకవేళ మా అభిప్రాయమే సరియైనదని వారు భావిస్తే, దానిని వారు స్వీకరించడమే కాకుండా, భవిష్యత్తులో ఎప్పుడైనా వారు పాంప్లెట్స్ ప్రింట్ చేయించేటప్పుడు జాగ్రత్త తీసుకునే అవకాశముంది.

ఆ పాంప్లెట్‌ను ప్రచురించినవారి వివరాలను చెప్పలేదు. అయినా సరే దానిని ఓ ఇష్యూగా చేయడం వెనుకగల కారణాలను ఇక్కడ చర్చించుకో దలచుకోలేదు.

ఒక వ్యక్తి రెండు రెళ్ళు నాలుగు అని చెబితే, అలా కాదు - ఆరు అని చెప్పామనుకోండి. విన్నవాడు మాది తప్పు అని చెబుతాడు. ఒకవేళ ఆ వ్యక్తి రెండు రెళ్ళు ఆరు అని చెబితే, మేము దానిని ఖండించి, నాలుగు అని చెప్పినప్పుడు మేము చెప్పినదే కరెక్ట్ అంటారు. కాబట్టి ఎవరైనా తాము చేసింది కరెక్ట్ అని ధృడంగా విశ్వసించినపుడు, ఇటువంటి ఇష్యూలు లేవనెత్తరు.

ఖుర్'ఆన్‌ద్వారా అల్లాహుతాలా అందరినీ ఆలోచించమని చెబుతున్నారు. కాబట్టి మేము బలవంతంగా ఎవరిపైనా ఏ విషయాన్ని రుద్దడం లేదు. పాఠకులను ఆలోచింపజేయాలనేది మా కోరిక.

**విమర్శించే హక్కు లేదట**

ఆ పాంప్లెట్‌తో ప్రత్యక్ష సంబంధమున్న బాధ్యతగల ఒక వ్యక్తి, ''విమర్శించడానికి మీకు హక్కులేదు'' అని అనడం జరిగింది. భారతదేశంలో ప్రతీ పౌరునికి ప్రాథమిక హక్కులుంటాయని, అలాగే పత్రికల వారికి కూడా కొన్ని హక్కులుంటాయని అతనికి తెలియక పోవడం విచారకరం. ప్రాపంచిక జ్ఞానం కనీసమైనా ఉండాలి. లేదా ఇస్లాం పై కనీస అవగాహన ఉన్నా కూడా హక్కుల గురించి తెలుస్తుంది.

అంతేకాకుండా ''శాంతిబాట ఏమిటి?, ఇందులో టెర్రరిజం, ఇస్లాంపై విషప్రాతలు వ్రాసేవారిని విమర్శించడం ఏమిటి? ఇది శాంతిబాటా?'' అని అనడం జరిగింది. **అశాంతి పోకుండా 'శాంతి' ఎలా వస్తుంది?** వీరి పాంప్లెట్‌పై మా అభిప్రాయం చెబితే, వీరికి చాలా కోపం వచ్చింది కదా! మరి అతనికి 'శాంతిబాట' పత్రికపై తన అభిప్రాయాన్ని ఎలా చెప్పాలని అనిపించిందో!

ఇలా మాట్లాడే హక్కు ఆయనకి ఎవరిచ్చారని అతనే స్వయంగా శాంతంగా ఓసారి ఆలోచిస్తే హక్కుల గురించి తెలిసి ఉండేది. ఇతనికి ఒక న్యాయమూ, ఇతరులకు మరొక న్యాయమా? శాంతిబాటపై మొదట్లో మంచిటాక్ ఉంది అని చెబుతూ, ఈ పాంప్లెట్ విషయం ప్రింట్ చేశాకనే చెడుగా టాక్ వచ్చిందట. మంచి టాక్ వచ్చినప్పుడు ఏ శీర్షికలు అయితే ఉన్నాయో, ఇప్పుడూ అవే శీర్షికలు ఉన్నాయి. ఆవేశం ఆలోచనను చంపేస్తుంది అని చెప్పడానికి ఇదొక ఉదాహరణ. ఆవేశం మనిషిని పొంతనలేకుండా మాట్లాడిస్తుంది.

ఇలాంటి వ్యక్తుల ప్రవర్తన వలన అలాంటి మంచి సంస్థ విషయంలో ఎటువంటి bad టాక్ వస్తుందో సంస్థ పెద్దలు ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది.

**ఇతర పత్రికలలో విమర్శలు**

"ఇతర పత్రికలలో విమర్శలుండవు. మీ పత్రికలోనే ఉన్నాయి" అంటూ పై వ్యక్తిని సమర్థిస్తూ మరో సభ్యుడు మాట్లాడటం జరిగింది. అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డు లాగా ఆ రోజంతా అదే పాటను పాడారు. పత్రికలు చదివి అర్థం చేసుకునేవారే అయితే ఇలా మాట్లాడరు. పత్రికలలో వ్యంగ్యంగా కార్టూన్లు వేస్తున్నామా?

ఇస్లామ్‌లో 'దావా' ఒకటే కాదు, 'ఇస్లాహ్'కూడా ఉంది. **'శాంతిబాట'**ను అశాంతిబాటగా పేరు మార్చమని వీరికి సంబంధించిన మరో సభ్యుడు అభిప్రాయాన్ని సెలవిచ్చారు. అంటే వీరిలో **'శాంతిబాట' పత్రిక**, అశాంతిని కలిగిస్తుందన్నమాట. అల్లాహ్‌ను, ఆయన ప్రవక్త(స) వారికి విధేయత చూపించేవారికి 'శాంతిబాట', శాంతిబాట వలే కన్పిస్తుంది. అలాగే జ్ఞానం

**మీ అభిప్రాయాలను, విమర్శలను కార్డుపై వ్రాసి 'వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ' ఎడ్రస్‌కు గాని లేదా** velugubaata@gmail.com **కు పంపండి.**

కలవారికి కూడా 'శాంతిబాట' బాగానే కనిపిస్తుంది.

ఇలా మాట్లాడేవారికి, మా నుండి వివరణ కోరే నైతిక హక్కు లేకపోయినా సరే మేము వివరణ ఇస్తున్నాము.

**విమర్శలు**

విమర్శలతో ఎంతకాలం శాంతిబాట నడుపుతారు అని ప్రశ్నించారు. ఈ పత్రికను లాభాలకోసమో లేదా వేరే స్వార్థ నియ్యత్‌తో ప్రారంభించ లేదు. అల్లాహ్‌పై పూర్తి భారాన్ని వేసి, సత్యాన్ని తెలియజేయాలనే సంకల్పంతో ప్రారంభించాము. అల్లాహ్ కరుణ మాపై ఉన్నంతకాలంగాని, లేదా ఆయన ఎంతవరకూ నిర్ణయిస్తే, అంతవరకూ ఈ పత్రిక కొనసాగుతుంది. మాకు అల్లాహ్ చాలు.

శాంతిబాట టీమ్‌లోని వారందరూ 'దావా'ను బాధ్యతగా భావించి, ఖుర్'ఆన్ మరియు సున్నత్ వెలుగులోనే చేస్తున్నారు.

విమర్శ చేయడానికి ధైర్యం కావాలి. అల్లాహ్‌పై విశ్వాసంగలవారికి అసత్యాన్ని ఎదిరించే ధైర్యం, అభిప్రాయాలను చెప్పగలిగే ధైర్యం ఉంటుంది. అధర్మాన్ని చేతితో ఆపాలి, అది సాధ్యపడకపోతే నోటితో చెప్పాలి. అదీ సాధ్యం కాకపోతే తనకు తాను చెప్పుకోవాలి. కాబట్టి మాకు అల్లాహ్ ఏదైతే సాధ్యం చేశారో ఆ పరిధిలోనే మా ప్రయత్నం ఉంటుంది.

క్రిందటి సంచికలో క్రాంతికార్ గారి చెడు సంకల్పాన్ని విమర్శించాము. అతను వ్రాసిన పుస్తకాన్ని పై సంస్థకే చెందిన ఓ సోదరి ఇచ్చారు. ఆ పుస్తకాన్ని చదవలేకపోయానని ఆవేదనతో ఆ పుస్తకాన్ని మాకిచ్చారు. మేమైతే పత్రికలో వివరిస్తామనే నమ్మకం ఆ సోదరికుంది. అలాంటి నమ్మకాన్ని శాంతిబాట కలగజేయబట్టే, ఓ సోదరుడు మరో విషయాన్ని మాకు తెలియజేశారు. ఓ డిగ్రీ పాఠ్య పుస్తకంలో ముహమ్మద్(స)వారిని వర్ణించినతీరు అభ్యంతరకరంగా ఉందని, దానిగురించి ఏదైనా చేయాలని కోరారు. అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్త(స)వారిని ప్రేమించేవారికి బాధ కలిగితే, ఆ బాధను శాంతిబాట టీమ్‌తో పంచుకోవాలని అనుకుంటున్నారంటే, శాంతిబాటపై పాఠకులకు ఉన్న నమ్మకాన్ని కువిమర్శలు చేసేవారు అర్థం చేసుకోవాలి.

వేరే మతధర్మం వారితో కలిసి, తూర్పుగోదావరి జిల్లాలో ఓ వ్యక్తి ముహమ్మద్(స)వారిపై ఎలాంటి వ్యాఖ్యలు చేశాడో, ఆ వీడియోని రాజమండ్రిలో స్క్రీన్‌పై ప్రొజెక్ట్ చేసి చూపించడం జరిగింది. ఈ వీడియో సిడిలను చాలామంది చూశారు.

ఇస్లాంని ప్రేమించేవారు ఆ వీడియోని చూడలేకపోయారు. ముస్లిములకు ఆవేదన కలిగించేదిగా ఉంది. పాంప్లెట్ విషయంపై మాకు ఫోన్లు చేసిన వారందరూ చూశారు. ఆ వీడియో విషయంలో వారు మౌనం ఎందుకు వహించారు? కారణం వారికీ తెలుసు. మాకూ తెలుసు.

**బెదిరింపులు**

పాంప్లెట్ గురించి పొరపాటు జరిగిందని వివరణ ఇవ్వాలని, క్షమాపణ చెప్పాలన్నారు. లేకపోతే 'శాంతిబాట' పత్రికపై పాంప్లెట్స్ వేస్తామన్నారు. ఇస్లాంపై దుష్ప్రచారం ఎలా జరుగుతుందో వీడియోలో చూసికూడా, పాంప్లెట్ వేయలేనివారు సత్యాన్ని తెలియజేసే శాంతిబాటపై పాంప్లెట్ వేస్తారా? దీనిని బట్టి ధర్మ ప్రచారం ఏ స్థాయిలో చేస్తున్నారో, దేనికోసం చేస్తున్నారో అర్థమవుతుంది.

ఇది రిజిష్టర్డ్ న్యూస్‌పేపర్. బెదిరింపులకు లొంగిపోయే ప్రశ్నే లేదు.

ఒక వ్యక్తి ముహమ్మద్(స)వారి బోధనల గురించి తెలుసుకోవాలనుకున్నారు. ఆయన(స)ను కలవాలనుకున్నారు. కాని మక్కాలోని అరబ్బు అవిశ్వాసులకి భయపడుతూ, ఎలాగైతేనేం చివరకు ఆయన(స)ను కలిసి, సంతోషంతో కలిమా చదివారు. పరిస్థితులు చక్కబడేవరకూ ఇంట్లోనే రహస్యంగా నమాజ్ చేసుకునే అవకాశాన్నిచ్చినా కూడా, అతను బహిరంగంగా అందరూ వినేలా షహదా పలికారు. అవిశ్వాసులు రాళ్ళతో కొట్టినా సరే, మరలా పలికారు. ఈయనకి ఇంత ధైర్యం ఒక్కసారిగా ఎక్కడి నుండి వచ్చింది. అల్లాహ్‌పై విశ్వాసం ఉన్నవారికి ధైర్యం అలా వుంటుంది. కాబట్టి తాటాకు చప్పుళ్లకు శాంతిబాట టీమ్ భయపడదు. ఖుర్'ఆన్ మరియు సున్నత్‌ల వెలుగులో సత్యధర్మాన్ని ఇన్షా అల్లాహ్ ప్రచారం చేస్తూనే ఉంటుంది.

---

**ఎటువంటి పబ్లిసిటీ లేకపోయినా, ప్రమోటర్లు, ఏజెంట్లు లేకపోయినా కేవలం పాఠకుల ఆదరణతో, పాఠకులే చందాదారులను చేర్పించడం ద్వారా శాంతిబాట అందరి ఆదరణను పొందింది.** కేవలం వేళ్ళపై లెక్కపెట్టగలిగే కొందరి వ్యక్తుల మాటలను శాంతిబాట టీమ్ ఖాతరు చేయదు.

---

**స్పందన**

ఇ.ఏ. జబ్బార్ తప్పుడు వ్రాతలను మేము విమర్శించినపుడు ఎందుకు వీరు స్పందించలేదు. సహీహ్ బుఖారీలోని ఓ హదీస్‌ను తెలుగులో తప్పుగా అనువదించి ఓ పుస్తకంలో ప్రచురించడంతో, సకల లోకాలకు కారుణ్యమైన ముహమ్మద్(స)వారిని అపార్థం చేసుకుంటారని, ఆ తప్పును ఎత్తి చూపించి, సరియైన అనువాదాన్ని మేము అందించాము. మేము చేసిన ఆ విమర్శకు ఎందుకు స్పందించలేదు?

కేవలం ఒక వ్యక్తిని విమర్శిస్తే ఇంత ఎత్తున హడావుడి చేస్తున్నారు. మరి 150 కోట్లమంది ముస్లిములకు ప్రాణప్రదమైన ముహమ్మద్(స) వారిని విమర్శిస్తే, వీరికి ఏమీ పట్టదా? వీరు ముహమ్మద్(స)వారికి విధేయులేనా?

మేము ఎవరికీ క్షమాపణ చెప్పలేదు. క్షమాపణ చెప్పవలసిన పని మేము చేయలేదు. ఇన్షాఅల్లాహ్ క్షమాపణ చెప్పవలసిన పరిస్థితి రాని విధంగా టీమ్‌లోని వారందరూ చర్చించి, ఆ తరువాతనే ప్రెస్‌కి ఇస్తున్నాము. అలాగే ఆ పాంప్లెట్‌పై మా అభిప్రాయం ఎవరో చెప్పడం వల్లనే వ్రాశామని కూడా తూర్పుగోదావరి జిల్లాలో ప్రచారం జరిగిందని మాకు తెలిసింది.

*పుకార్లని పుట్టించేవారు, అబద్ధాలను మాట్లాడేవారు - సత్య ధర్మాన్ని ప్రచారం చేస్తున్నామని చెబుతున్నారంటే కనీస ఇంగిత జ్ఞానమున్న వారెవరూ నమ్మరు.*

**అల్లాహ్ పేరుతో ...**

అల్లాహ్ పేరుచెప్పి 'దావా' చేయలేరని కొంతమంది ఛాలెంజ్ చేస్తున్నారు. ఫీల్డ్‌లోకి వచ్చి చూడండి అని చెబుతున్నారు. **అల్లాహ్ మార్గం వైపునకు పిలవడానికి అల్లాహ్ పేరుతో కాక, ఏ పేరుతో వారిని పిలుస్తాం?** ఈ హాస్యాస్పద మాటలను బట్టి వీరిలో ఇస్లాం పట్ల అవగాహన ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుంది. అల్లాహ్‌పై పరిపూర్ణ విశ్వాసం గల వారు, ఆ పేరుతో ఎక్కడైనా చెప్పగలరు.

సన్మార్గాన్ని చూపేది అల్లాహ్ మాత్రమే. అల్లాహ్ పేరును చెప్పుకోవడానికి ఎవరికైనా సిగ్గుగా ఉంటే, అది వారి దౌర్భాగ్యం. ఆ పేరు పలకడానికి కూడా అదృష్టం ఉండాలి.

**ప్రామాణికత**

ఏ పత్రికలోనైనా విషయాలు ప్రామాణికంగా ఉండాలి. **ఇస్లామ్** ప్రపంచానికి అత్యంత ప్రామాణికమైన పద్ధతులను నేర్పింది. నేడు అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికంగా పనిచేసే ఎన్నో సైన్స్ పత్రికలు ఈ ప్రమాణాలనే పాటిస్తున్నాయి. అయితే ఇస్లాం బోధించిన ప్రమాణాలలో వాటికంటే అదనంగా 'నైతిక ప్రమాణం' కూడా ఉంటుంది.

ఇస్లామీయ ప్రమాణాల ప్రకారమే ఈ పత్రిక నడపాలని నిర్ణయించుకుని అల్లాహ్ దయవలన నడపగలుగుతున్నాం. సందర్భం మరియు అవసరం వచ్చింది కాబట్టి చెబుతున్నాం - శాంతిబాట టీమ్‌లో అంతర్జాతీయ సైన్స్ పత్రికలకు వ్యాసాలు వ్రాసేవారు, అంతర్జాతీయ సైన్స్ పత్రికలకు వచ్చే వ్యాసాలను విశ్లేషించేవారు ఉన్నారు. ధార్మిక జ్ఞానం మరియు ప్రాపంచిక జ్ఞానం ఉన్న ఎందరో సోదరుల నుండి పత్రిక విషయంలో వారి అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తీసుకుంటూ, వాటిని సమీక్షిస్తున్నాము.

ఈ పత్రిక ప్రారంభానికి ఒక సంవత్సరం ముందు, తొలిసంచిక డ్రాఫ్ట్ కాపీని చూసిన పై సంస్థకి చెందిన కేవలం వయస్సులోనే కాకుండా అన్నింట్లో సీనియర్ అయిన వ్యక్తి 'శాంతిబాట' నుద్దేశించి, ఈ రోజు సమాజానికి ఏదైతే అవసరమో అవన్నీ ఇందులో ఉన్నాయని, తను వెంటనే చందాదారుడుగా చేరిపోతానని అప్పట్లో చెప్పడం జరిగింది.

శాంతిబాట పత్రిక విడుదలయ్యాక, ఇతర పత్రికలపై 'శాంతిబాట' ఎటువంటి ప్రభావాన్ని చూపిందో తెలుసుకోగోరేవారు, ఓ సారి అధ్యయనం చేయండి, నిజం తెలుస్తుంది.

మాకు సంకుచిత స్వభావం లేదు. ఏ సంస్థ ప్రచురించిన పుస్తకాలనైనా మేము చదువుతాం. అవి ఇస్లాం ప్రమాణాల ప్రకారం ఉంటే, మిగిలిన సోదరులకి రికమెండ్ కూడా చేస్తాం. ఇతరులు చేసిన వర్క్‌ని మా పత్రికలో ఇచ్చేటట్లయితే, వారి వివరాలను అందిస్తాం. అది మా స్వంత వర్క్‌గా మేమెప్పుడూ ప్రకటించం. **మేము అల్లాహ్‌కి, ఆయన ప్రవక్త - ముహమ్మద్(స)వారికి విధేయత చూపేవాళ్ళం.**

**మా శాంతిబాట పాఠకులకు ప్రత్యేక మనవి**

సమాజంలో ఎటువంటి వ్యక్తులున్నారో మీకు తెలియాలని మాత్రమే పై విషయాలు చెప్పడం జరిగింది. 'ఇకనుండి కువిమర్శలను పత్రికలో ప్రచురించము. ఎందుకంటే వీటి గురించి వ్రాయాలంటే మా విలువైన సమయం చాలా వృథా అవుతుంది. అలా జరగాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి కువిమర్శలకు కొందరు పాల్పడుతున్నారు.

అభిప్రాయాలు తెలియజేయాలనుకునేవారు మరియు విమర్శలు పంపాలనుకునేవారు దయచేసి ఇకనుండి మీ పూర్తి ఎడ్రస్, ఫోన్ నంబర్లతో సహా ఉత్తరం ద్వారా గాని, ఇ-మెయిల్ ద్వారాగాని పంపమని కోరుతున్నాము. **- శాంతిబాట టీమ్**

# తొలి పరిశోధనాత్మక

## ఇస్లామీయ మాసపత్రిక

# శాంతిబాట

## చదవండి! చదివించండి!!

**శాంతిబాట పత్రికలో ఇచ్చే ప్రతీ హదీస్‌ను ప్రామాణిక హదీస్ గ్రంథాల ద్వారా ప్రామాణికమైనదని నిర్ధారించుకున్న తరువాతనే స్వీకరించడం జరుగుతుంది.**

**కొన్ని విషయాలను పరిశోధించేటప్పుడు, ఎక్కువ సమయం ఆ విషయాలకు కేటాయించవలసి రావడంతో సహజంగానే ఆలస్యం జరుగుతుంది. ఈ ఆలస్యాన్ని నిర్లక్ష్యంగా భావించవద్దని మనవి చేసుకుంటున్నాము.**

**ఖుర్'ఆన్ మరియు ముహమ్మద్(స)వారి బోధనల పరిమళాన్ని అందరికీ చేరవేయాలనే లక్ష్యంతో, ముస్లిముల స్వర్ణయుగ చరిత్రను, అధ్యయనం ద్వారా నిజాలను వెలికితీసి అపోహలను రూపుమాపడంలోనూ అందరినీ ఎడ్యుకేట్ చేయలనే మా సంకల్పాన్ని అర్థం చేసుకున్న పాఠకులు, స్వయంగా వారే చందాదారులను చేర్పిస్తూ, ఈ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో వారి వంతు సహకారాన్ని వారు అందిస్తున్నారు. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. జజాకల్లాహు ఖైర్.**

**స్థలాభావం వలన**

**'నాస్తికుని ప్రశ్న', 'తిరిగి గూటికి', 'బాలబాలికలకు ప్రత్యేకం' శీర్షికలను ఈ సంచికలో అందించలేక పోతున్నాము**

**Printed by** Md. Athaharullah, **Published by** Md. Athaharullah **Owned by** Velugubaata Educational Society (Regd.No. 569/2008), Samalkot and **Printed at** '*Akash Industries*', G-14, Industrial Estate, Samalkot - 533440 and **Published at** 2-8-31, Kota Bazar, Samalkot - 533440, **Editor:** Md. Athaharullah , Phone : 9347046090, Email: velugubaata@gmail.com, RNI Regd. No. APTEL/2009/29650

حـدَّثَـنَا يُوسُفُ بنُ رَاشِدٍ : حدَّثَنا جَرِيرٌ وأبو أُسامَةَ واللّفْظُ لجَرِيرٍ، عَنِ الأعْمَشِ،
عَـنْ أبـي صَالِحٍ وَقالَ أبو أُسامَةَ : حدَّثَنا أبو صَالِحٍ، عَنْ أبي سَعيدٍ الخُدْرِيِّ رَضِي
الله عَـنْـهُ قَـالَ : قَالَ رَسُولُ اللهِ ﷺ : ((يُـدْعَـى نُـوحٌ يَـوْمَ القِيامَة فَيَقُولُ : لَبّيْکَ
وَسَـعْدَيْکَ يا رَبِّ. فَيَقُولُ : هَلْ بَلَّغْتَ؟ فَيَقُولُ : نَعَمْ، فيُقالُ لأُ مّتِهِ : هَلْ بَلَّغَكُمْ؟
فَيَـقُـولُ نَ: مـا أتـانـا مِـنْ نَذِيرٍ، فَيَقُولُ : مَنْ يَشْهَدُ لَکَ؟ فَيَقُولُ : مُحَمَّدٌ وأُمّتُهُ،
فَيَشْهَـدُونَ أنّـهُ قَـدْ بَـلَّـغَ ﴿وَيَـكُونَ الرَّسُولُ عَلَيْكُمْ شَهِيدًا﴾ فَذٰلکَ قَوْلُهُ عَزَّ
وَجَـلَّ : ﴿وَكَـذَٰلِکَ جَعَـلْـنَكُمْ أُمَّةً وَسَطًا لِتَكُونُواْ شُهَدَآءَ عَلَى النَّاسِ وَيَكُونَ
الرَّسُولُ عَلَيْكُمْ شَهِيدًا﴾)) والوَسَطُ : العَدْلُ. [راجع : ٣٣٣٩]

**అబూ సయీద్ అల్- ఖుద్రీ (రజి) ఉల్లేఖనం : అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పారు,**
**"(దైవ ప్రవక్త) నూహ్(అ) తీర్పుదినాన పిలవబడతారు మరియు ఆయన చెబుతారు**
**ఓ ప్రభూ! 'లబ్బైక్ వ సఁదైక్' (నేను వస్తున్నాను మరియు నీ ఆజ్ఞలను పాటించే నీ విధేయుణ్ణి),**
**అల్లాహ్ అంటారు 'నా సందేశాన్ని అందజేశావా?'**
**నూహ్(అ) అంటారు 'ఔను'.**
**అప్పుడు అతని జాతి వారు అడుగబడతారు, 'మీకు మా సందేశాన్ని అతడు అందజేశాడా?'**
**వారు అంటారు, 'మా దగ్గరికి హెచ్చరించే వారెవ్వరూ రాలేదు'.**
**అప్పుడు అల్లాహ్ అంటారు (నూహ్‌తో), 'నీకు అనుకూలంగా ఎవరు సాక్ష్యం చెబుతారు?'**
**ఆయన అంటారు, 'ముహమ్మద్(స) మరియు అతని యొక్క అనుచరులు'.**
**కాబట్టి వారు (ముస్లిములు) ఆయన సందేశాన్ని అందించారని సాక్ష్యం చెబుతారు.**
**మరియు అల్లాహ్ సందేశహరుడు (ముహమ్మద్ - స) మీపై సాక్షిగా ఉంటారు,**
**అదే అల్లాహ్ యొక్క వాక్యానికి అర్థం :**
'మరియు మీరు ప్రజలకు సాక్షులుగా ఉండటానికి మరియు సందేశహరుడు (ముహమ్మద్ - స) మీకు సాక్షిగా ఉండటానికి మేము, మిమ్మల్ని ఒక మధ్యస్థ (ఉత్తమ మరియు న్యాయశీలమైన) సమాజంగా చేశాము ... ఖుర్'ఆన్ 2:143)" **(సహీహ్ బుఖారీ, సంపుటి 6, హదీస్ నెం. 4487)**

**"మరియు మేము నిన్ను (ఓ ప్రవక్తా!) సర్వలోకాల వారి కొరకు కారుణ్యంగా మాత్రమే పంపాము" (21:107)**

**"మరియు మేము నిన్ను (ఓ ముహమ్మద్ !) ఒక శుభవార్తాహరునిగా**
**మరియు హెచ్చరిక చేసేవానిగా మాత్రమే పంపాము." (25:56)**

**"వాస్తవానికి, అల్లాహ్ యొక్క సందేశహరునిలో మీకు ఒక ఉత్తమమైన ఆదర్శం ఉంది ..." (33:21)**

SAANTHIBAATA MONTHLY February 2010 Samalkot-533440 (East Godavari Dist.)
Registered with Registrar of News Papers for India RNI Reg. No. APTEL/2009/29650

وَ وَصَّيۡنَا الۡاِنۡسَانَ بِوَالِدَيۡهِ‌ۚ حَمَلَتۡهُ اُمُّهٗ
وَهۡنًا عَلٰى وَهۡنٍ وَّفِصٰلُهٗ فِىۡ عَامَيۡنِ اَنِ
اشۡكُرۡ لِىۡ وَلِـوَالِدَيۡكَ ؕ اِلَىَّ الۡمَصِيۡرُ

“మరియు (అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు) : 'మేము మానవునకు తన తల్లిదండ్రుల యెడల మంచితనంతో మెలగటం విధిగా జేశాము. అతని తల్లి అతనిని బలహీనతపై బలహీనతను సహిస్తూ (తన గర్భంలో) భరిస్తుంది. మరియు ఆ బిడ్డ చనుపాలు మాన్పించే గడువు రెండు సంవత్సరాలు. నీవు నాకు మరియు నీ తల్లిదండ్రులకు కృతజ్ఞుడవై ఉండు. నా వైపునకే నీవు మరలి రావలసి ఉన్నది.” (ఖుర్'ఆన్ 31:14)

